

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

అనంతపురం
శ్రీ సత్యసాయి

ఆదివారం, 30 నవంబర్ 2025

పేజీలు 14


# మంత్రి కార్యాలయం నుంచి ఫిర్యాదా.. పక్కన పెట్టేయ్

- ఎవరెన్ని ఫిర్యాదులు చేసిన పట్టించుకోను
- విద్యార్థి సంఘాలైనా సరే..
- ఆఖరుకు కలెక్టర్ కార్యాలయ ఆదేశాలు బేఖాతర్
- అంగన్వాడి టీచర్లను వేధిస్తున్నా.... పైశాచిక ఆనందంలో జిల్లా ఐసిడిఎస్ ఉన్నతాధికారిని
- ఆ కమ్యూనిటీ కోఆర్డినేటర్ మావాడు





02 పేజీలో

- ఆ కమ్యూనిటీ కోఆర్డినేటర్ నుంచి ఎప్పుడు ముప్పు వాటిల్లుతోందోనన్న ఆందోళనలో అంగన్వాడీలు
- సత్య సాయి జిల్లా ఐసిడిఎస్ ఉన్నతాధికారిని తీరిది

శ్రీసత్యసాయిజిల్లా ప్రతినిధి/ పుట్టపర్తి మేజర్ న్యూస్: ధర్మవరం ఐసిడిఎస్ లో కాంట్రాక్టు కింద కోఆర్డినేటర్ గా పనిచేస్తున్న ఉద్యోగి నిత్యం మద్యం సేవించి, అంగన్వాడి వర్కర్లను నిత్యం వేధిస్తూ అప్పుల పేరుతో డబ్బులు వసూలు చేస్తూ తిరిగి అడిగితే వారిని మానసికంగా ఇబ్బంది పెడుతున్నారని అటువంటి వ్యక్తిపై చర్యలు తీసుకోవాలని ధర్మవరం మంత్రి కార్యాలయ ఇన్చార్జ నుంచి నేరుగా ఐసిడిఎస్ పిడికి లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేసినట్లు తెలుస్తోంది. మంత్రి కార్యాలయ ఇంచార్జ్ ఫిర్యాదు చేస్తే పట్టించుకోవాలా? అంటూ ఆగ్రహంతో ఊగిపోతూ ఏకంగా ఆ ఫిర్యాదునే పక్కన పడేసినట్లు విశ్వసనీయ సమాచారం.

### నరేందర్ రెడ్డి వల్ల ఎటువంటి హాని జరిగినా పిడిదే బాధ్యత...

ధర్మవరం వైసిడిఎస్ లో కాంట్రాక్ట్ కోఆర్డినేటర్ గా పనిచేస్తున్న నరేందర్ రెడ్డి వల్ల తమకు తమకు ఎటువంటి హాని జరిగిన ఉన్నతాధికారులు బాధ్యత వహించాల్సి వస్తుందని పలువురు అంగన్వాడీ టీచర్లు ఆయాలు తమ ఆవేదనను వ్యక్తం చేస్తున్నారు. తాగి విధులకు హాజరు కావడమే కాకుండా డబ్బుల పేరుతో తమను మానసికంగా హింసిస్తున్న చర్యలు తీసుకోకపోవడం తమలో మనోవేదనకు గురిచేస్తుందని పలువురు కన్నీటి పర్యంతమవుతున్నారు.



# జిల్లా అభివృద్ధిలో బ్యాంకర్ల భాగస్వామ్యం ఎంతో కీలకం

## బ్యాంకర్ల సమావేశంలో జిల్లా కలెక్టర్ శ్యాం ప్రసాద్

**పుట్టపర్తి. మేజర్ న్యూస్: -** శ్రీ సత్య సాయి జిల్లా అభివృద్ధిలో బ్యాంకర్ల భాగస్వామ్యం ఎంతో కీలకం అని, సమాజ ఆర్థికాభివృద్ధి తో పాటు జిల్లా ఆర్థిక ప్రగతికి బ్యాంకర్లు విరివిగా రుణాలు అందించాలని జిల్లా కలెక్టర్ శ్యాం ప్రసాద్ బ్యాంకర్లను ఆదేశించారు. శనివారం కలెక్టర్ కార్యాలయంలో జిల్లా లీడ్ బ్యాంక్ ఆధ్వర్యంలో కలెక్టర్ అధ్యక్షతన డిస్ట్రిక్ట్ కన్సల్టేటివ్ కమిటీ (%ణజజ%), డిస్ట్రిక్ట్ లెవెల్ రివ్యూ కమిటీ (%ణూ=జ%) బ్యాంకర్స్ సమావేశం నిర్వహించారు. జిల్లాలోని అన్ని బ్యాంకులకు రెండవ త్రైమాసికం ముగిసేనాటికి నిర్దేశించిన పలు రకాల ఋణ లక్ష్యాలు, సాధించిన ప్రగతిని ఆయా బ్యాంకుల ప్రతినిధులతో కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా ఆర్థిక ప్రగతిలో బ్యాంకర్ల భాగస్వామ్యం, సహకారం ఎంతైనా అవసరమన్నారు. జిల్లాలో 2025-26 ఆర్థిక సంవత్సరానికి గాను వార్షికంగా రూ.14,051 కోట్ల రుణాలు అందజేయడం లక్ష్యం కాగా రెండవ త్రైమాసికం సెప్టెంబర్ 30వ తేదీ నాటికి జిల్లా క్రెడిట్ ప్లాన్ క్రింద రూ.10,059 కోట్ల రుణాలు మంజూరు చేసి 71.50 శాతం ఆర్థిక ప్రగతిని సాధించడం జరిగిందన్నారు. వ్యవసాయ రుణాలలో రూ.5,071 కోట్లు మంజూరు చేసి 66.84శాతం, ప్రాధాన్యత రంగంలో రూ.7,805కోట్లు మంజూరు చేసి 71.59 శాతం ప్రగతి సాధించారన్నారు. వ్యవసాయ అనుబంధ రంగాలలో రుణాలను విరివిగా అందజేయాలన్నారు. సిసిఆర్సి రుణాలలో అనుకున్న మేర లక్ష్యాలను సాధించలేదని,

02

### హిందూపురం మున్సిపల్ కార్యాలయంపై

# ఏసీబీ అధికారులు దాడి

## లంచం తీసుకుంటూ రెడ్ హ్యాండెడ్‌గా దొరికిన ఆర్ఐ రామాంజనేయులు



**హిందూపురం మేజర్ న్యూస్:-** మున్సిపల్ కార్యాలయంలో ఏసిబి అధికారులు దాడులు శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ రెవిన్యూ విభాగంలో రెవెన్యూ ఇన్స్పెక్టర్ గా పనిచేస్తున్న రామాంజనేయులు ఓ వ్యక్తి నుండి రూ.7000 లంచం తీసుకుంటు రెడ్ హ్యాండ్ గా ఏసీబీకి చిక్కారు, మున్సిపల్ పరిధి లోని 36 వ వార్డ్ కు చెందిన రవికుమార్ ఫిర్యాదు మేరకు ఏసీబీ డిఎస్పి సోమన్న ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయంలోని రెవెన్యూ విభాగంలో పలు రికార్డులు తనిఖీలు నిర్వహించి రవి కుమార్ నుండి రూ.7000 నగదు లంచం తీసుకుంటున్న ఆర్ ఐ రామాంజనేయులు ను అదుపులోకి తీసుకొని మున్సిపల్ కార్యాలయం నుండి 36 వ వార్డ్ సచివాలయం వద్దకు తీసుకెళ్లి విచారణ చేపట్టారు. ఈ సందర్భంగా ఏసీబీ డీఎస్పీ సోమన్న విలేకరులతో మాట్లాడుతూ 36 వ వార్డ్ కు చెందిన రవి కుమార్ అనే వ్యక్తి కి సంబంధించిన ఖాళీ స్థలానికి పన్ను చెల్లించడానికి

మిగతా 4లో

# నేరస్తుల్లో భయం.. నిరపరాధుల్లో నమ్మకం కలగాలి

## జిల్లా ఎస్పీ సతీష్ కుమార్



**పుట్టపర్తి. మేజర్ న్యూస్: -** తప్పు చేసినవారికి శిక్ష పడితే మళ్లీ నేరాలు చేయడానికి భయపడతారని ఆదిశగా పోలీస్ శాఖ మరింత కట్టుదిట్టంగా పనిచేయాలినీ శ్రీ సత్య సాయి జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ అధికారులను ఆదేశించారు. శనివారం పుట్టపర్తి సాయి ఆరామంలో జిల్లాలోని అన్ని సబ్ డివిజన్ల డీఎస్పీలు, సీఐలు, ఎస్ఐలు, ఇతర పోలీస్ అధికారులతో నేర సమీక్ష సమావేశం నిర్వహించి కీలక సూచనలు చేశారు. మహిళా నేరాలు, ఫోక్సో, ఎన్‌డిపిఎస్, మర్డర్, చోరీలు, ప్రాపర్టీ నేరాలు, మిస్సింగ్, గ్రేవ్ ,పెండింగ్ కేసులు, %చీదీఔం,ూ, ఖ అ%, వారెంట్స్ తదితర కేసులపై ఎస్పీ కేసు వారీగా వివరాలు తెలుసుకొని సూచనలు ఇచ్చారు. చాలా కాలంగా పెండింగులో ఉన్న విచారణలను త్వరితగతిన పూర్తి చేసి కోర్టులో సాక్ష్యాలతో నేర నిరూపణ జరిగేలా చూడాలని ఆదేశించారు. నాన్ బేలబుల్ వారెంట్లు ఉన్న వ్యక్తులను వెంటనే అరెస్టు చేసి కోర్టులో ప్రవేశపెట్టాలని స్పష్టం చేశారు. డీఎస్పీలు కేసులను ప్రతిరోజూ మానిటరింగ్ చేయాలని, ప్రాధాన్యత కేసుల్లో డీఎస్పీలు ం 5, సీఐలు ం 7, ఎస్ఐలు ం 10 కేసులు చొప్పున పర్యవేక్షణ చేపట్టాలని ఆదేశించారు. రౌడీషీటర్ల కదలికలను పర్యవేక్షించాలనీ, ప్రతి ఆదివారం వారికి కౌన్సిలింగ్ నిర్వహించాలన్నారు. ఎక్కువ నేరాలకు పాల్పడే వారిపై పిడి యాక్ట్ నమోదు చేయాలని సూచించారు. మహిళలు, చిన్నారులపై జరిగే నేరాలు, మిస్సింగ్ కేసులపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. సైబర్ నేరాలు, మహిళా భద్రత, మాదకద్రవ్యాల దుర్వినియోగంపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. పేకాట ,మట్కా గంజాయినీ పూర్తిగా అరికట్టే విధంగా చర్యలు తీసుకోవాలని, గ్రామ సందర్శనలు, పల్లె నిద్ర కార్యక్రమాల ద్వారా ప్రజల్లో నేరాలు, మోసాలపై చైతన్యం కల్పించాలని ఆదేశించారు. చోరీ కేసులు నమోదైన వెంటనే చేదించాలనీ, రాత్రి వేళల్లో గస్తీ బలపరచాలన్నారు. విజిబుల్ పోలీసింగ్ పెంచాలనీ, ఓపెన్ డ్రింకింగ్ %డ% డ్రంక్ అండ్ డ్రైవ్‌పై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. అన్ని కేసులకు సంబంధించిన సమాచారం సిసిటిఎన్ఎస్ లో విధిగా, పూర్తిగా నమోదు చేయాలని ఎస్పీ ఆదేశించారు. ప్రతి కేసులో పోలీసులు నిబద్ధతతో పనిచేస్తే నేరస్తుల్లో భయం, ప్రజల్లో విశ్వాసం పెరుగుతుందనీ, అదే నిజమైన నేర నియంత్రణ అన్నారు. ప్రతి పోలీస్ అధికారి తన బాధ్యతను శ్రద్ధగా నిర్వర్తిస్తేనే పోలీస్ శాఖ గౌరవం మరింత పెరుగుతుందని ఎస్పీ సూచించారు. ఈ కార్యక్రమంలో లీగల్ అడ్వైజర్ సాయినాథ్ రెడ్డి, డీఎస్పీలు విజయ్ కుమార్, మహేష్, హేమంత్ కుమార్, నర్సింగప్ప, ఇందిర, డీసీఆర్‌బీ సీఐ శ్రీనివాసులు, లక్ష్మీ కాంత్ రెడ్డి, ఐటీ కోర్ ఇంచార్జ్ సుదర్శన్ రెడ్డి, ఇతర సీఐలు, ఎస్ఐలు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



# జిల్లా అభివృద్ధిలో బ్యాంకర్ల భాగస్వామ్యం ఎంతో కీలకం

▸▸ మొదటి పేజీ తరువాయి

ఇందులో నిర్దేశిత లక్ష్యాలను తప్పనిసరిగా అధిగమించాలన్నారు. ఇతర ప్రాధాన్యతా రంగాలలో భాగంగా ఎంఎస్ఎంఈ సెక్టార్ కు సంబంధించి రూ. 843కోట్లు మంజూరు చేశారని, దీన్ని మరింత మెరుగుపరచాలని ఆర్బిఐ సూచించిన మేరకు రుణకల్పన ఉండాలని అన్ని బ్యాంకులకు సూచించారు. పీఎం సూర్య ఘర్ రుణాలను లక్ష్యం మేరకు అందజేయాలన్నారు. ఆర్థిక అక్షరాస్యత(సెంటర్ ఫర్ ఫైనాన్స్ లిటరసీ)లో భాగంగా ఆర్సెటి- డిఆర్డిఏ సమన్వయంగా కృషిచేసి లక్ష్యాలను అధిగమించాలన్నారు. గృహ రుణాలలో లక్ష్యం మేరకు మంజూరు శాతం పెంచాలని తెలిపారు. ఆర్థిక చేకూర్పులో భాగంగా జిల్లాలోని అన్ని గ్రామాలలో బ్యాంకు బ్రాంచ్ ఏర్పాటు చేసేందుకు కృషి చేయాలని బ్యాంకర్లకు సూచించారు. ఆర్థిక అక్షరాస్యత పై విస్తృత అవగాహన కల్పించాలని ఎల్డీఎంకు సూచించారు. పీఎం విశ్వకర్మ, స్టాండ్ అప్ ఇండియా పథకాలలో ప్రగతిలో వెనుకబడకుండా లక్ష్యాన్ని సాధించాలని సూచించారు. సురక్షితమైన డిజిటల్ లావాదేవీలను ప్రోత్సహించాలని సూచించారు. అర్హులైన యువ పారిశ్రామిక వేత్తలు, ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలకు లబ్ధి చేకూర్చేలా రుణ సదుపాయాలు కల్పించాలన్నారు. ప్రగతి సాధనలో తిరోగమనంలో ఉన్న ఆయా బ్యాంకు శాఖలు అందుకు కారణాలను తెలియజేయాలన్నారు. ప్రజా సంక్షేమం కోసం ప్రభుత్వాలు అమలు చేస్తున్న అన్ని రకాల సంక్షేమ పథకాలపై ప్రత్యేక దృష్టి సారించాలని కలెక్టర్ బ్యాంకు అధికారులకు సూచించారు. ప్రతి గ్రామంలో రైతులు, మహిళా సంఘాలు, విద్యార్థులకు బ్యాంకింగ్, ఆర్థిక లావాదేవీలపై అవగాహన పెంపొందించే కార్యక్రమాలను తరచూ నిర్వహించాలన్నారు. పిఎం కిసాన్ లబ్ధిదారులకు, కేసిసి మంజూరుకు సంబంధించి ప్రత్యేక క్యాంప్ లు నిర్వహించి కేంద్ర ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను అధిగమించాలన్నారు. కార్యక్రమంలో ముందుగా.. జిల్లా లీడ్ బ్యాంకు మేనేజర్ డిసిసి, డిఎల్ఆర్సి సమావేశం కు సంబంధించిన అజెండా వివరాలను, ఆయా అంశాలలో బ్యాంకుల సాధించిన ప్రగతిని కలెక్టర్ కి వివరించారు. ఈ సమావేశంలో పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర, జిల్లా లీడ్ బ్యాంకు మేనేజరు రమణ కుమార్, ఆర్బిఐ మేనేజర్, నాబార్డ్ ఏజీఎం, ఆర్సెట్టి ప్రతినిధి, వివిధ బ్యాంక్ మేనేజర్లు, వివిధ శాఖల జిల్లా అధికారులు, డిక్కీ జోనల్ ప్రెసిడెంట్ కె వెంకటరమణ, డిఐఏ ప్రతినిధులు పాల్గొన్నారు.



## ప్రజారోగ్యానికి ముఖ్యమంత్రి ప్రాధాన్యత

### సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీలో ఎమ్మెల్యే కాలవ

**రాయదుర్గం, మేజర్ న్యూస్:** పేదలకు కార్పొరేట్ స్థాయిలో మెరుగైన వైద్య సేవలు అందించడానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు పేర్కొన్నారు. పట్టణంలోని తన స్వగృహంలో రూ. 19.70 లక్షల ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను బాధిత కుటుంబాలకు ఆయన శనివారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడిన ఏడాదిన్నర కాలంలో రాయదుర్గం నియోజకవర్గంలో రూ. 1.45 కోట్ల సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేసినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, బాధిత కుటుంబాల సభ్యులు హాజరయ్యారు.

## చౌడేశ్వరి రైతు ఉత్పత్తిదారుల సంఘం సభ్యుల సమావేశం



**తనకల్లు, మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలో చౌడేశ్వరి రైతు ఉత్పత్తిదారుల సంఘం ఆధ్వర్యంలో శనివారం సమావేశం జరిగింది. సంఘం అధ్యక్షురాలు తోట సరోజమ్మ బోర్డ్ ఆఫ్ డైరెక్టర్లు, సంఘం సభ్యులతో సమావేశం నిర్వహించి ముఖ్య అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళా రైతులను ప్రోత్సహించేందుకు సంఘం ప్రత్యేకంగా కృషి చేస్తుందని, రైతులకు రుణ సదుపాయాలతో పాటు వారు పండించిన పంటలకు గిట్టుబాటు ధర లభించేలా కొనుగోలు, అమ్మకాలు నిర్వహించేందుకు చర్యలు చేపడతామని తెలి పారు. గ్రామస్థాయిలో రైతులను ఒకచోట సమావేశపరిచి సంఘం అవసరాన్ని వివరించాలనీ, రైతుల అవసరాలను గుర్తించి వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సూచించారు. రైతుల అభ్యున్నతికి సంఘం తరఫున మరిన్ని కార్యక్రమాలు చేపట్టే దిశగా చర్చలు జరిగాయి. సమావేశంలో సీసీ బాబ్జాన్, బోర్డ్ ఆఫ్ డైరెక్టర్లు, సంఘం సభ్యులు పాల్గొన్నారు.

# మంత్రి కార్యాలయం నుంచి ఫిర్యాదా.. పక్కన పెట్టేయ్

> ధర్మవరం చెందిన జిల్లా ఏఐఎస్సి విద్యార్థి సంఘం నాయకులు సదరు ఉద్యోగి అవినీతి అక్రమాలు, ఆయన మద్యం సేవించి మహిళలను కించపరిచాలా వ్యవహరిస్తూ భయపెడుతూ, వారి యాపులు తొలగిస్తూ భారీ ఎత్తున డబ్బులు వసూలు చేస్తున్నారంటూ కలెక్టర్ కార్యాలయంలో ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు ఒకసారి కాదు రెండుసార్లు కాదు ఏకంగా నాలుగుసర్లు ఫిర్యాదు చేసిన విచారణలో అతిగతి లేదు. విచారణకు జిల్లా ఐసిడిఎస్ పిడి ని నియమించిన ఇప్పటివరకు విచారణ చేయకపోవడం లో అంతర్యమేమిటో తెలియాల్సి ఉంది.



(మొదటి పేజీ తరువాయి)

ఇది జిల్లా స్త్రీ శిశు సంక్షేమ శాఖలో ఆ ఉన్నతాధికారిని దురుసు వ్యవహార శైలి. ఈ అధికారిని జిల్లాకి వచ్చినప్పటి నుంచి వివాదాస్పద నిర్ణయాలు తీసుకుంటూ నచ్చిన వారిని అందలమెక్కిస్తూ నచ్చని వారిపై ఉగ్రరూపం ప్రదర్శిస్తున్నారన్న ఆరోపణలు జిల్లా వ్యాప్తంగా వినిపిస్తున్నాయి. ఈ ఉన్నతాధికారిని గతంలో ఎక్కడ కూడా క్షేత్రస్థాయిలో పనిచేసిన దాఖలాలు లేకపోవడంతో కిందిస్థాయి అధికారినిలు, సిబ్బందితో కలసి సౌమ్యంగా పని చేయించుకోలేని పరిస్థితి ఏర్పడింది అన్నది ఆ శాఖ వర్గాల ద్వారా తెలుస్తోంది. దీంతో జిల్లా కార్యాలయంలో అధికారిని వద్ద పనిచేయడానికి అధిక శాతం మంది నిరాశక్తిత వ్యక్తం చేస్తున్నట్లు తెలుస్తోంది. కింది సాయి సిబ్బందిపై ఏదో ఒక వంక పెట్టి ఇబ్బందులకు గురిచేస్తూ పైశాచిక ఆనందం పొందే పరిస్థితి ఏర్పడుతోంది. ఈ అధికారిని ఇలాగే కొనసాగితే కింది స్థాయి అధికారినిలు, సిబ్బంది సైతం మానసికంగా ఆందోళన చెందే పరిస్థితి లేకపోలేదు అన్నది ఆ శాఖ నుంచి వ్యక్తం అవుతుంది.

**మంత్రి కార్యాలయం ఫిర్యాదు చేస్తే పట్టించుకోవాలా.... పక్కన పెట్టేయ్**

ధర్మవరం ఐసిడిఎస్ కార్యాలయంలో కాంట్రాక్ట్ కోఆర్డినేటర్ గా పనిచేస్తున్న నరేందర్ రెడ్డి పనిచేస్తున్నారు. కార్యాలయం కింద దాదాపు 250 మంది మహిళలు అంగన్వాడీ టీచర్లు ఆయాలుగా పని చేస్తున్నారు. వారందరిలో ఈయనొక్కడే పురుష ఉద్యోగి. ఈయన నిత్యం మద్యం సేవించి (ప్రస్తుతం అయ్యప్ప మాల ధారణ లో ఉన్నారు) విధులకు హాజరవ్వడమే కాకుండా మహిళ అంగన్వాడీ టీచర్లను అప్పుల పేరుతో డిమాండ్ చేయడం విధి లేని పరిస్థితిలో అప్పులు ఇచ్చి తిరిగి అడిగితే ఇచ్చేది లేదంటూ వారిపై దురుసుగా ప్రవర్తించడమే కాకుండా వారి యాప్ లను తొలగించి ఇబ్బందులకు గురి చేయడం. కొందరు డబ్బులు ఇవ్వకపోతే... డబ్బులు అడిగితే ఇవ్వవా ... అంటూ మద్య మత్తులో వారిని సైతం దుర్భాషలాడుతూ మానసిక వేదనకు గురిచేస్తున్నారు.... అటువంటివారిని మా నియోజకవర్గంలో ఉండడానికి వీలులేదని ఇతనిపై చర్యలు తీసుకోవాలని మంత్రి సత్య కుమార్ కార్యాలయం నుంచి ఫిర్యాదు చేసినట్లు తెలుస్తోంది. ఈ ఫిర్యాదును తీసుకున్న ఐసిడిఎస్ జిల్లా ఉన్నతాధికారిని విచారణ చేయకపోగా ... ఎవరో ... ఫిర్యాదు చేస్తే... పట్టించుకోవాలా ఆ ఫిర్యాదును చెత్తబుట్టలో వేసినట్లు విశ్వసనీయ సమాచారం.

**మా ఆఫీస్ పైన ఫిర్యాదు చేయడానికి వాడెవడు....**

మా ఆఫీసులో పనిచేసే నరేందర్ రెడ్డి పై ఫిర్యాదు చేయడానికి విద్యార్థి సంఘానికి ఏం హక్కు ఉందంటూ ఐసిడిఎస్ జిల్లా ఉన్నతాధికారిని పేర్కొనడం చూస్తుంటే .... ఈ అధికారిని ప్రజాస్వామ్యంలో ఉందా... లేదా బ్రిటిష్ పాలనలో ఉందన్నది ఆ అధికారి విజ్ఞతకే వదిలేయాలి. ప్రజాస్వామ్యంలో మహిళలను ఎవరైనా కించపరిచి అవహేళన చేస్తుంటే సదరు వ్యక్తులపై చర్యలు తీసుకోవడానికి ఎవరైనా ముందుకు రావచ్చు అన్న విషయాన్ని సదరు ఉన్నతాధికారిని తెలుసుకోకపోవడం ఆమె అనైతికతకు నిదర్శనం గా నిలుస్తోంది. ఆ విద్యార్థి సంఘం నాయకులు ఇప్పటికి నాలుగుసార్లు కలెక్టర్ కార్యాలయంలో ఫిర్యాదు చేశారు. విచారణ చేయాలని కలెక్టర్ కార్యాలయం నుంచి జిల్లా పిడి కి ఆదేశాలు ఇచ్చారు. ఇప్పటివరకు విచారణ చేయకపోగా ఆ సదరు విద్యార్థి సంఘం నాయకుని పై ఉగ్రరూపం దాలుస్తున్నట్లు సమాచారం.

**కాంట్రాక్టు కోఆర్డినేటర్ పై చర్యలకు నో.....**

కాంట్రాక్టు కోఆర్డినేటర్ తమ సామాజిక వర్గానికి చెందిన వాడు అనుకుందో లేదా తనకు గిట్టని వారు ఫిర్యాదు చేస్తే పట్టించుకోవాలా అనుకుందో ఏమో?... సదరు కాంట్రాక్టు ఉద్యోగిపై విచారించి చర్యలు తీసుకోవాలని జిల్లా కార్యాలయం నుంచి జిల్లా పీడీకి ఆదేశాలిచ్చినా పట్టించుకోకపోవడం చూస్తుంటే కలెక్టర్ కార్యాలయ అధికారుల సైతం దిక్కరించినట్లేనన్నది జిల్లా వ్యాప్తంగా వినిపిస్తోంది. విద్యార్థి సంఘం నాయకుడు ఇప్పటికీ 4 సార్లు ఫిర్యాదు చేసిన ఆ ఉన్నతాధికారినిలో కాసింతైనా ఉన్నతాధికారుల ఆదేశాలు పాటిద్దాం అన్న ఆలోచన లేకపోవడం చూస్తుంటే నరేందర్ రెడ్డిని ఏ స్థాయిలో వెనుకేసుకొస్తుందో చెప్పకనే తెలుస్తోంది. సాటి మహిళగా అంగన్వాడి వర్కర్లపై అసభ్యకరంగా వ్యవహరిస్తుంటే వాటిని అరికట్టాల్సిన ఉన్నతాధికారిని అందుకు విరుద్ధంగా జే జే లు కొట్టడం సర్వత్ర విమర్శలకు దారితీస్తోంది.

## కస్తూరిబా పాఠశాలలో ఘనంగా ఫుడ్ ఫెస్టివల్ కార్యక్రమం



**పరిగి మేజర్ న్యూస్:** మండల కేంద్రంలోనీ కస్తూరిబా పాఠశాల నందు ఫుడ్ ఫెస్టివల్ కార్యక్రమం శనివారం ఘనంగా నిర్వహించరు పాఠశాల ప్రిన్సిపల్, సిబ్బంది మరియు విద్యార్థినుల సమక్షంలో జరుపుకోవడం జరిగింది. ముఖ్య అతిథిలుగా పాఠశాల కమిటీ వారిని,విద్యార్థుల తల్లిదండ్రులను ఆహ్వానించారు. 6 వ తరగతి నుండి 10 వ తరగతి విద్యార్థులు అందరూ కార్యక్రమంలో పాల్గొని పోషక విలువలు, విటమిన్లు బలవర్ధకమైన ఆహర పదార్థాల తయారీని స్టాల్స్ పెట్టి అర్థమయ్యే విధంగా అతిథులకు వివరించడం జరిగింది. ఈ కార్యక్రమం ఒకేషనల్ ట్రైనర్ కవిత మరియు పాఠశాల ప్రిన్సిపల్ రమాదేవి అధ్యక్షతన విజయవంతంగా నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో సువర్ణ ఉపాధ్యాయులు సిబ్బంది విద్యార్థులు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొనడం జరిగింది.

## మున్సిపాల్టీని అప్ గ్రేడ్ చేసినందుకు కౌన్సిలర్ల కృతజ్ఞతలు



**రాయదుర్గం, మేజర్ న్యూస్:** గ్రేడ్ 2 గా ఉన్న రాయదుర్గం మున్సిపాల్టిని గ్రేడ్ 1 మున్సిపాల్టీగా అప్ గ్రేడ్సి చేసినందుకు మున్సిపల్ చైర్ పర్సన్ పోరాళు శిల్ప, వైస్ చేర్మెన్ శ్రీనివాస్ యాదవ్ తో పాటు పలువురు కౌన్సిలర్లు మున్సిపల్ మంత్రి నారాయణ, ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులకు కృతజ్ఞతలు తెలిపారు. మున్సిపల్ సమావేశం ముగిసిన అనంతరం చైర్పర్సన్ పోరాళు శిల్ప, 3వ వార్డు కౌన్సిలర్ ప్రశాంతి, 12వ వార్డు కౌన్సిలర్ బండి అజయ్ మీడియాతో మాట్లాడుతూ గ్రేడ్ 2లో ఉన్న రాయదుర్గం మున్సిపాల్టిని గ్రేడ్ 1 మున్సిపాల్టి గా మార్చడంతో, అదనంగా నిధులు వస్తాయని, తద్వారా మౌళిక వసతులు సమకూరి, పట్టణం అన్ని విధాలా అభివృద్ధి జరుగుతుందనే అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు శ్రీనివాస్ రెడ్డి, ఫక్రుద్దీన్, చన్నవీరప్ప, శ్రీలక్ష్మి బళ్ళారి జ్యోతి, నాగవేణి, శారదాదేవి, సాబిరాబి, నసీమా తో పాటు కో ఆప్షన్ సభ్యులు నజీర్ పాల్గొన్నారు.

## తొలగించిన ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల కుటుంబ సభ్యులకు ఉపాధి కల్పించాలి

### - నగరపాలక సంస్థ కమిషనర్‌కు ఎస్సీ మున్సిపల్ ఎంప్లాయిస్ యూనియన్ నాయకుల విజ్ఞప్తి



**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** అనంతపురం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఔట్సోర్సింగ్ విధానంలో పనిచేస్తూ 60 ఏళ్లు పూర్తయిన ఉద్యోగులను ఇటీవల తొలగించిన నేపథ్యంలో, వారి కుటుంబాలలో ఒకరికి ఉపాధి కల్పించాలని ఎస్సీ మున్సిపల్ ఎంప్లాయీస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నగరపాలక సంస్థ కమిషనర్ బాలస్వామికి శనివారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా అసోసియేషన్ అధ్యక్షుడు ఎం. అజయ్ బాబు మాట్లాడుతూ అనంతపురం నగరపాలక సంస్థలో పలు సంవత్సరాలుగా ప్రజలకు సేవలందించిన ఈ ఔట్సోర్సింగ్ కార్మికులు వయోపరిమితి కారణంగా సేవల నుంచి తొలగించబడడం జరిగిందనీ, ప్రస్తుతం కుటుంబ పోషణ భారమైందని, ఉద్యోగి స్థానంలో వారి కుటుంబ సభ్యులకు ఉపాధి కల్పించాలని కోరారు. మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో జనాభా ఎక్కువగా ఉండటం వలన సేవా రంగంలో మాన్ పవర్ అవసరం కూడా పెరిగిన నేపథ్యంలో ఈ అభ్యర్థనను సానుకూలంగా పరిగణించాలని కోరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ జిల్లా గౌరవ అధ్యక్షులు సి తిరుపాలు , జిల్లా ఉపాధ్యక్షులు కె ఆర్ సురేష్ బాబు, ఎం రాఘవ తదితరులు పాల్గొన్నారు

# రాబోయే ఎన్నికలలో వందశాతం ఫలితాలు రావాలి

గుంతకల్ అర్బన్, మేజర్ న్యూస్ : నియోజకవర్గం శాసనసభ్యులు గుమ్మనూరు జయరాం ఆదేశాలతో తెలుగుదేశం పార్టీ క్యాంపు కార్యాలయంలో క్లస్టర్ యూనిట్ బూత్ స్థాయి నాయకులతో శనివారం ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గుంతకల్ మండల ఇన్చార్జి గుమ్మనూరు నారాయణస్వామి, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి రామ్మోహన్ చౌదరి, పద్మశాలి కార్పొరేషన్ డైరెక్టర్ పురుషోత్తం, ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 2024 ఎన్నికలలో గుంతకల్ పట్టణంలోని సంబంధించిన 21 వార్డులు తప్ప అన్ని వార్డులు విజయం సాధించింది. రాబోయే స్థానిక ఎన్నికలలో వందకు వంద శాతం విజయాలు సాధించి కౌన్సిలర్లు సర్పంచులు ఎంపిటిసిలు అన్ని ఎన్నికలలో ఘన విజయం సాధించాలని అన్నారు. అలాంటప్పుడే నియోజకవర్గ అభివృద్ధి చాలా బాగా జరుగుతుందని అందుకు క్రమశిక్షణకు మారుపేరైన తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు క్లస్టర్ యూనిట్ బూత్ ఇన్చార్జిలు స్థానిక ఎన్నికలలో సమగ్ర కృషి చేసి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు గారికి నియోజకవర్గ స్థానిక ఎన్నికల విజయాన్ని బహుమతిగా అందించాలని పేర్కొన్నారు. తెలుగుదేశం పార్టీలోనే కార్యకర్తలకు విలువ సూపర్ సిక్స్ సూపర్



హిట్ పథకాలలో ఐదు పథకాలను అమలు చేశామని స్థానిక ఎన్నికల్లో ఒక తెలుగుదేశం పార్టీకి కూటమి ప్రభుత్వానికి మాత్రమే ఓట్ల అడిగే హక్కు ఉందని ప్రభుత్వం చేస్తున్న గొప్ప కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకువెళ్లి చైతన్యం తీసుకురావాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు మొక్కన్న గారి గుణశేఖర్, సొసైటీ బ్యాంక్ చైర్మన్ తలారి మస్తానప్ప, యాదవ కార్పొరేషన్ డైరెక్టర్ ఆమ్లెట్ మస్తాన్ యాదవ్, మండల కన్వీనర్ రామన్న చౌదరి, క్లస్టర్ ఇన్చార్జిలు కృపాకర్, అంజి, రాయల్ వెంకటేష్, రవి కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# బెలుగుప్ప మండలంలో ఉపాధ్యాయుల క్రికెట్, త్రోబాల్ పోటీలు ప్రారంభం





బెలుగుప్ప న్యూస్: మండలంలో ఉపాధ్యాయుల క్రీడా పోటీలు శనివారం ప్రారంభమయ్యాయి. మండలంలోని వివిధ యాజమాన్య పాఠశాలల నుండి క్రికెట్ కు పురుష ఉపాధ్యాయులు 45 మంది. త్రో బాల్ కు మహిళా ఉపాధ్యాయునిలు 15 మంది పాల్గొన్నారు. ఈ పోటీలకు ప్రారంభో త్సవానికి ముఖ్యఅతిథిలుగా పాటిల్ మల్లారెడ్డి గుత్తి డివిజనల్ ఉప విద్యాశాఖాధికారి మల్లారెడ్డి, టిడిపి జిల్లా కార్యదర్శి మల్లికార్జున, ఎంఈఓ 2, హరికృష్ణ, ప్రధానోపాధ్యాయులు వెంకట ప్రసాద్, పిడి గోపాల్ రెడ్డి, ఎర్రగుడి టిడిపి నాయకులుఎర్రిస్వామి, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు. ఈ ఉపాధ్యాయ క్రికెట్ పోటీలను టిడిపి జిల్లా కార్యదర్శి మల్లికార్జున మరియు ఎంఈఓ 1 పాటిల్ మల్లారెడ్డ రిబ్బన్ కత్తిరించి ప్రారంభించారు, ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వము ఉపాధ్యాయులకు క్రీడా పోటీలు నిర్వహించి వారి ప్రతిభను వెలికి తీసి డివిజనల్, జిల్లా, జోనల్, రాష్ట్రస్థాయి పోటీలు నిర్వహించడం ఉపాధ్యాయులకు శుభ పరిణామన్నారు. మండలంలోని టిడిపి నాయకులు మల్లికార్జున, పెద్దతిప్పయ్య మండలంలో విద్యలో గాని, అభివృద్ధిలో గానిఏ కార్యక్రమాన్ని అయినా ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ దృష్టికి తీసుకొని పోయి మండలాన్ని అభివృద్ధి పథంలో నడుస్తున్నారన్నారు. టిడిపి నాయకులు మాట్లాడుతూ బెలుగుప్ప మండలానికి క్రీడామైదానం లేని లోటును త్వరలోనే తీరుస్తామని, బెలుగుప్పలోకొత్త క్రీడా మైదానాన్ని త్వరలోనే నిర్మించి రాబోవు క్రీడలను ఆ మైదానంలోనే జరుగుతాయని తెలియజేశారు. తర్వాత ఉత్సాహంగా ఉపాధ్యాయులు క్రికెట్ పోటీల్లో పాల్గొన్నారు. %ఖా% జట్టులో మల్లారెడ్డి గుత్తి డిప్యూటీ ఎడ్యుకేషనల్ అధికారి క్రికెట్ పోటీల్లో పాల్గొని 30 రన్స్ సాధించడం ముఖ్య విషయం. ఉపాధ్యాయులందరూ ఉత్సాహంగా ఉల్లాసంగా ఈ క్రీడా పోటీలను ఆస్వాదించారు. ఈ పోటీలలో ప్రతిభ కనబరిచిన ఉపాధ్యాయులు డిసెంబర్ 13, 14 వ తేదీ లో జరిగే డివిజనల్ పోటీలలో 11 మండలాలతో తలపడతారు. మహిళల త్రోబాల్ పోటీల ఎంపికలకు 15 మంది మహిళా ఉపాధ్యాయునిలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జేసీ దంపతుల

# పెళ్లిరోజు వేడుకలు



తాడిపత్రి, మేజర్ న్యూస్: మున్సిపల్ చైర్మన్ జెసి ప్రభాకర్ రెడ్డి, సతీమణి జెసిఉమా రెడ్డి దంపతుల పెళ్లిరోజు వేడుకలు టిడిపి కౌన్సిలర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. తాడిపత్రి మండల పరిధిలోని ఆవుల తిప్పాయపల్లి గ్రామం లోని జీవనాలయం నందు కేక్ కటింగ్ జరిపారు. అలాగే అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ముందుగా జీవనాలయం సిబ్బంది, మానసిక రోగులు కలిసి ప్రత్యేక ప్రార్థన నిర్వహించారు. అనంతరం జేసీ దంపతులను దేవుడు దీవెనలు ఎల్లవేళలా ఉండాలని కోరుకున్నారు. ఈ సందర్భంగాకౌన్సిలర్, గ్రీన్ గ్రీడ్ యజమాని కొత్తపల్లి మల్లికార్జున జెసి దంపతుల పెళ్లిరోజు సందర్భంగా జీవనాలయం నందు సోలార్ సిస్టం ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. అలాగే టిడిపి నాయకులు ఆలూరు గ్రామస్తులు తిరుపాల్ రెడ్డి తన వంతు సహకారం చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్పర్సన్ తలారి అరుణ, కౌన్సిల్ సభ్యులు జింకా లక్ష్మీదేవి, రసూల్ బి, రాగేజ్యోతి, రమాదేవి, విజయ్ కుమార్, కొత్తపల్లి మల్లికార్జున, పార్టీ నాయకులు తదితర తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## రాష్ట్రం మీదుగా తిరిగే ఇంకొన్ని రైళ్లు

# డిసెంబర్ వరకు పొడిగింపు..

గుంతకల్లు రైల్వే, మేజర్ న్యూస్: తెలుగు రాష్ట్రాల మీదుగా వివిధ ప్రాంతాల మధ్య తిరిగే ఇంకొన్ని ప్రత్యేక ఎక్స్ ప్రెస్ రైలుసర్వీసులను ప్రజల సౌకర్యార్థం డిసెంబర్ వరకు పొడిగించినట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. తిరుపతి నుంచి సాయినగర్ షిర్డీ వెళ్ళే నంబర్ 07637 ఎక్స్ ప్రెస్ ను డిసెంబర్ 28 వరకు, సాయినగర్ షిర్డీ నుంచి తిరుపతి వెళ్ళే నంబర్ 07638 ఎక్స్ ప్రెస్ ను డిసెంబర్ 29 వరకు పొడిగించారు.

చర్లపల్లి నుంచి తిరుపతి వెళ్ళే నంబర్ 07001 ఎక్స్ ప్రెస్ ను డిసెంబర్ 31 వరకు, తిరుపతి నుంచి చర్లపల్లి వెళ్ళే నంబర్ 07002 ఎక్స్ ప్రెస్ ను జనవరి 01 వరకు పొడిగించారు.

చర్లపల్లి నుంచి షాలిమార్ వెళ్ళే నంబర్ 07225 ఎక్స్ ప్రెస్ ను డిసెంబర్ 01 నుంచి మార్చి 30 వరకు, షాలిమార్ నుంచి చర్లపల్లి వెళ్ళే నంబర్ 07226 ఎక్స్ ప్రెస్ ను డిసెంబర్ 02 నుంచి మార్చి 31 వరకు నడుపుతున్నట్లు తెలిపారు.

## " సీమ మీదుగా తిరిగే ముంబై-చెన్నై మెయిల్‌కు సంక్రాంతి నుంచి ఎల్ హెచ్ బీ బోగీలు.."



గుంతకల్లు రైల్వే, మేజర్ న్యూస్: రాయలసీమ జిల్లాల మీదుగా ముంబై-చెన్నైఎగ్మోర్-ముంబై మధ్య తిరిగే సూపర్ ఫాస్ట్ మెయిల్ కు సంక్రాంతి నుంచి అత్యాధునిక యాంత్రిక, సాంకేతిక పరిజ్ఞానంతో రూపొందించిన ఎల్ హెచ్ బీ బోగీలతో నడపాలని రైల్వే శాఖ నిర్ణయించింది.

ముంబై నుంచి చెన్నైఎగ్మోర్ వెళ్ళే నంబర్ 22157 సూపర్ ఫాస్ట్ మెయిల్ కు జనవరి 14 నుంచి,

చెన్నైఎగ్మోర్ నుంచి ముంబై వెళ్ళే నంబర్ 22158 సూపర్ ఫాస్ట్ మెయిల్ కు జనవరి 15 నుంచి ఎల్ హెచ్ బీ బోగీలతో నడుపుతున్నట్లు వారు తెలిపారు.

## బెలుగుప్ప గ్రామంలో పౌర హక్కుల దినోత్సవం




బెలుగుప్ప న్యూస్: మండల పరిధిలోని బెలుగుప్ప గ్రామంలో శనివారం పౌర హక్కుల దినోత్సవం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ అనిల్ కుమార్, ఎంపీడీవో లక్ష్మీనారాయణ ,ఎస్ఐ శివ, , ఈవో ఆర్ డి గోపాల్, పాల్గొని, అనంతరం అధికారులు మాట్లాడుతూ ఈ చట్టం %ాజ/ూ% వ్యక్తుల హక్కులను కాపాడటానికి, వివక్షను నిరోధించడానికి ఉద్దేశించినప్పటికీ, దీనిని దుర్వినియోగం చేయకుండా నిరోధించడం కూడా ముఖ్యమని గుర్తుంచుకోవాలని, ఎస్సీ, ఎస్టీల (అట్రాసిటీల నిరోధక) చట్టం, 1989, షెడ్యూల్డ్ కులాలు మరియు తెగలపై జరిగే దారుణాలను నిరోధించడానికి వారి హక్కులను రక్షించడానికి రూపొందించబడిన ఒక చట్టంఅని ,ఈ చట్టం,కులం ఆధారంగా వివక్షను మరియు దాడులను నేరంగా పరిగణిస్తుందన్నారు. ఎస్సీ ఎస్టీలో అన్యాయానికి గురైతే పోలీసులను ఆశ్రయించాలని అనవసరంగా ఎస్సీ ఎస్టీ చట్టాలను దుర్వినియోగం చేయవద్దనీ సూచించారు.గ్రామాలలో ఎస్సీ ఎస్టీవారు అన్యాయానికి గురైతే పోలీసులను ఆశ్రయిస్తే న్యాయం చేస్తామన్నారు. అంబేద్కర్ ఆశయాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు తిప్పేస్వామి, అంగడి శ్రీరాములు, బై నే నారాయణ స్వామి,వన్నూరు స్వామి,ఎస్సీ కాలనీవాసులు తదితరులుపాల్గొన్నారు

## ఎస్బిఐ ఎటిఎం ప్రారంభోత్సవం

### పాల్గొన్న ట్రైనింగ్ ఎస్ఐ మహేష్, ఏఎస్ఐ రాందాస్, మేనేజర్ సుబ్రమణ్యం



బెలుగుప్ప న్యూస్: మండలంలోని స్థానిక ఎస్బిఐ బ్యాంక్ ప్రక్కన ఎస్బిఐ బ్యాంక్ ఎటిఎం ను బ్యాంక్ మేనేజర్ సుబ్రమణ్యం ఆధ్వర్యంలో ముఖ్య అతిథులుగా ట్రైనింగ్ ఎస్ఐ మహేష్, ఏఎస్ఐ రాందాస్ పాల్గొని నూతన ఏటీఎం మిషన్ ను ప్రారంభించారు. మొదటిగా ట్రైనింగ్ ఎస్సై మహేష్, బ్యాంకు మేనేజర్, బ్యాంకు సిబ్బందితో కలిసి పూజా కార్యక్రమం నిర్వహించి, అనంతరం రిబ్బన్ కట్ చేసి ఏటీఎం మిషన్ ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు సిబ్బంది సురేష్, ఎర్రిస్వామి, మహేష్, రాము, పోలీస్ మహమ్మద్ తదితరులు పాల్గొన్నారు

## మహిళ ఉపాధ్యాయులకు త్రోబాల్ పోటీలు

గుంతకల్ అర్బన్, మేజర్ న్యూస్ :గుంతకల్ పట్టణంలోనే ఎస్ జె పి పాఠశాలలో మహిళా ఉపాధ్యాయులకు త్రోబాల్ పోటీలు శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారులు మాట్లాడుతూ. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు మహిళ ఉపాధ్యాయులకు త్రోబాల్ పోటీలు నిర్వహించడం జరిగినదిని తెలిపారు. ఈ పోటీలలో మంచి ప్రతిభ కనబరిచిన ఉపాధ్యాయులను డివిజన్ స్థాయికి గుంతకల్ మండల టీం ను ఎంపిక చేయడం జరిగిందిని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ 1 మస్తాన్ రావు, ఎంఈఓ 2 సుబ్బరాయుడు, హై స్కూల్ ప్రధానోపాధ్యాయుడు మురళీకృష్ణ, మండల కోఆర్డినేటర్ సత్యనారాయణ, ఉపాధ్యాయ సంఘం నాయకులు మరియు మండలంలోని వ్యాయామ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## డిమాండ్ ఆధారిత పంటలపై దృష్టి పెట్టండి

### : డిస్టిక్ అగ్రికల్చర్ అధికారి రాము నాయక్



లేపాక్షి మేజర్ న్యూస్ మండల కేంద్రమైన లేపాక్షి లో డిస్టిక్ అగ్రికల్చర్ అధికారి రాము నాయక్ రైతన్న మీకోసం కార్యక్రమంలో పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆయన రైతులతో మాట్లాడుతూ డిమాండ్ ఆధారిత పంటలపై దృష్టి పెట్టాలని అప్పుడే రైతులు అధిక లాభాలు పొందుతారని తెలిపారు , ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఐదు సూత్రాలను పాటించి రైతులు అధిక దిగుబడితోపాటు అధిక లాభాలు పొందవచ్చని తెలిపారు వాటిలో మొదటిది నీటి భద్రత, రెండడు డిమాండ్ ఆధారిత పంటలు, మూడు అగ్రిటెక్, నాలుగు ఫుడ్ ప్రాసెసింగ్, ఐదు ప్రభుత్వం నుంచి వస్తున్న మద్దతు పాటించాలని ఆయన పేర్కొన్నారు , ఈ కార్యక్రమంలో అగ్రికల్చర్ ఏడి కృష్ణయ్య, స్థానిక ఏవో శ్రీలత, ఆర్ఎస్కే సిబ్బంది విజయ్, హరి మాజీ ఎంపీపీ ఆనంద్ కుమార్, రైతులు తదితరులు పాల్గొన్నారు.



## హిందూపురం మున్సిపల్ కార్యాలయంపై
# ఏసీబీ అధికారులు దాడి

మొదటి పేజీ తరువాయి

( వి ఎల్ టి) మున్సిపల్ కార్యాలయంలో ఆర్ ఐ రామాంజనేయులు సంప్రదించడం జరిగిందన్నారు.ప్రభుత్వం నిర్దేశించిన టాక్స్ కన్నా తక్కువ చేస్తానని అందుకు రూ.7000 ఇవ్వాలని ఆర్ ఐ డిమాండ్ చేసి నట్లు తెలిపారు.ఈ విషయం బాధితుడు తమకు ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. శనివారం మధ్యాహ్నం రవి కుమార్ అనే బాధితుడు మున్సిపల్ కార్యాలయంలోకి వెళ్లి వి ఎల్ టి టాక్స్ కోసం ఆర్ఐ రామాంజనేయులు కు రూ.7000 లంచం ఇచ్చాడు.,ఆర్ ఐ కి లంచం ఇస్తుండగా రెడ్ హ్యాండెడ్ గా పట్టుకోవడం జరిగిందన్నారు.వెంటనే ఆర్ఐ రామాంజనేయులు ని అదుపులోకి తీసుకొని రూ.7 వేల నగదును స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసి ఆర్ ఐ రామాంజనేయులు ని కర్నూల్ కోర్టులో హాజరు పరుస్తామని డి.ఎస్.పి తెలిపారు. ఏసిబి డిఎస్పి తో సీఐలు జయమ్మ ,హమీద్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

## నగరపాలక సంస్థ సీనియర్ అసిస్టెంట్ కృష్ణమూర్తి పదవీ విరమణ..



**అనంతపురం కార్పొరేషన్ మేజర్ న్యూస్:** అనంతపురం నగరపాలక సంస్థలో సీనియర్ అసిస్టెంట్గా విధులు నిర్వర్తిస్తున్న బిఎస్ కృష్ణమూర్తి పదవి విరమణ పొందారు. శనివారం నగరపాలక సంస్థ కార్యాలయ సమావేశ మందిరంలో ఆయనకు ఆత్మీయ అభినందన సభ ఏర్పాటు చేశారు కమిషనర్ బాలస్వామి. డిప్యూటీ కమిషనర్ పావని, డిప్యూటీ మేయర్ వాసంతి సాహిత్య ముఖ్య అతిథులుగా హాజరై కృష్ణమూర్తి సేవలను కొనియాడారు. కార్యక్రమంలో ఆర్ ఓ లక్ష్మీదేవి, పెద్దక్క, రఘు. బాలాజీ. నాథ్ రెడ్డి, రజాక్, సునీల్, రాంబాబు, చంద్ర, మురళి, ఉదయ్. నల్లప్ప. శ్రీకాంత్ పదవీ విరమణ పొందిన కృష్ణమూర్తి కుటుంబ సభ్యులు నగరపాలక సంస్థ సిబ్బంది పాల్గొన్నారు.

## బోయ ఆనంద్ పరువు హత్యను, ఆత్మహత్యగా చిత్రీకరణ

**బోయ ఆనంద్ హత్యకు కారకులను శిక్షించాలి...**
**లేకపోతే న్యాయ పోరాటం చేస్తాం.. మాజీ ఎంపీ శ్రీ తలారి రంగయ్య**

**కళ్యాణదుర్గం టౌన్ మేజర్ న్యూస్** అగ్రకుల అహంకారంతో వాల్మీకి బోయ ఆనంద్ పరువు హత్యను, హత్యగా చిత్రించడం బాధాకరమని మాజీ ఎంపీ తలారి రంగయ్య పేర్కొన్నారు. అనంతపురం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో.. మాజీ ఎంపీ మాట్లాడుతూ... కళ్యాణదుర్గం నియోజకవర్గం, బ్రహ్మసముద్రం మండలం, ఎనకల్లు గ్రామానికి చెందిన బోయ ఆనంద్ ను ఆత్మహత్యగా, అధికార పార్టీ నాయకుల అండదండలతో పోలీసులు చిత్రీకరిస్తున్నారని మాజీ ఎంపీ రంగయ్య ఆరోపణలు గుప్పించారు. కళ్యాణదుర్గం పట్టణానికి చెందిన కమ్మ కులస్తుడు తోటిచేటి గోవిందు కుమార్తెను అభినయ అనే యువతిని, వాల్మీకి కులస్తులు బోయ ఆనంద్ ప్రేమించాడనే అక్కస్సుతో బోయ ఆనంద్ ను, అమ్మాయి తల్లిదండ్రులే పరువు హత్య చేశారని, మృతుని తల్లిదండ్రులు ఆరోపించిన పోలీసులు, స్పందించలేదన్నారు. బోయ ఆనంద్ మృతికి అమ్మాయి తల్లిదండ్రులు, వారి కుటుంబ సభ్యులే కారణమని ఆరోపణలు వెళ్లవెత్తిన పోలీసులు స్పందించలేదన్నారు. నియోజకవర్గంలో ఎస్సీ, బీసీలపై , ఎమ్మెల్యే సురేంద్రబాబు, తన వర్గీయులు ఎదింపులకు అమాయకులు బలవుతున్నారని మాజీ ఎంపీ తలారి రంగయ్య మండిపడ్డారు. ఇప్పటికైనా నియోజకవర్గంలో ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీల కులాలు ఎమ్మెల్యే వేధింపులు,దౌర్జన్యాలను సాగనివ్వకుండా అరికట్టాలని నియోజకవర్గ ప్రజలకు మాజీ ఎంపీ తలారి రంగయ్య విజ్ఞప్తి చేశారు.



## సాయుధ దళాల పతాక దినోత్సవం
# నిధికి విరివిగా విరాళాలు ఇవ్వండి

### జిల్లా కలెక్టర్ శ్యాం ప్రసాద్

**పుట్టపర్తి. మేజర్ న్యూస్:** – దేశ రక్షణ కోసం ప్రాణ త్యాగం చేసిన సైనికుల కుటుంబాల సహాయార్థం సాయుధ దళాల పతాక దినోత్సవం నిధికి విరివిగా విరాళాలు ఇవ్వండని జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్ పిలుపునిచ్చారు. శనివారం కలెక్టర్ కార్యాలయంలో జిల్లా సైనిక సంక్షేమ శాఖకు సంబంధించి డిసెంబర్ 7, 2025 సాయుధ దళాల ఫ్లాగ్ డే సంక్షేమ నిధికి సంబంధించిన కార్ ఫ్లాగ్ లను, స్టిక్కర్లను జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులతో కలిసి ఆవిష్కరించారు. మన సాయుధ దళాలు దేశ సరిహద్దులలో 24 గంటలు పహారా కాస్తు దేశ రక్షణలో సేవ చేస్తున్నారని, సైనికులు – మాజీ సైనికులు యుద్ధ సమయంలోనూ, విపత్తు సమయంలోనూ, శాంతి సమయంలోను దేశానికి



అండగా ఉంటున్నారని వారికి మనం అండగా నిలవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.సైనికుల సేవలకు గుర్తింపుగా పౌర సమాజం ఇచ్చే గౌరవం చిహ్నంగా ఈ ఫ్లాగ్ డే నిర్వహించుకోవడం జరుగుతుందని పేర్కొన్నారు. ఉమ్మడి జిల్లా సైనిక సంక్షేమ శాఖ అధికారి తిమ్మప్ప కలెక్టర్ కి వివరిస్తూ కార్ ఫ్లాగ్ లు 5000 స్టిక్కర్లు, 3500 అందుబాటులో ఉంచడం జరిగిందని, కార్ ఫ్లాగ్ ఒకటికి ఐదు రూపాయలుగా, స్టిక్కర్ ఒక్కొక్కటి రెండు రూపాయలు గా నిర్ణయించడం జరిగిందని తెలిపారు. అందరూ విరివిగా కొనుగోలు చేసి సహకరించాలని, సాయుధ దళాల పతాక దినోత్సవంనకు విరివిగా స్వచ్ఛందంగా విరాళాలను కింద తెలిపిన అకౌంటుకు జమ చేయగలరని కోరారు. గత సంవత్సరం ఆరు లక్షల 68 వేల రూపాయలు విరాళాలు సేకరించడం జరిగిందని పేర్కొన్నారు.జిల్లా సైనిక్ సంక్షేమ అధికారి, అనంతపురము, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా %ూా.జ చీశీ: 62076956433 ×ఖీూజ జూణజు: ూదీ×చీ0021438 %ఈ కార్యక్రమంలో జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ అధికారి సిహెచ్. పురుషోత్తం, సైనిక సంక్షేమ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సంబరం.. అంబరం..
# జే.ఎల్. మురళీధర్ జన్మదిన వేడుకలు

- వేడుకలను పండుగలా జరుపుకున్న అభిమానులు తెలుగు తమ్ముళ్లు
- అర్బన్ బ్యాంకులో భారీ కేక్ కటింగ్.. వృద్ధాశ్రమాలు.. అనాధాశ్రమాలు.. సర్వజన ఆస్పత్రి వద్ద అన్న వితరణ..
- జేయల్ మురళి నివాసం వద్ద డీజే లైటింగ్స్ మధ్య చిన్నారుల నృత్యాలు..



**అనంతపురం మేజర్ న్యూస్:** అర్బన్ బ్యాంక్ చైర్మన్ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి జేఎల్ మురళీధర్ జన్మదిన వేడుకల సంబరం అంబరాన్ని అంటింది. ఈ సందర్భంగా అర్బన్ బ్యాంక్ లో పాలకవర్గ సభ్యులు, బ్యాంకు సిబ్బంది ఆధ్వర్యంలో కేక్ కట్ చేయించి శుభాకాంక్షలు తెలియజేశారు. డైరెక్టర్ మాగిశెట్టి చంద్రశేఖర్ ఆధ్వర్యంలో స్వామి దయానంద గురుకులంలో విద్యా సామాగ్రి పంపిణీ చేశారు. ప్రభుత్వ ఆసుపత్రి, పలు వృద్ధాశ్రమాలు, అనాధాశ్రమాలలో అన్న వితరణ కార్యక్రమం నిర్వహించారు. సాయంత్రం జే.ఎల్. మురళి నివాసం వద్ద భారీగా ఏర్పాటు చేసిన డీజే లైటింగ్స్ మధ్య చిన్నారుల నృత్యాలు అలరించాయి. జేఎల్ మురళి మాస్కులు వేసుకొని పలువురు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. దివ్యాంగ సోదరులు మురళిపై అభిమానంతో మూడు చక్రాల స్కూటర్లతో ర్యాలీగా వచ్చి శుభాకాంక్షలు తెలిపారు. మిత్రులు, శ్రేయోభిలాషులు, తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు వందలాదిగా సంబరాల్లో పాల్గొని వాళ్ళ ప్రేమాభిమానాన్ని చాటుకున్నారు.



## పౌర హక్కుల పై ..
## ప్రజల్లో చైతన్యానికి పిలుపునిచ్చిన అధికారులు



**తనకల్లు, మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీలో శనివారం పౌర హక్కుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కార్య క్రమానికి తహశీల్దార్ షాబుద్దీన్, జిల్లా ఎస్సీ,ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు చెరుకూరి గంగులయ్య ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజ్యాంగం ప్రతి పౌరుడికి అందించిన హక్కులు, బాధ్యతలు, చట్టపరమైన రక్షణలపై ప్రజలు అవగాహన పెంచుకో వాలని సూచించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, సామాజిక న్యాయ చర్యలు, శిక్షణా కార్యక్రమాలను ప్రతి కుటుంబం సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. పౌరుడిగా సమాజంలో గౌరవంగా జీవించాలంటే విద్య, చైతన్యం, బాధ్యతాయుత ప్రవర్తన అత్యంత అవసరమని పేర్కొన్నారు. సమాజంలో కులవివక్ష, అసమానతలకు తావులేకుండా ప్రతి ఒక్కరూ పరస్పర గౌరవంతో జీవించాలన్నారు. పౌర హక్కులు అంటే కేవలం రక్షణ మాత్రమే కాకుండా, న్యాయం, స్వేచ్ఛ, సమానత్వం అందరికీ చేరేలా కృషి చేయాల్సిన బాధ్యత కూడా ప్రజలదేనని గుర్తుచేశారు.అవినీతి, అక్రమాలు, సామాజిక అన్యాయాలపై ధైర్యంగా ఫిర్యాదు చేస్తే అధికార యంత్రాంగం తక్షణమే స్పందిస్తుందని స్పష్టం చేశారు.గ్రామీణ ప్రాంతాల్లో న్యాయ అవగాహన పెరగడం అవసరమని, ముఖ్యంగా మహిళలు తమ హక్కులపై మరింత చైతన్యంతో ఉండాలని సూచించారు. పౌరహక్కుల లక్ష్యాలు, రాజ్యాంగ పరిరక్షణలు, ఫిర్యాదు విధానాలు, హెల్ప్‌లైన్ నెంబర్లు, ఎస్సీ,ఎస్టీ చట్టం కల్పించే రక్షణలపై ప్రజలకు వివరంగా అవగాహన కల్పించారు. పథకాల అమలులో పారదర్శకత, సమగ్రత, సేవాభావం ముఖ్యమని వారు తెలిపారు. ఈకార్యక్రమంలో మండల ఆర్ఐ అశోక్,విఆర్ఓలు హబీబుల్లా, మొద్దీన్, గ్రామస్తులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# రైతన్న మీకోసం కార్యక్రమం

**చిలమత్తూరు, మేజర్ న్యూస్ :** హిందూపురం శాసనసభ్యులు నందమూరి బాలకృష్ణ ఆదేశాల మేరకు శనివారం చిలమత్తూరు మండలంలోని పలగలపల్లి కల్లుకుంట, బండ్లపల్లి గ్రామాలలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతన్న మీకోసం కార్యక్రమాన్ని నిర్వహించారు. వ్యవసాయ శాఖ ఉప సంచాలకులు రాము నాయక్, కృష్ణయ్య, వ్యవసాయ అధికారినీ కవిత రాణి లు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మార్కెట్ యార్డ్ చైర్మన్ అశ్వర్థరెడ్డి , పిఏ బాలాజీ , కన్వీనర్ శ్రీనివాస్, గౌరీ శంకర్ బేకరి గంగాధర్ ఇతర నాయకులు హాజరయ్యారు. సందర్భంగా గ్రామాల్లోని ప్రతి ఇంటికి వెళ్లి రైతులకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చేసిన లబ్ధిని వివరించి కరపత్రాలు పంపిణీ చేశారు. అలాగే ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ నియోజకవర్గంలో రైతాంగం అభివృద్ధికి చేస్తున్న కృషిని సైతం నాయకులు వివరించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ బయప్ప, విష్ణువర్ధన్ రెడ్డి, నరసింహయ్య,హనుమంతు, రామకృష్ణారెడ్డి, నాగయ్య, వెంకటేష్, కిష్టప్ప, రామచంద్రప్ప, సురేంద్ర, వెంకట శివారెడ్డి, సుబ్బ రామప్ప, లక్ష్మీపతి, నవీన్, పెద్ద నరసింహయ్య భాస్కర రెడ్డి, వేణు, వెంకటాద్రి ,శ్రీనివాస్, నాగప్ప, విశ్వనాథరెడ్డి చంద్ర, కృష్ణమూర్తి, రాము ,రఫీ, అంజి, వెంకటేష్ లతోపాటు రైతు సేవ కేంద్రాల అధికారులు విద్య, గౌతమ్ తదితరులు పాల్గొన్నారు.



# జిల్లా ఆర్థిక ప్రగతికి.. పరిశ్రమల స్థాపనకు అధికారులు కృషి చేయాలి..

**19 పరిశ్రమలకు రాయితీల ద్వారా రూ.4.43కోట్లు మంజూరు..**
**జిల్లా కలెక్టర్ శ్యాం ప్రసాద్**



**పుట్టపర్తి. మేజర్ న్యూస్: –** శ్రీ సత్యసాయి జిల్లా ఆర్థిక ప్రగతికి, పరిశ్రమల స్థాపనకు అధికారులు సమన్వయంగా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ శ్యాం ప్రసాద్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టర్ కార్యాలయంలో జిల్లా పారిశ్రామిక ఎగుమతులు ప్రోత్సాహక కమిటీ సమీక్ష సమావేశాన్ని కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా పరిశ్రమల స్థాపన సింగిల్ డెస్క్ పోర్టల్ ద్వారా అనుమతులకు చేసుకున్న దరఖాస్తులను కలెక్టర్ సమీక్షించారు. అన్ని పరిశ్రమలకు నిర్ణీత కాల వ్యవధిలోగా అనుమతులను వేగవంతంగా మంజూరు చేయాలని జిల్లా అధికారులకు సూచించారు. ఇటీవల విశాఖపట్నం నందు జరిగిన సిఐఐ వారి పెట్టుబడుల సదస్సు ద్వారా జిల్లాలో పరిశ్రమల స్థాపనకు ఆరు పరిశ్రమల వారు ముందుకు వచ్చారని, వారికి అన్ని రకాల తోడ్పాటు అందజేయాలని సూచించారు. ఏపీఐఐసీకి సంబంధించిన వివిధ పరిశ్రమల స్థాపనకు గాను భూమిని కేటాయింపులపై కూడా సమావేశంలో చర్చించారు. వివిధ పరిశ్రమలకు సంబంధించిన రాయితీలను సమీక్షించి పెట్టుబడి, వడ్డీ, విద్యుత్, సేల్స్ టాక్స్ మరియు స్టాప్ డ్యూటీ తదితర రాయితీల కింద 19 పరిశ్రమలకు గాను రూ. 4.43 కోట్లు మంజూరు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం స్టార్టప్ మరియు ఎంఎస్ఎంఈ ఎకో సిస్టం ను బలోపేతం చేయడానికి హబ్ అండ్ స్పోక్ మోడల్లో రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ (%=×ఎ%) ను అమరావతిలో ప్రారంభించిందని, ఈ క్రమంలో ప్రాంతీయంగా మన సత్యసాయి జిల్లాకు సంబంధించి జేఎన్టీయూ అనంతపురం క్యాంపస్ లో రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ (%=×ఎ%) ను స్థాపించినట్లు కలెక్టర్ పేర్కొన్నారు. రాయలసీమ ప్రాంతంలో విద్యార్థులు ఇన్నోవేటర్లు ప్రారంభ దశ ఎంటర్ ప్రేన్యూర్లకు ప్రాధాన్యతగా ఇన్నోవేషన్ మరియు ఎంటర్ప్రెన్యూర్ షిప్ సపోర్టు కేంద్రంగా పనిచేస్తుందని చెప్పారు. అనుబంధ పరిశ్రమలుగా కియా మోటార్స్, భారత్ ఫోర్జ్, జెఎస్డబ్ల్యూ, రేమాండ్స్ సపోర్టుకు అనుబంధ కళాశాలలుగా జేఎన్టీయూ విశ్వవిద్యాలయం మరియు కేంద్రీయ విశ్వవిద్యాలయం చేయూతనందిస్తాయన్నారు. ప్రస్తుతం స్పార్క్, ఫ్యూచర్ ఫౌండర్స్, క్యాటలిస్ట్, వెలాసిటీ ల్యాబ్ అను నాలుగు ప్రోగ్రాముల ద్వారా యువతకు చేయూతనందిస్తున్నట్లు సంబంధిత అధికారులు కలెక్టర్ కు వివరించారు. రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ వెబ్ లింక్ %షుషు.తీఅప్త.ఎశీ.ఱఅ%. ఆసక్తిగల భవిష్యత్తు ఔత్సాహిక పారిశ్రామికవేత్తలు మరియు యువత పై ప్రోగ్రాములను సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ పేర్కొన్నారు.

## మార్మోగిన గోవింద నామస్మరణ



**కదిరి అర్బన్, మేజర్ న్యూస్ :** పట్టణంలోని ఖాద్రి లక్ష్మీ నరసింహ స్వామి ఆలయంలో భక్తులు గోవింద నామస్మరణ చేస్తూ స్వామి వారిని దర్శించుకోవడం జరిగింది. శనివారం కదిరి ప్రాంతవాసుల తోపాటు కర్ణాటక నుంచి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి స్వామి వారిని దర్శించుకోవడం జరిగింది. భక్తులు అధిక సంఖ్యలో రాకతో క్యూలైన్ లన్నీ నిండిపోయాయి. స్వామి వారి కాపులు, ఇలవేల్పులు తలనీలాలు సమర్పించి మొక్కలు తెచ్చుకున్నారు. ఆలయ అధికారులు సౌకర్యాలు కల్పనతో పాటు, నందు నిత్య అన్నదాన సత్రం లో భక్తులకు భోజన వసతి కల్పించారు. ఉదయం నుంచి రాత్రి వరకు స్వామివారి దర్శనానికి భక్తులు పోటెత్తడం జరిగింది.

## ప్రజా దర్బార్ నిర్వహించి అర్జీలు స్వీకరించిన ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం



**పామిడి మేజర్ న్యూస్:** గుంతకల్లు నియోజకవర్గం పామిడి పట్టణ పంచాయతీ కార్యాలయం నందు గుంతకల్లు శాసన సభ్యులు గుమ్మనూరు జయరాం ఆయన తనయుడు పామిడి మరియు గుత్తి ఇంచార్జ్ శ్రీ. గుమ్మనూరు ఈశ్వర్ కలిసి ప్రజా దర్బార్ నిర్వహించి పిర్యాదు దారుల నుండి అర్జీలు స్వీకరించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం సమస్యల పరిస్కారం కోసం వచ్చిన వారితో అర్జీలు స్వీకరించిన అనంతరం మాట్లాడుతూ నియోజకవర్గ పరిధిలో ని పామిడి పట్టణం నందు ముఖ్యమంత్రి శ్రీ. నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు ప్రజా దర్బార్ నిర్వహించి ప్రజలనుండి వారి సమస్యలను తెలుసుకుని వారి నుండి అర్జీలను స్వీకరించి సంబందించిన అధికారులకు సమస్యలు పరిష్కరించాలని ఆదేశించడమైనది అని తెలిపారు.ఇక్కడే పరిష్కారం అయ్యే సమస్యలు కి సంబందించిన అధికారి తో మాట్లాడి సమస్య పరిష్కారం చూపాలని అలాగే దీర్ఘ కాలిక సమస్యలు ఏవైనా ఉంటే కేంద్ర పార్టీ కార్యాలయం కి పంపడం జరుగుతుంది అని ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం తెలియజేశారు. ఈ కార్యక్రమం లో పామిడి పట్టణ మరియు మండల కూటమి నాయకులు మరియు కార్యకర్తలు సంబంధిత అధికారులు మరియు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు...

# పెద్దకోట్లపల్లి ఆంజనేయ స్వామి అభివృద్ధికి దాతలు సహకరించండి

**మహిమా న్వీత్వ సేవలు భక్తులు**
**- రోజు రోజుకి ఆదరణ**

**నేటికీ అభివృద్ధికి నోచుకోని వైనం**
**దాతలు ప్రజా ప్రతినిధులు అభివృద్ధికి సహకరించాలని భక్తుల విన్నపం**





**నల్లమాడ, మేజర్ న్యూస్ :** ఎంతోమందికి ఎన్నో ప్రయోజనాలు కలిగిన మహిమాన్వితం కలిగిన పెద్దకోట్లపల్లి ఆంజనేయ స్వామి అభివృద్ధికి ఆమడదూరంలో ఉందన్న సంశయం. స్వామి భక్తులలో నెలకొన్న సంశయంగా మిగిలి ఉంది. వివరాల్లోకి వెళితే....నల్లమాడ పంచాయతీలోని అత్యధిక ప్రాముఖ్యం కలిగిన గ్రామంగా ఆ గ్రామానికి మంచి పేరుంది. ఈ కోవలోనే పెద్దకోట్లపల్లి ఆంజనేయస్వామి. దేవాలయం నాటి పరిపాలకుల నుండి నేటి ఆంధ్ర పాలకుల వరకు ప్రాముఖ్యత కలిగిన ప్రదేశంగా పెద్దకోట్లపల్లి ఆంజనేయస్వామి దేవాలయం ప్రాముఖ్యత సంతరించుకుంటుంది. ఈ కోవ లోని అప్పటి మొదటి తరం పూజారి ఫకీర్ స్వామి నుంచి ప్రస్థానం మొదలై నేటి రెడ్డిపల్లి శాతన వంశస్థుల పూజారిల వరకు స్వామివారి సేవలు కొనసాగుతున్నాయి. అయితే ఎంతో మంది భక్తులకు పెద్దకోట్లపల్లి ఆంజనేయ స్వామి దేవాలయంలో కోరిన కోరికలు తీరిన ఆలయ అభివృద్ధికి మాత్రం నోచుకోకపోవడం జరుగుతోంది. ప్రస్తుతం రాజకీయ నాయకులు,మండలం లోని పలువురు ప్రముఖులు ఆంజనేయ స్వామి దేవాలయానికి దాతలు పలువురు కేటాయించిన మూడు ఎకరాల 40 సెంట్లుభూమిని కేటాయించడం జరిగిందని. ఇంత భూమి ఉన్న స్వామి వారి దేవాలయం నిర్మాణాలకు అభివృద్ధి పరచకపోవడంలో పాలకులు అధికారులు,దాతల పట్టించుకోవడంలేదన్న ఆరోపణలు ఉన్నాయి. ఎంతో ప్రాధాన్యత కలిగిన ఆంజనేయ స్వామి దేవాలయం అభి వృద్ధికి దాతలు, ప్రజ లు, ప్రజా ప్రతినిధులు సహకరించి అభివృద్ధికి బాటలు వేయాలని మండల ప్రజలు సవినయంగా కోరుకుంటున్నారు. ఇదిలా ఉండగా ఎన్నికల వచ్చిన తరుణంలో అన్ని రాజకీయ పార్టీల నాయకులు స్వామి వారి సన్నిధికి చేరుకొని తమను గెలిపిస్తే అభివృద్ధికి బాటలు వేస్తామని స్వామివారి సాక్షిగానే ప్రమాణాలు చేసిన వారు కూడా ఎంతోమంది ఉన్నారు. గెలిచిన అనంతరం స్వామివారి అభివృద్ధికి పాటు పడకపోగా స్వామివారిని విస్మరించడం కనబడుతోంది. ఎంతోమంది దాతలు ఆలయ నిర్మాణానికి సహకరించి. పూర్తి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని గ్రామస్తులు మండల ప్రజలు వ్యక్తం చేస్తున్నారు. స్వామి వారి ఆలయ సమీపంలో చింతు తోపు ఉంది.ఇక్కడనే ఆంజనేయస్వామి ఓ బండరాయిపై వెలసి ఉంది.బ్రిటిష్ కాలం నుంచి ఆ చిన్నపాటి ఆలయంలో వెలిసిన స్వామివారి ఆంజనేయుడికి ఎంతో ప్రాధాన్యత సంతరిం చుకుంది కోరిన కోర్కెలు తీర్చే భగవానుడిగా స్వామివారి పై విశ్వాసం ఉందన్న ప్రజలు భక్తులు నెలకొని ఉంది. ప్రస్తుతం కేవలం చిన్నపాటి రాతి బండలతో నిర్మించిన కప్పులు బండరాళ్లతో అక్కడ ఉంది ఈ ఆలయ నిర్మాణం సుమారు 60 సంవత్సరాల పైబడి జరిగి ఉంటుందన్న అభిప్రాయం భక్తుల్లో ఉంది ఇక్కడ స్వామివారిని ప్రతిష్ఠించి పూజలు అందుకుంటున్న వైనం కనబడుతోంది. ఇంత ప్రాముఖ్యత కలిగిన స్వామి వారి దేవస్థాన నిర్మాణానికి దాతలు ప్రజా ప్రతినిధులు ప్రస్తుత ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ,మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డిలు చొరవ చూపి ఆలయ అభివృద్ధికి నిధులు కేటాయించి. స్వామివారి ఆలయ నిర్మాణానికి చొరవ చూపాలని మండల ప్రజలు కోరుతున్నారు. అంతేకాకుండా మండలంలో ఉన్న ఎంతోమంది రాజకీయ నాయ కులు, ఆంజనేయ స్వామి భక్తులు స్వామివారి ఆలయ అభివృద్ధికి తోడ్పాటు అందించేందుకు కృషి చేయాలని పలువురు ప్రజలు స్వామివారి భక్తులు అభిప్రాయ పడుతున్నారు.

## జాతీయ తైక్వాండో పోటీల్లో ... పంచాయతీ కార్యదర్శి కి కాంస్యం

**అభినందించిన జిల్లా అధికారులు**



**అనంతపురం, నవంబర్ 29 మేజర్ న్యూస్ :** ప్రతిష్టాత్మక జాతీయ టైక్వాండో ఛాంపియన్షిప్ 2025 పోటీలు ఉత్తర ప్రదేశ్ రాయబరేలిలో విజయవంతంగా జరిగాయి. ఈ పోటీల్లో అనంతపురం జిల్లాకు చెందిన సి సురేంద్ర , కొడిమి గ్రామపంచాయతీ కార్యదర్శి అరుదైన బ్రోనజ్ మెడల్ సొంతం చేసుకున్నారు. ఈ సందర్భంగా పథకం సాధించిన పంచాయతీ కార్యదర్శికి జిల్లా పంచాయతీ అధికారి నాగరాజు, రూరల్ ఎంపీడీవో దివాకర్, డిప్యూటీ ఎంపీడీవో వెంకట్ నాయుడులు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. భవిష్యత్తులో క్రీడల్లో మరింత రాణించాలని ఆశీర్వదించారు.

## రైతన్నలకు మంచి చేసే ప్రభుత్వం కూటమి ప్రభుత్వం: కూటమి నాయకులు



**పామిడి మేజర్ న్యూస్:** గుంతకల్లు నియోజకవర్గం గౌరవ శాసన సభ్యులు గుమ్మనూరు జయరాం మరియు ఆయన తనయుడు యువనేత పామిడి మరియు గుత్తి ఇంచార్జ్ గుమ్మనూరు ఈశ్వర్ ఆదేశాల మేరకు పామిడి పట్టణం 9వ మరియు 13వ వార్డుల నందు రైతన్నల సేవలో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం పామిడి పట్టణ కూటమి నాయకుల ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది.. ఈసందర్భంగా టీడీపీ నాయకులు వార్డులలో ఇంటింటికి తిరిగి కూటమి ప్రభుత్వంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మరియు ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ రైతన్నలకు ఇప్పటి వరకు రెండు విడతల్లో 14వేల రూపాయలు రైతన్నల ఖాతాలలో జమ చేసారని కరపత్రాలు పంచి ప్రజలకు వివరించారు, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రైతన్నలకు అండగా నిలిచేందుకు సంవత్సరాలనికి 20వేల రూపాయలు ఇచ్చి ఆదుకుంటామని ఎన్నికల ముందు హామీ ఇవ్వడం జరిగింది ఇచ్చిన మాట ప్రకారం ఇప్పుడు రెండు విడతల్లో 14వేల రూపాయలు జమ చేసి ఆయన చిత్త శుద్ధిని నిరూపించుకున్నారని రైతులకు అండగా నిలిచే ఏకైక ప్రభుత్వం కూటమి ప్రభుత్వం అని తెలిపారు.. ఈ కార్యక్రమం పామిడి పట్టణ టీడీపీ నాయకులు మరియు కార్యకర్తలు మరియు కూటమి నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కరించడమే ప్రజా వేదిక ముఖ్య ఉద్దేశం



**మడకశిర, మేజర్ న్యూస్ :** స్థానిక పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో శనివారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు హాజరయ్యారు. నియోజకవర్గ ప్రజలు వివిధ సమస్యల నుండి వచ్చిన అర్జీలను ఆయన స్వీకరించారు. రైతులు భూ సమస్యల పట్ల వన్ బి , అడంగల్ , పట్టాదారు పాసుపుస్తకం, ప్రభుత్వ ఇల్లు, ఆసుపత్రి బిల్లులు , విద్యుత్ సమస్యలు , ఎన్టీఆర్ భరోసా పెన్షన్ వంటి సమస్యలకు ప్రజలు అర్జీల రూపంలో వచ్చిన విన్నతులను ఎమ్మెల్యే స్వీకరించి సంబంధిత అధికారులతో చర్చించి త్వరగా పూర్తి చేయాలని అధికారులకు ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు సూచించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ మూర్తి, అన్ని మండల కన్వీనర్లు, సింగల్ విండో అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, కౌన్సిలర్లు, అన్ని అనుబంధ సంఘాల నాయకులు, కూటమి నాయకులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా దర్బార్ నిర్వహించిన పరిటాల శ్రీరామ్

**సీసీ రోడ్లు, డ్రైనేజి కాలువలు, వీధిలైట్లు కావాలని అర్జీలు అందించిన ప్రజలు**
**అధికంగా కరెంటు సమస్యలపై ఫిర్యాదు చేసిన ప్రజలు**




ధర్మవరం రూరల్ మేజర్ న్యూస్ ధర్మవరం పట్టణం ఎర్రగుంట సర్కిల్ లో గల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ధర్మవరం నియోజకవర్గ తెదేపా ఇంచార్జ్ పరిటాల శ్రీరామ్ ప్రజా దర్బార్ నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ కార్యాలయం వద్దకు పెద్ద ఎత్తున వినతులు అందించడానికి ప్రజలు హాజరయ్యారు. ముఖ్యంగా ధర్మవరం పట్టణంలో గల 40 వార్డులలో సిసి రోడ్లు, సిసి డ్రైన్లు నిర్మించాలని వార్డు ప్రజలు పరిటాల శ్రీరామ్ కి వినతులు అందజేశారు. అదేవిధంగా పట్టణంలో చెత్త సేకరణ జరగడంలేదని చెత్త సేకరణ చేసే ఆటోలు, ట్రాక్టర్లు చెత్త కలెక్షన్ కు తిరగడం లేదని మురికి కాలువలను 15 రోజులకు ఒకసారి కూడా శు భ్రపరచడం లేదని పరిటాల శ్రీరామ్ దృష్టికి పట్టణ వార్డులలో గల ప్రజలు ఫిర్యాదు చేశారు. అదేవిధంగా పట్టణంలో లో–వోల్టేజ్ సమస్య అధికంగా ఉందని విద్యుత్ హెచ్చుతగ్గులతో పలు వార్డులలో కరెంటు గృహోపకరణాలు కాలిపోతున్నాయని పరిటాల శ్రీరామ్ దృష్టికి ప్రజలు తీసుకొచ్చారు. పట్టణంలో గల వార్డులలో ఇనుప కరెంటు స్తంభాలు అధికంగా ఉన్నాయని వర్షం వచ్చినప్పుడు ఇనుప స్తంభాలకు కరెంటు షాక్ వస్తుందని తక్షణమే ఇనుప పోల్స్ స్థానంలో సిమెంట్ పోల్స్ వేయాలని ప్రజలు పరిటాల శ్రీరామ్ కు విన్నవించారు. ధర్మవరం పట్టణంలో గల పలు వార్డులలో నివాస గృహాలపై కరెంటు వైర్లు ఉన్నాయని వాటిని సరిచేయాలని వార్డు ప్రజలు కోరారు. ప్రజా దర్బార్ కు హాజరైన ఎలక్ట్రిసిటీ ఏ.డి, ఏ.ఇ లతో మాట్లాడిన పరిటాల శ్రీరామ్ కరెంటు సమస్యలను వెంటనే పరిష్కరించాలని అధికారులను కోరారు. అన్ని సమస్యలపై అర్జీలు తీసుకున్న పరిటాల శ్రీరామ్ మాట్లాడుతూ సమస్యలన్నింటినీ అధికారుల దృష్టికి తీసుకువెళ్లడం జరుగుతుందని, వాటిని పరిష్కరించే విధంగా కృషి చేస్తామని అదేవిధంగా ఈ సమస్యల అన్నింటిని వార్డు నాయకులకు తెలియజేసి అధికారులను వెంబడి తీసుకుని వెళ్లి సమస్యలను పరిష్కరించే విధంగా ముందుకు వెళ్తామని పరిటాల శ్రీరామ్ ఫిర్యాదులు అందజేసిన ప్రజలందరికీ తెలియజేశారు. ప్రజా దర్బార్ కార్యక్రమానికి ఎలక్ట్రిసిటీ ఏడి మరియు ఏ ఈ లు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో రాళ్లపల్లి షరీఫ్ ,ఫణి కుమార్, సంద రాఘవ , నాగూర్ హుస్సేన్ పురుషోత్తం గౌడ్ చంద్రమోహన్ బాబు, తలారి వంట రమేష్, , విజయ సారధి, విజయ్ చౌదరి, చిన్నా యాదవ్,దాసరి లోకేష్, తదితరులు పాల్గొన్నారు.

## కార్యకర్తలతో బిజిబిజీగా గడిపిన ఎమ్మెల్యే



రామగిరి మేజర్ న్యూస్: రాజకీయాలతో నిత్యం బిజిబిజీగ ఉండేఎమ్మెల్యే పరిటాల సునీత శనివారం వెంకటాపురం క్యాంప్ కార్యాలయానికి వివిధ కారణాలపై విచ్చేసిన ప్రజలు, కార్యకర్తలు, నాయకులతో సమావేశమైనారు. వారి సమస్యల తెలుసుకొంటు పరిష్కారానికి చర్యలు తీసుకున్నారు.

## ఉపాధ్యాయ క్రీడా సంబరం

**క్రీడాస్ఫూర్తిని చాటిన టీచర్లు**



చెన్నె కొత్తపల్లి మేజర్ న్యూస్ ఉపాధ్యాయులలో దాగి ఉన్న క్రీడాస్ఫూర్తిని వెలికితీయడానికి, వారిలో మానసిక ఉల్లాసాన్ని పెంపొందించడానికి మండల విద్యాశాఖ ఆధ్వర్యంలో మండల స్థాయి ఉపాధ్యాయ క్రీడా పోటీలు ఘనంగా జరిగాయి.ఈ కార్యక్రమానికి మండల విద్యాశాఖాధికారి మున్వర్ భాష మరియు స్థానిక ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయురాలు ఓబులమ్మ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. క్రీడలలో ఉత్సాహంగా పాల్గొన్న ఉపాధ్యాయులుమండలంలోని ప్రభుత్వ పాఠశాలల నుంచి పెద్ద సంఖ్యలో ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులు ఈ క్రీడా పోటీలలో పాల్గొన్నారు.ఉపాధ్యాయులు వయస్సుతో సంబంధం లేకుండా పూర్తి ఉత్సాహం మరియు క్రీడాస్ఫూర్తితో పోటీ పడ్డారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి మాట్లాడుతూ, ఉపాధ్యాయులు నిత్యం విద్యార్థులకు పాఠాలు బోధించడంలో ఒత్తిడికి గురవుతుంటారని, ఇటువంటి క్రీడా పోటీలు వారిని శారీరకంగా, మానసికంగా దృఢంగా ఉంచడానికి సహాయపడతాయని తెలిపారు. ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులందరినీ అభినందిస్తూ, రాబోయే జిల్లా స్థాయి పోటీలకు సిద్ధంగా ఉండాలని కోరారు.

## అనంతపురం క్రీడాకారులకు స్వర్ణాల పంట



ధర్మవరం రూరల్ మేజర్ న్యూస్ మండల పరిధిలోనిచిగిచర్ల లో ఈనెల 29 నుండి నుండి జరుగుతున్న రాష్ట్ర స్థాయి అండర్ 14, అండర్ 19 బాల బాలికల జూడో పోటీల లో అనంత క్రీడాకారులు ఆద్యంతం అద్భుత ప్రతిభతో మరోసారి జూడో లో అనంత కు తిరుగులేదు అని కోచ్ లు తెలియజేశారు. ఇప్పటివరకు జరిగిన 27 పోటీలలో అనంతపురం క్రీడాకారులు మొత్తం. 13 బంగారు పతకాలు సాధించి తిరుగులేని విజయాలను సాధించారు.

## కాంట్రాక్టర్లకు
# బిల్లులు చెల్లించండి

**-మున్సిపల్ సమావేశంలో చైర్ పర్సన్ పోరాళు శిల్ప**



రాయదుర్గం, మేజర్ న్యూస్: గత వైఎస్సార్సీపీ ప్రభుత్వంలో పట్టణంలోని వివిధ వార్డుల్లో డ్రైనేజీ, సీసీ రోడ్లు తదితర అభివృద్ధి పనులు చేసిన కాంట్రాక్టర్లకు పెండింగులో ఉన్న బిల్లులు చెల్లించేలా చర్యలు తీసుకోవాలని మున్సిపల్ చైర్ పర్సన్ పోరాళు శిల్ప మున్సిపల్ కమీషనర్ దివాకర్ రెడ్డిని కోరారు. ఆమె అధ్యక్షతన శనివారం మున్సిపల్ సాధారణ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా అజెండాలోని 15 అంశాలను కౌన్సిల్ సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదించారు. జీరో అవర్ లో మొదటి అంశం లోని 2013 నుండి 2024 వరకు అభివృద్ధి పనులు చేసిన కాంట్రాక్టర్లు పనులు జరిగినప్పుడు టెండర్ ప్రక్రియలో చెల్లించిన, బిల్లుల చెల్లింపులో మినహాయించిన ఈఎండీ, ఎఫ్ఎస్ డీ చెల్లింపుల విషయం ప్రస్తావనకు రాగా, ఏళ్ల తరబడి పెండింగులో ఉన్న బిల్లులు చెల్లించకపోతే కాంట్రాక్టర్లు పనులు చేయడానికి ఎలా ముందుకు వస్తారని 12వ వార్డు కౌన్సిలర్ బండి అజయ్ ప్రశ్నించారు. ఇదే అంశంపై మున్సిపల్ చైర్ పర్సన్ కూడా బిల్లులు చెల్లించడానికి చర్యలు తీసుకోవాలని కోరారు. కణేకల్లు రోడ్డులో ట్రాఫిక్ తీవ్రంగా ఉందని, భంభం స్వామి లే అవుట్ కు వెళ్లే దారి గతంలో 80 అడుగులు ఉండగా ప్రస్తుతం అది కుచించుకు పోయిందని అక్కడ డ్రైనేజీ, సీసీ రోడ్డు వేసి ,ఉన్న రోడ్డు నైనా కాపాడాలని కౌన్సిలర్ బండి అజయ్ కోరారు. అలాగే అమృత్ 2.0 పనులు చేపట్టాలని, మంజూరైన నిధులు వెనక్కి మళ్లకుండా ఊరువాకిలి మరమ్మత్తులు చేపట్టాలని కోరారు. పట్టణంలో గతంలా సచివాలయ శానిటరీ సెక్రెటరీలు వీధుల్లో పర్యవేక్షణ చేయకపోవడంతో అపరిశుభ్రత నెలకొంటోందన్నారు. అలాగే పట్టణంలో కుక్కలు, పశువులు, గాడిదలు, పందుల బెడదపై ప్రతి సమావేశంలో చెబుతున్నా అధికారులు స్పందించడం లేదని పలువురు కౌన్సిలర్లు ఆరోపించారు. వీధుల్లో వీధి దీపాలు వెలుగుతున్నాయా? లేదా అనే పర్యవేక్షణ కూడా లేకపోతే ఎలా అని పలువురు ప్రశ్నించారు. 65 వేల జనాభా. 15వేలకు పైగా ఇళ్లున్న పట్టణంలో కేవలం నలుగురు మాత్రమే లైన్ మెన్లు ఉంటే ఎలా సాధ్యమవుతుందని, మరికొంతమందిని తీసుకుని సమస్యను పరిష్కరించాలని మున్సిపల్ చైర్ పర్సన్ పోరాళు శిల్ప అధికారులను ఆదేశించారు. డ్రైనేజీ వ్యవస్థ గురించి సభ్యులు అడుగగా మొత్తం పట్టణ వ్యాప్తంగా డ్రైనేజీల నిర్మాణం చేపట్టడం కోసం డీపీఆర్ తయారు చేసి , రూ.75 కోట్లకు ప్రతిపాదనలు పంపామని, నిధులు మంజూరైతే డ్రైనేజీ సమస్య తీరిపోతుందని మున్సిపల్ కమీషనర్ దివాకర్ రెడ్డి సమాధానం ఇచ్చారు. ట్రాఫిక్ సమస్యపై పోలీసులకు, స్పీడ్ బ్రేకర్ల కోసం ఆర్ అండ్ బీ అధికారుల దృష్టికి తీసుకెళతామని కమీషనర్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మెన్ శ్రీనివాస్ యాదవ్, కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులతో పాటు మున్సిపల్ డీఈ పోరాళు సురేష్, ఏఈలు, ఇతర అధికారులు హాజరయ్యారు.

## లైసెన్స్ సర్వేయర్ బెస్త రాఘవ మొదటి వర్ధంతి

**- ప్రభుత్వ ఆసుపత్రిలో అన్నదానం**
**- పాల్గొన్నమునిసిపల్ ఆర్ఐ రవి కుటుంబ సభ్యులు**





ధర్మవరం టౌన్ మేజర్ న్యూస్: మునిసిపల్ రెవిన్యూ ఇన్స్పెక్టర్ బెస్త రవి కుమారుడు బెస్త రాఘవ మొదటి వర్ధంతి సందర్భంగా ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు అన్నదానం నిర్వహించారు. బెస్త రాఘవ మున్సిపాలిటీలో లైసెన్స్ సర్వేయర్ గా పనిచేస్తూ గత ఏడాది నవంబర్ 29న గుండెపోటుతో మరణించిన సంఘ తెలిసింది. ప్రథమ వర్ధంతిని పురస్కరించుకొని రాఘవ తల్లిదండ్రులు బెస్త రవి, బెస్త సుజాత, సోదరుడు బెస్త రంజిత్ ఆధ్వర్యంలో శనివారం ప్రభుత్వ ఆసుపత్రి నందు రోగులు, పేదలకు అన్నదానం నిర్వహించారు. దాదాపు 300 మంది పేదలు ఈ అన్నదానంలో పాల్గొన్నారు. తమ కుమారుడి జ్ఞాపకార్థం వారి పేరిట ప్రతి ఏడాది వర్ధంతి రోజు అన్నదానం నిర్వహించేందుకు నిర్ణయించుకున్నట్లు బెస్త రవి పేర్కొన్నారు. ఈ వర్ధంతిలో బంధువులు, మిత్రులు, శ్రేయోభిలాషులు పాల్గొన్నారు.

## ఘనంగా పౌర
# హక్కుల దినోత్సవం

బ్రహ్మసముద్రం మేజర్ న్యూస్:– మండలంలోని బొబ్బర్లపల్లి గ్రామంలోని ఆర్డిటి స్కూల్ లో పౌర హక్కుల దినోత్సవం ఎమ్మా ర్వో సుమతి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మార్వో మాట్లాడుతూ వసతి కాలనీ లో ఏవైనా సమస్యలు ఉంటే తెలపమని అడిగినారు అలాగే పిల్లలు చదువుకోవాలని బాలికలు విద్యావంతులు కావాలని ఉద్యోగం సాధించి వారి వారి కుటుంబాలను నిలబెట్టుకోవాలని ఎమ్మార్వో ఆకాంక్షించినారు. అలాగే ఈ కార్యక్రమంలో వసతి గృహ సంక్షేమ అధికారి ఎం శ్రీనివాసులు మాట్లాడుతూ పిల్లలు చదువుకోవడానికి ప్రభుత్వం తరఫున వసతిగృహాలు తర్వాత కాలేజీ హాస్టల్స్ తర్వాత డిగ్రీ కాలేజ్ హాస్టల్స్ ఉన్నాయని ఇందులో బాలిక బాలురకు అవకాశాలు ఉంటాయని తెలిపినారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఆర్ఐ ఇతర ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు.

## యోగ కార్యక్రమంలో
# పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే

**డి. హీరేహాళ్ మేజర్ న్యూస్**



: కడప జిల్లా జమ్మలమడుగు నియోజవర్గంలోని చారిత్రక ప్రాంతమైన, గండికోట లో యోగ కార్యక్రమంలో రాయదుర్గం మాజీ ఎమ్మెల్యే, భజపా రాష్ట్ర ఉపాధ్యక్షుడు కాపు రామచంద్రారెడ్డి పాల్గొన్నారు.. యోగ ఆసనాలతో ఆరోగ్యం మెరుగు పడుతుందని, యోగా అంటే శ్వాస మీద ధ్యాస అని కాపు పేర్కొన్నారు.

## కన్నుల పండువగా పెద్దమ్మ విగ్రహ ప్రతిష్ట



బుక్కరాయసంద్రం మేజర్ న్యూస్: మండల పరిధిలోని రేకులకుంటలో గ్రామ దేవత పెద్దమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట ఘనంగా నిర్వహించారు. ఉదయం 8 గంటలకు ప్రారంభమైన గ్రామదేవత గంగ పూజ తో మొదలైన కార్యక్రమం లో గ్రామంలోని మహిళలు, యువకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. అనంతరం బొడ్రాయి ప్రతిష్ట వేద పండితుల నడుమ చేపట్టారు. గ్రామ దేవత పెద్దమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట పురస్కరించుకొని గ్రామదేవత విగ్రహాన్ని గ్రామంలో మేళతాళాలతో ఊరేగింపుగా గ్రామంలోని పురవీధుల గుండా పెద్దమ్మతల్లి ప్రతిమను ఊరేగింపు చేపట్టారు. కార్యక్రమం అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలతో పాటు, గ్రామంలోని యువత, మహిళలు పాల్గొన్నారు.

### తప్పు చేసినవారికి శిక్ష పడితే..

# మరొకరు తప్పు చేయడానికి భయపడతారు

**◆పోలీసుల పట్ల నేరస్తుల్లో భయం.. నిరపరాధుల్లో నమ్మకం కలగాలి ◆జిల్లా ఎస్పీ ఎస్. సతీష్ కుమార్**



**శ్రీ సత్యసాయి జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్ :** తప్పు చేసినవారికి శిక్ష పడితే మళ్లీ నేరాలు చేయడానికి భయపడతారని, ఆదిశగా పోలీస్ శాఖ మరింత కట్టుదిట్టంగా పనిచేయాలని జిల్లా ఎస్పీ ఎస్. సతీష్ కుమార్ అధికారులను ఆదేశించారు. శనివారం పుట్టపర్తి సాయి ఆరామంలో అన్ని సబ్ డివిజన్ల డీఎస్పీలు, సీఐలు, ఎస్ఐలు, ఇతర పోలీస్ అధికారులతో నేర సమీక్ష సమావేశం నిర్వహించి కీలక సూచనలు చేశారు. వివిధ కేసులపై విస్తృత సమీక్ష, మహిళా నేరా లు, ఫోక్సో, ఎన్డి పిఎస్, హత్యలు, చోరీ లు, ప్రాపర్టీ నేరాలు, మిస్సింగ్, గ్రేవ్ , పెండింగ్ కేసులు, ఎన్ వి డబ్ల్యు ఎస్, పిటి, యుఐ, వారెంట్స్ తదితర కేసులపై ఎస్పీ కేసువారీగా వివరాలు తెలుసుకొని సూచనలు ఇచ్చారు. చాలా కాలంగా పెండింగులో ఉన్న విచారణలను త్వరితగతిన పూర్తి చేసి కోర్టులో సాక్ష్యాలతో నేర నిరూపణ జరిగేలా చూడాలని ఆదేశించారు. నాన్ బేలబుల్ వారెంట్లు ఉన్న వ్యక్తులను వెంటనే అరెస్టు చేసి కోర్టులో ప్రవేశపెట్టాలని స్పష్టం చేశారు. డీఎస్పీలు కేసులను ప్రతిరోజూ మానిటరింగ్ చేయాలని, ప్రాధాన్యత కేసుల్లో డీఎస్పీలు 5, సీఐలు 7, ఎస్ఐలు 10 కేసులు చొప్పున పర్యవేక్షణ చేపట్టాలని ఆదేశించారు. రౌడీ షీటర్ కదలికలను పర్యవేక్షించాలని, ప్రతి ఆదివారం వారికి కౌన్సిలింగ్ నిర్వహించాలని, ఎక్కువ నేరాలకు పాల్పడే వారిపై పిడీ యాక్ట్ నమోదు చేయాలని సూచించారు. మహిళా, చిన్నారుల భద్రతపై స్పష్టమైన ఆదేశాలి చ్చారు. మహిళలు, చిన్నారులపై జరిగే నేరాలు, మిస్సింగ్ కేసులపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. సైబర్ నేరాలు, మహిళా భద్రత, మాదకద్రవ్యాల దుర్వినియోగంపై అవగాహన కార్యక్రమాలు నిర్వహణ, పేకాట ,మట్కా గంజాయిని పూర్తిగా అరికట్టే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. గ్రామ సందర్శనలు, పల్లె నిద్ర కార్యక్రమాల ద్వారా ప్రజల్లో నేరాలు, మోసాలపై చైతన్యం కల్పించాలని ఆదేశించారు. చోరీలు, గస్తీ విధుల్లో కట్టు దిట్టత, చోరీ కేసులు నమోదైన వెంటనే చేదించాలి, రాత్రి వేళల్లో గస్తీ బలప రచాలి. విజిబుల్ పోలీసింగ్ పెంచాలి ఓపెన్ డ్రింకింగ్, డ్రంక్ అండ్ డ్రైవ్‌పై కఠిన చర్యలు తీసుకోవాల న్నారు. అన్ని కేసులకు సంబంధించిన సమాచారం సీసీటీఎన్ఎస్ లో విధిగా, పూర్తిగా నమోదు చేయాలని ఎస్పీ ఆదేశించారు. "ప్రతి కేసులో పోలీసు లు నిబద్ధతతో పని చేస్తే, నేరస్తుల్లో భయం, ప్రజల్లో విశ్వాసం పెరుగుతుంది. అదే నిజమైన నేర నియంత్రణ, ప్రతి పోలీస్ అధికారి తన బాధ్యతను శ్రద్ధ గా నిర్వర్తిస్తేనే పోలీస్ శాఖ గౌరవం మరింత పెరుగుతుంది" అని ఎస్పీ సూచించారు. ఈ కార్యక్రమంలో లీగల్ అడ్వైజర్ సాయినాథ్ రెడ్డి, డీఎస్పీలు విజయ్ కుమార్, మహేష్, హేమంత్ కుమార్, నర్సింగప్ప, ఇందిర, డీసీఆర్బీ సీఐ శ్రీనివాసులు, లక్ష్మీ కాంత్ రెడ్డి, ఐటీ కోర్ ఇంచార్జ్ సుదర్శన్ రెడ్డి, ఇతర సీఐలు, ఎస్ఐలు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## నరసింహ స్వామికి ప్రత్యేక పూజలు



**రాయదుర్గం రూరల్ మేజర్ న్యూస్:** మండల పరిధిలో మల్లాపురం గ్రామ సమీపంలో వెలసిన శ్రీ లక్ష్మీనరసింహస్వామికి కార్తీక మాసం శనివారం సందర్భం

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు



**డి. హీరేహాళ్ మేజర్ న్యూస్ :** సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ కార్యక్రమాన్ని శనివారం రాయదుర్గం ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు ఆధ్వర్యంలో లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేపట్టారు.. ఈ సందర్భంగా నియోజకవర్గ వ్యాప్తంగా 30 మంది లబ్ధిదారులకు దాదాపు రూ. 20 లక్షలు మేర పంపిణీ చేసినట్లు నాయకులు పేర్కొన్నారు.. హీరేహాళ్ మండల వ్యాప్తంగా దాదాపు ఏడు మంది లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పార్టీ కన్వీనర్ కాదలూరు మోహన్ రెడ్డి, రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ నాగలి రాజు ఆధ్వర్యంలో లబ్ధిదారులకు పంపిణీ చేపట్టారు.. ఈ కార్యక్రమంలో దొడగట్ట మాజీ సర్పంచ్ రామాంజనేయులు, హెూస గుడ్డం వన్నూరు స్వామి, తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ వినియోగదారులకు విజ్ఞప్తి

**తాడిపత్రి, మేజర్ న్యూస్:** ఆదివారము 30న సెలవదినము అయినప్పటికీ, నెలాఖరు కావున విద్యుత్ శాఖకు సంబందించిన కలెక్షన్ కౌంటర్లు అన్ని యధావిధిగా పని చేస్తాయని ఏ.ఈ వీర ఆంజనేయ రెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు . కావున వినియోగదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని కరెంటు బిల్లులు చెల్లించాలని కోరారు.

# మొక్కుబడిగా మండల సర్వసభ్య సమావేశం

**- 12 గంటలకు ప్రారంభం...**

**సంక్షేమ పథకాలను వివరించిన అధికారులు**

**- సగమందికిపైగా ఎంపిటిసిల గెర్హాజరు,**

**హాజరుకాని రెవిన్యూ, విద్యుత్ శాఖల అధికారులు**



**అనంతపురము రూరల్ మేజర్‌న్యూస్ :** ప్రజా సమస్యలు, అభివృద్ధి, సంక్షేమ పథకాలపై చర్చించడానికి, పరిష్కారానికి ఎంతో మంచి వేదికైన అనంతపురము రూరల్ మండల సర్వసభ్య సమావేశం శనివారం మొక్కుబడిగా సాగింది. ఉదయం 10:30 గంటలకు ప్రారంభం కావాల్సిన సమావేశం.. ఎంపిటిసి సభ్యులు సకాలంలో హాజరుకాకపోవడంతో 12 గంటలకు ఎంపిపి గుజ్జల వరలక్ష్మి అధ్యక్షతన సమావేశం ప్రారంభించారు. ఈ సమావేశంలో జెడ్పిటిసి చంద్రకుమర్, ఎంపీడీవో పి. దివాకర్ హాజరయ్యారు. తొలుత మండల విద్య, వైద్యం, ఉద్యాన, ఐసిడిఎస్, వెలుగు, వ్యవసాయం, ఉపాధి హామీ, హౌసింగ్ శాఖల ద్వారా ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు, ప్రగతిని ఆయా శాఖల అధికారులు వివరించారు. అయితే ఎంపిటిసి సభ్యులు ఎవరూ కూడా అధికారులు చెబుతున్న పథకాలకు సంబంధించి గ్రామాల్లో తలెత్తుతున్న సమస్యలపై ప్రశ్నించలేదు..కేవలం ఒకరిద్దరు సర్పంచ్, ఎంపిటిసి సభ్యులు మాత్రమే పలు సమస్యలపై ప్రశ్నించారు. మన్నిలా సర్పంచ్ త్రీలోక్ నాథ్ నాయుడు మాట్లాడుతూ మా గ్రామంలో చెరువు భూమికి డి.పట్టాను గతంలో రెవిన్యు అధికారులు ఇచ్చారని..రద్దు చేయమని..స్పందనలో అనేక మార్లు ఇచ్చిన పట్టించుకోవడం లేదని, విద్యుత్ స్తంభాలు దెబ్బతిన్నాయని..అనేక మార్లు విద్యుత్ అధికారుల దృష్టికి తీసుకెళ్లినా. .. సమస్యలను విన్నవించిన పరిష్కరించేవారు లేరని...గత ఐదేళ్లుగా నేను సర్పంచ్‌గా సమస్యలను అధికారులు దృష్టికి తీసుకెళ్లినా. పరిష్కారించకపోతే సామన్య ప్రజలకు ఏం చేస్తారని ప్రశ్నించారు. మండల సర్వసభ్య సమావేశంలో వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు ఎంతో గొప్పగా ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరిస్తారూ.. క్షేత్రస్థాయిలో ప్రజలకు అవగాహన కల్పించడంలోనూ.. అచరణ అమలు చేయడంలోనూ వైఫల్యం, నిర్లక్ష్యం కన్పిస్తోంది. ప్రధాన శాఖలైన రెవిన్యూ ,విద్యుత్ శాఖల అధికారులు మండల సర్వసభ్య సమావేశానికి ఆహ్వానించిన ఒక్కరు రాకపోవడంపై ఎంపిడివో పి. దివాకర్ ఆయా శాఖల ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు. ఈ సమావేశంలో మండల డిప్యూటి ఎంపీడీవో వెంకటనాయుడు, వివిద శాఖల మండల అధికారులు,పంచాయతీ కార్యదర్శులు, ఎంపిటిసిలు, సర్పంచ్‌లు పాల్గొన్నారు.



## ఇటుకలపల్లిలో ఆరవ రోజు కొనసాగిన ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరం




**అనంతపురం మేజర్ న్యూస్ :** అనంతపురం రూరల్ మండలం ఇటుకలపల్లి గ్రామంలో ఎస్ ఎస్ బిఎన్ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ 1 ఆధ్వర్యంలో శనివారం ప్రత్యేక శిబిరం ఆరవ రోజు కొనసాగింది. ఈ సందర్భంగా గ్రామంలో అనంతపురం రెడ్ క్రాస్ సొసైటీ సహకారంతో రక్తదాన అవగాహన , రక్త గ్రూపుల నిర్ధారణ శిబిరం ఏర్పాటు చేసిరెడ్ క్రాస్ సొసైటీ ప్రతినిధులు గ్రామ ప్రజలు, విద్యార్థులు , వాలంటీర్లకు రక్త వర్గీకరణ పరీక్షలు నిర్వహించారు. రక్తదానం చేయాలనే ఆసక్తి ఉన్న వారి వివరాలు నమోదు చేయాలని, అదనంగా, రక్తదాతల అర్హతను నిర్ధారించేందుకు మౌలిక వైద్య పరీక్షలు కూడా నిర్వహించారు. ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు గ్రామ ప్రజలకు, రక్తదానం ప్రాముఖ్యత, అత్యవసర పరిస్థితుల్లో ప్రాణాలను రక్షించే శక్తి, రక్తదాన ఆరోగ్య ప్రయోజనాలు, భయాల నివారణ, సమాజ బాధ్యత , సేవా భావం లాంటి అంశాలపై అవగాహన కల్పించారు. గ్రామస్తులు చురుకుగా పాల్గొని కార్యక్రమానికి మంచి స్పందన ఇచ్చారు. అనంతరం క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమంలో భాగంగా, ఎన్ ఎస్ ఎస్ వాలంటీర్లు గ్రామంలోని పాఠశాల పరిసరాలు , ప్రజా ప్రదేశాలను శుభ్రం చేసి, చెత్త మరియు ప్లాస్టిక్‌ను తొలగించారు. మొక్కల పెంపకంపై అవగాహన కల్పించారు.

# ఆర్‌డిటిని సందర్శించిన గ్రామీ అవార్డు గ్రహీత రిక్కీ కేజ్

**రిక్కీ కేజ్ కు ఆతిథ్యం ఇవ్వడం ఎంతో ఆనందంగా ఉంది.. మాంచో ఫెర్రర్**



**అనంతపురం మేజర్ న్యూస్ ప్రతినిధి :** ప్రఖ్యాత భారతీయ సంగీత స్వరకర్త, పర్యావరణవేత్త, మూడుసార్లు గ్రామీ అవార్డు గ్రహీత, పద్మశ్రీ అవార్డు గ్రహీత (2025) రికీ కేజ్ హై స్కూల్ ఫర్ ఇన్క్లూజివ్ ఎడ్యుకేషన్ మరియు అనంతపురం స్పోర్ట్స్ అకాడమీ లను సందర్శించారు. కేజ్‌ను ఆర్డిటి ప్రోగ్రామ్ డైరెక్టర్ మోంచో ఫెర్రర్, ఆర్డిటి మహిళా సాధికారత డైరెక్టర్ విషా ఫెర్రర్, ఆర్డిటి స్పోర్ట్స్ డైరెక్టర్ సాయి కృష్ణ పుల్లూరు స్వాగతించారు. ఆర్ డి టి యొక్క కార్యక్రమాలు, దాని కార్యాచరణ రంగాలలో సంస్థ యొక్క పని గురించి, ముఖ్యంగా వైకల్యాలున్న పిల్లలు మరియు యువతకు విశ్వాసం, సమానత్వం, అవకాశాలను బలోపేతం చేయడంలో క్రీడ మరియు సమ్మిళిత విద్య పాత్ర గురించి చర్చించారు. ఆర్డిటి హై స్కూల్ ఫర్ ఇన్క్లూజివ్ ఎడ్యుకేషన్‌ను సందర్శించిన సందర్భంగా కేజ్ వైకల్యం ఉన్న పిల్లలతో సంభాషించారు, తరగతి గది కార్యకలాపాలను పరిశీలించారు. అందుబాటులో ఉండే సమగ్ర అభ్యాస వాతావరణాన్ని సృష్టించడానికి ఆర్డిటి చేస్తున్న ప్రయత్నాల గురించి తెలుసుకున్నారు. అనంతపురం స్పోర్ట్స్ అకాడమీలో, ఆయన యువ అథ్లెట్లతో సమావేశమయ్యారు మరియు నిర్మాణాత్మక, సమగ్ర క్రీడా కార్యక్రమాలు పిల్లలు విలువలు, స్థితిస్థాపకత, నాయకత్వాన్ని పెంపొందించడానికి ఎలా సహాయపడుతున్నాయో ప్రత్యక్షంగా చూశారు. తన సందర్శనను గుర్తుచేసుకుంటూ, కేజ్ మాట్లాడుతూ.. అనంతపురంలోని గ్రామీణాభివృద్ధి ట్రస్ట్‌ను సందర్శించడం ఒక అదృష్టం. అనంతపురం స్పోర్ట్స్ అకాడమీలోని సౌకర్యాలను చూసి తనను ఆకట్టుకున్నాయి. అక్కడ జరుగుతున్న జాతీయ స్థాయి టోర్నమెంట్‌ను చూసే అవకాశం కూడా నాకు లభించింది. ఇక్కడ జరుగుతున్న అధిక-నాణ్యత క్రీడా కార్యకలాపాలను చూడటం చాలా గొప్పది. ఉన్నత పాఠశాల ఫర్ ఇన్క్లూజివ్ ఎడ్యుకేషన్ కూడా అంతే స్ఫూర్తిదాయకంగా ఉంది. స్టెమ్ లెర్నింగ్, భాషా అభివృద్ధి లేదా వ్యక్తిగతీకరించిన సంరక్షణ ద్వారా వైకల్యం ఉన్న పిల్లలకు అందించే మద్దతు అసాధారణమైనది. క్రీడ, సమగ్ర విద్య ద్వారా ఇక్కడ జరుగుతున్న పనికి నిజంగా బలమైన మద్దతు అవసరం." ఈ సందర్శన గురించి ఆర్డిటి ప్రోగ్రామ్ డైరెక్టర్ మోంచో ఫెర్రర్ మాట్లాడుతూ.. మా క్యాంపస్‌లలో రికీ కేజ్‌కు ఆతిథ్యం ఇవ్వడం, అన్ని రంగాలలో ముఖ్యంగా సమ్మిళిత విద్య, క్రీడలలో ఆర్డిటి యొక్క పనిని అతనికి వివరించడం చాలా ఆనందంగా ఉంది. మా కార్యక్రమాలపై ఆయనకున్న ఆసక్తి మేము చేసే పనికి గొప్ప ప్రోత్సాహాన్ని ఇస్తుందని అన్నారు.

## గుట్టుచప్పుడు కాకుండా

# వైద్యుడిపై విచారణ

**విషయం బయటికి రాకుండా అత్యంత జాగ్రత్త పడిన ఉన్నతాధికారులు**
**వారి ప్రమేయంపై అనేక అనుమానాలు**



అనంతపురం, మేజర్ న్యూస్, నగరంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి అనుబంధంగా కొనసాగుతున్న సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి కి చెందిన ప్రత్యేక విభాగానికి సంబంధించిన వైద్యుడిపై శనివారం కర్నూలుకు చెందిన ప్రత్యేక వైద్య బృందం గుర్తుచేపుడు కాకుండా విచారణ నువ్వ చేపట్టింది. ఈ అంశం నగరంలో పెద్ద ఎత్తున సంచలనంగా మారింది. ఇందులో భాగంగా సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రికి సంబంధించిన సదరు వైద్యుడు కనీసం విధులలో ఉండకుండా నగరంలోని ప్రముఖ క్లినిక్ లలో డయాగ్నస్టిక్ సెంటర్లలో విధులు నిర్వహిస్తున్నారని పెద్ద ఎత్తున ఆరోపణలు వచ్చాయి. అదేవిధంగా ఆయన పలు క్లినిక్లలో కూడా భాగస్వామిగా వ్యవహరిస్తున్నాడని పూర్తిస్థాయిలో ఆధారాలతో సహా ఉన్నతాధికారులకు నివేదికలు అందించారని ఆరోపణలు పెద్ద ఎత్తున వినిపిస్తున్నాయి. దీంతో శనివారం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి అనుబంధంగా కొనసాగుతున్న సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో గుట్టుచప్పుడు కాకుండా విచారణ కొనసాగిందని ప్రత్యేక సమాచారం. ఇందులో భాగంగా సంబంధిత వైద్య సిబ్బందిని ప్రత్యేకంగా వారు విచారించారని దానితో పటుగా అక్కడ విధులు నిర్వహిస్తున్న వైద్యులను కూడా సంప్రదించినట్లుగా సమాచారం బహిర్గతమవుతోంది.

**ఉన్నతాధికారుల పాత్ర పై చర్చ**

ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి అనుబంధంగా కొనసాగుతున్న సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో విధులు నిర్వహిస్తున్న సదరు వైద్యుడు గుర్తుచప్పుడు కాకుండా జరిగిన విచారణకు సంబంధించి పూర్తి సహకారాన్ని సంబంధిత ఉన్నతాధికారులు ప్రత్యేకంగా ఆయనకు సహకరించినట్లుగా పెద్ద ఎత్తున ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇందులో వారి భాగస్వామ్యం ఉండడంతో వారు ఆయనకు పూర్తి సహకారాన్ని అందజేశారని అదే విధంగా ఆయనకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా వీరు అండదండలు ప్రదర్శించారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో దొంగలను వెంట ఏసుకొని తిరగడం.. విధులు నిర్వహించకుండా ప్రైవేట్ వాసుపత్రులలో విధులు నిర్వహించే వారికి అభయం అందించడంలో వీరు ఆరితేరారు. ఆసుపత్రి తోపాటు ప్రభుత్వం మెడికల్ కళాశాలకు సంబంధించిన వాటిని యదేచక ఎత్తుకెళ్లి అరెస్ట్ అయిన వ్యక్తి ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో పెద్ద ఎత్తున హల్చల్ చేస్తున్నాడు. అతనిని ఏకంగా కార్యాలయాలలో కూర్చొని అతనికి సపర్యాలు చేస్తుంటే ఇంతకంటే దౌర్భాగ్యం ఏముంటుంది. ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో గత కొన్ని రోజుల నుంచి వ్యవహారం పూర్తి దిగజారి పోయిందంటూ ఆరోపణలు వినిపిస్తున్నాయి.


జనం కోసమే
నేటి దినపత్రిక సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పు డైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.
ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్ : 63011 07116


## ఉత్తమ అకాడమిక్ అడ్మినిస్ట్రేటర్‌గా

# జేఎన్టీయూఏ వీసీ ఆచార్య హెచ్ సుదర్శన్ రావు..

**జాతీయ స్థాయి అవార్డు రావడం పట్ల పలువురు హర్షం..**
**ప్రత్యేక అభినందనలు తెలిపిన విద్యావేత్తలు...**

అనంతపురం విద్య మేజర్ న్యూస్ 55వ ఇండియన్ సొసైటీ ఫర్ టెక్నికల్ ఎడ్యుకేషన్ నేషనల్ యాన్యువల్ ఫ్యాకల్టీ కన్వెన్షన్, రీఇమేజినింగ్ ఎడ్యుకేషన్ 5.0 ఎమర్జింగ్ టెక్నాలజీ ఫర్ ఏ సస్టైనబుల్ ఫ్యూచర్ అనే అంశం పై మనకుల వినాయగర్ ఇంజినీరింగ్ కళాశాల, పుదుచ్చేరి వేదికగా శనివారం నిర్వహించారు. సాంకేతిక విద్య యొక్క భవిష్యత్తును రూపొందించే తాజా పోకడలు, సాంకేతిక ఆవిష్కరణలు, ఉత్తమ అభ్యాసాలపై దేశవ్యాప్త విద్యావేత్తలు, ఉపకులపతులు, పరిశోధకులు, పరిశ్రమ నిపుణులు పాల్గొన్నారు.కన్వెన్షన్ యొక్క ముఖ్యాంశం ఏమనగా, ఐ ఎస్ టి ఈ ఉత్తమ అకడమిక్ అడ్మినిస్ట్రేటర్, బెస్ట్ ఫ్యాకల్టీ రీసెర్చర్, బెస్ట్ ఫ్యాకల్టీ ఇన్నోవేటర్, బెస్ట్ ఉమెన్ టీచర్ల తో సహా వివిధ అకడమిక్ విభాగాలలో అత్యుత్తమ ప్రతిభను కనబరచిన జాతీయ స్థాయి అవార్డులను అందజేశారు. అనంతపురం జవహర్ లాల్ నెహ్రూ టెక్నలాజికల్ యూనివర్శిటీ ఉపకులపతి ఆచార్య హెచ్. సుదర్శనరావు కి 2025 సంవత్సరానికి గాను ఉత్తమ అకడమిక్ అడ్మినిస్ట్రేటర్ గా ప్రతిష్టాత్మకమైన ఐ.ఎస్.టి.ఈ జాతీయ అవార్డు లభించడం విద్యా వేత్తలకు, జేఎన్టీ యూనివర్సిటీ కి గర్వకారణమని, ఈ విశిష్ట



జాతీయ గౌరవాన్ని అందుకున్న ఉపకులపతి ఆచార్య హెచ్. సుదర్శన రావు కి రిజిస్ట్రార్ ఆచార్య కృష్ణయ్య, ఉపకులపతి ఓ ఎస్ డి, యూనివర్సిటీ డైరెక్టర్లు, ప్రిన్సిపాల్స్, వైస్ ప్రిన్సిపాల్స్, భోధన, భోధనేతర సిబ్బంది ఉపకులపతి కి హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు.

# ఏ డి సి ఏ నూతన కార్యవర్గం ఏర్పాటు..








**అధ్యక్షుడిగా శ్రీనాథ్.. కార్యదర్శిగా యుగంధర్ రెడ్డి**

**అభినందనలు తెలిపిన ప్రోగ్రాం డైరెక్టర్ మంచో ఫెరర్**

అనంతపురం మేజర్ న్యూస్ ప్రతినిధి అనంతపురం క్రికెట్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి ఈశ్వర్ తెలిపారు. శనివారం ఆర్డిటి ఆడిటోరియంలో నిర్వహించిన కార్యక్రమంలో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఏ డి సి ఏ నూతన అధ్యక్షులుగా శ్రీనాథ్, కార్యదర్శిగా యుగంధర్ రెడ్డి, సంయుక్త కార్యదర్శిగా సర్దార్, కోశాధికారిగా మురళీకృష్ణ, కౌన్సిలర్ గా అన్సర్ ఖాన్ లను ఎన్నుకున్నారు. నూతనంగా ఎన్నికైన కార్యవర్గాని కి ఆర్డిటి ప్రోగ్రాం డైరెక్టర్ మంచో ఫెర్రర్ శుభాభినందనలు తెలిపారు. నూతన కమిటీ క్రికెట్ అభివృద్ధికి విశేష కృషి చేయాలని సూచించారు. అనంతపురం స్పోర్ట్స్ విలేజ్ లో క్రికెట్ విశేష సదుపాయాలు కల్పించడం జరిగిందన్నారు. నూతన అధ్యక్షులు శ్రీనాథ్ మాట్లాడుతూ... అనంత క్రికెట్ అభివృద్ధికి అందరి సహాయ సహకారాలతో కృషి చేస్తానన్నారు. నూతన కార్యదర్శి యోగి మాట్లాడుతూ.. అప్ కమింగ్ ప్లేయర్లకు మరింత ప్రోత్సాహాన్ని అందించి, జిల్లా రాష్ట్రస్థాయిలో రాణించే విధంగా ప్రణాళిక బద్ధంగా కృషి చేస్తామన్నారు. సీనియర్ల సలహాలు తీసుకొని జిల్లా క్రికెట్ అభివృద్ధికి పాటుపడతామని కార్యదర్శి యోగి అన్నారు.

## డ్రగ్స్ రహిత జిల్లా కొరకు కృషి చేద్దాం

**జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్..ఎస్పీ సతీష్ కుమార్..**



**పుట్టపర్తి. మేజర్ న్యూస్:** -డ్రగ్స్ రహిత జిల్లా కొరకు పాటు పడి యువతను కాపాడుకునేలా అందరూ బాధ్యతాయుతంగా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్, జిల్లా ఎస్పి సతీష్ కుమార్ సంబంధిత అధికారులను ఆదేశించారు.

శనివారం కలెక్టర్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ ఆధ్వర్యంలో ఈగిల్ అండ్ ఎన్కార్డ్ మీటింగ్ సమావేశాన్ని జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్ అధ్యక్షతన నిర్వహించారు.సమావేశంలో జిల్లాలో గంజాయి, మత్తుపదార్థాల నివారణకు తీసుకోవాల్సిన పటిష్టమైన చర్యలపై సమగ్రంగా చర్చించారు. ఈ సందర్భంగా జిల్లాల్లో చేపట్టిన చర్యలను పిపిటి ద్వారా ఎస్పీ సమావేశంలో వివరించారు. జిల్లాలో మాదకద్రవ్యాలను నియంత్రించడానికి అనేక కార్యక్రమాల ద్వారా ప్రజలలో అవగాహన కల్పిస్తున్నామని కలెక్టర్ పేర్కొన్నారు. ప్రతి పాఠశాలలో ఈగల్ క్లబ్స్ ఏర్పాటు చేయడం జరుగుతోందన్నారు. చెడు వ్యసనాలకు, చెడు స్నేహాలకు యువత దూరంగా ఉండాలని సూచించారు. పాఠశాలలు, కళాశాలలో ఉపాధ్యాయులు డ్రగ్స్ వ్యతిరేకంగా సూచనలు, వీడియోలు ప్రదర్శించాలన్నారు. నషా ముక్త్ భారత్ అభియాన్ లో భాగంగా నిర్వహిస్తున్న వివిధ కార్యక్రమాల్లో యువత పెద్ద ఎత్తున పాల్గొనాలన్నారు.

జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ మాట్లాడుతూ 2025 లో 12 కేసులలో 32 కేజీల గంజాయి సీజ్ చేసి 52 మందిని అరెస్ట్ చేశామని, 7 వాహనాలు కూడా సీజ్ చేయడం జరిగిందన్నారు. మాదకద్రవ్యాలకు అలవాటుపడిన యువత వివిధ రకాల నేరాలకు పాల్పడే అవకాశం ఉంటుందన్నారు. గతంలో కూడా మాదకద్రవ్యాలకు వ్యతిరేకంగా "డ్రగ్స్ వద్దు బ్రో" అనే నినాదాన్ని కూడా పెద్ద ఎత్తున ప్రచారం చేయడం జరిగిందన్నారు. డ్రగ్స్ ఎవరైనా తీసుకుంటున్నారని తెలిస్తే 1972 టోల్ ఫ్రీ నెంబరు ఫోన్ చేయాలన్నారు. మాదక ద్రవ్యాల వ్యసనపరులకు ప్రభుత్వ ఆసుపత్రిలో రీహాబిలిటేషన్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. మాదకద్రవ్యాలకు సంబంధించిన చట్టాలు చాలా కఠినతరంగా ఉంటాయని, డ్రగ్స్ బారిన పడకుండా చైతన్యం కలిగి ఉండాలని ఎస్పీ పేర్కొన్నారు.ఈ సమావేశంలో పోలీసు అధికారులు ఇందిర, లక్ష్మీకాంతరెడ్డి, డీఈవో కిష్టప్ప, డిఐఓ సయ్యద్ ఓలా, డిఆర్డిఏ పిడి నర్సయ్య, వైద్యశాఖ వీర కుమార్ రెడ్డి, డిపిఓ సమత, జిఎస్డబ్ల్యూఎస్ అధికారి సుధాకర్ రెడ్డి పాల్గొన్నారు.

# ప్రపంచ ఎయిడ్స్ దినం ర్యాలీని విజయవంతం చేయండి

**డా ఈ బి దేవి,డి యం ఎచ్ ఓ**




అనంతపురం, మేజర్ న్యూస్, డిసెంబర్ 1న ప్రపంచ ఎయిడ్స్ దినం సందర్భంగా నిర్వహించబోయే కార్యక్రమాలకు సంబంధించి పాత్రికేయ సమావేశం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కార్యాలయంలో జరిగింది. ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఈ బి దేవి మాట్లాడుతూ ప్రపంచ ఎయిడ్స్ దినం సందర్భంగా గత సంవత్సరం నిర్వహించిన అవగాహనా కార్యక్రమాల గురించి వివరించారు. జిల్లాలో హెచ్ఐవి వ్యాధి తగ్గుముఖం పడుతోందని భవిష్యత్తులో హెచ్ఐవి రహిత జిల్లాగా అనంతపురం జిల్లాను నిలిపేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. అందుకొరకు జిల్లాలో ఉన్న హెచ్ఐవి ఎయిడ్స్ కార్యక్రమ సిబ్బందితోపాటు వైద్య ఆరోగ్యశాఖ అధికారులు ఉద్యోగులు అనేక రకాల ప్రచార కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వీటితోపాటు జిల్లా వ్యాప్తంగా ఉన్న ఐసీటీసీ కేంద్రాలలో ఉచితంగా హెచ్ఐవి పరీక్షలు నిర్వహించడంతోపాటు, హెచ్ఐవి ఉందని నిర్ధారణమైన వారికి ఏ ఆర్ టి కేంద్రాల ద్వారా ఉచితంగా చికిత్స అందజేస్తున్నట్లు తెలిపారు. జిల్లా లెప్రసీ ఎయిడ్స్ మరియు క్షయ నియంత్రణ అధికారి డాక్టర్ జయలక్ష్మి మాట్లాడుతూ ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా డిసెంబర్ 1 నాడు అనంతపురం నగరంలోని ఆర్ట్స్ కాలేజ్ వద్ద నుండి అవగాహన ర్యాలీని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ అవగాహన ర్యాలీ క్లాక్ టవర్ సుభాష్ రోడ్ మీదుగా సాగి సప్తగిరి సర్కిల్ వద్ద మానవహారం ఏర్పాటు చేసి ప్రతిజ్ఞ చేయటంతో ముగుస్తుందని తెలిపారు. అనంతరం వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలోని సమావేశ మందిరంలో హెచ్ఐవి నియంత్రణలో సమర్థవంతంగా పనిచేసిన ఉద్యోగులకు, సహకరించిన ఇతర అధికారులు, వ్యక్తులకు ప్రశంసా పత్రాలు ప్రధానం చేయటం జరుగుతుందని తెలిపారు. అలాగే అదే రోజు సాయంత్రం 6 గంటలకు క్యాండిల్ లైట్ విజిల్ కార్యక్రమం నిర్వహించి అనంతరం హెచ్ఐవి తో జీవిస్తున్న వారితో జిల్లా అధికారులు సహపంక్తి భోజన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. హెచ్ఐవి తో జీవిస్తున్న వారి పట్ల వివక్షను రూపుమాపేందుకు ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అలాగే జిల్లా ఎయిడ్స్ నియంత్రణ విభాగానికి రాష్ట్ర స్థాయిలో ఉత్తమ విభాగంగా ఎంపికయిందని, వైరల్ లోడ్ లాబొరేటరీ, స్టేట్ రిఫరెన్స్ లాబొరేటరీ లింక్ వర్కర్ స్కీం కూడా రాష్ట్ర స్థాయి అవార్డుకు ఎంపికయ్యాయని తెలిపారు. వీరికి డిసెంబరు 1 వ తారీఖున విజయవాడ లోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో జరిగే రాష్ట్రస్థాయి కార్యక్రమంలో ఈ అవార్డులు అందజేయనున్నట్లు తెలిపారుఈ కార్యక్రమంలో ఎయిడ్స్ విభాగం ప్రోగ్రాం మేనేజర్ వెంకటరతనం, రమణ, డెమో నాగరాజు, ఎచ్ ఈ ఈ ఓ త్యగరాజు , డిప్యూటీ ఎచ్ ఈ ఓ గంగాధర్ ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# ఆత్మవిశ్వాసం ముందు అంగవైకల్యం అడ్డు కాదు..

**ప్రధానోపాధ్యాయులు అరవింద్**



రామగిరి మేజర్ న్యూస్: ఆత్మవిశ్వాసం ముందు అంగవైకల్యం అడ్డు కాదు.. ప్రధానోపాధ్యాయులు అరవింద్ తెలిపారు.శనివారం శ్రీ సత్య సాయి జిల్లా సమగ్ర శిక్ష, పారా స్పోర్ట్స్ అసోసియేషన్ వారు సంయుక్తంగా ప్రత్యేక అవసరాలు కలిగిన( దివ్యాంగ) విద్యార్థుల కోసం కొత్తచెరువు నందు జిల్లా స్థాయిలో నిర్వహించిన ఆటల పోటీల కార్యక్రమంలో రామగిరి మండలం , పేరూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరచి అండర్ 17- 400 మీటర్లు,1500 మీటర్లు బాలికల విభాగం పరుగు పందెం పోటీలో స్థానిక పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న బి అక్షయ మొదటి స్థానం సాధించడం జరిగినది.అలాగే అండర్ 17 షాట్ పుట్ బాలికల విభాగం నందు బి అక్షయ తృతీయ స్థానం నందు నిలవడం జరిగినది. అలాగే అండర్ 17 బాలుర విభాగం 100 మీటర్స్ పరుగు పందెం నందు 9వ తరగతి చదువుతున్న పి నిఖిల్ మొదటి స్థానంలో నిలవడం జరిగినది. జిల్లా స్థాయిలో పథకాలు సాధించిన విద్యార్థిని విద్యార్థులను శనివారం పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి అరవింద్ ప్రత్యేకంగా అభినందించడం జరిగినది. దివ్యాంగ విద్యార్థులను అందరితో సమానంగా ఎదగాలనే ఉద్దేశంతో ప్రభుత్వం వారు ఈ విధంగా ఆటల పోటీలను నిర్వహించి వారిని అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలని చేస్తున్న ఈ ప్రయత్నాన్ని అందరు విద్యార్థులు సద్వినియోగం చేసుకొని మరింత గా రాణించి పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని తెలియజేశారు. జిల్లాస్థాయిలో గెలుపొందిన విద్యార్థులు జోనల్ స్థాయిలో జరిగేటువంటి ఆటలు పోటీలలో మన జిల్లా తరఫున పాల్గొనాల్సి ఉంటుందని అక్కడ కూడా చక్కగా ఆడి గెలుపొందాలని తెలియజేశారు. ఈ విధంగా విద్యార్థులను ప్రోత్సహిస్తూ మన పాఠశాలలో దివ్యాంగ విద్యార్థుల కొరకు మరింత కృషి చేస్తున్న రవికుమార్ ను ప్రత్యేకంగా అభినందించారు.అలాగే జోనల్ స్థాయిలో కూడా గెలుపొందెల కృషి చేయాలని తెలియజేశారు. ఈ సందర్భంగా విద్యార్థులకు సర్టిఫికెట్లను ప్రధానం చేశారు వాటితోపాటు చిరు జ్ఞాపికను అందజేశారు. ఈ కార్యక్రమం నందు ఫిజికల్ డైరెక్టర్లు జి వారధి, పి నరేష్ లు పాల్గొన్నారు.

# మడకశిరను రెవెన్యూ డివిజన్ ఏర్పాటుకు జీవో విడుదల పట్ల హర్షం.

**- నియోజకవర్గ జనసైనికుడు, చిరు పవన్ అభిమానుల సంఘం అధ్యక్షులు వెంకటేష్ గుప్తా.**



మడకశిర మేజర్ న్యూస్: మడకశిరను రెవెన్యూ డివిజన్ కార్యాలయం ఏర్పాటుకు కూటమి ప్రభుత్వం జీవో విడుదల చేయడం పట్ల నియోజకవర్గ చిరు పవన్ అభిమానుల సంఘం అధ్యక్షులు జనసైనికులు వెంకటేష్ గుప్తా హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎన్నో దశాబ్దాల కలను కూటమి ప్రభుత్వం సాకారం చేసిందన్నారు. పెనుగొండ రెవెన్యూ డివిజన్ కార్యాలయానికి నియోజకవర్గ మండలాలు సుదూరంగా ఉండడంతో రెవెన్యూ సమస్యలపై ప్రజలు వెళ్లలేక ఇబ్బంది పడుతున్నారని తెలుగుదేశం పార్టీ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు పలుమార్లు చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లారని ఈ విషయంపై చంద్రబాబు నాయుడు సానుకూలంగాస్పందిస్తూ అధికారంలోకి వచ్చిన వెంటనే మడకశిరలో ఆర్డీవో కార్యాలయం ఏర్పాటు చేస్తామని హామీ ఇవ్వడం జరిగిందని అందులో భాగంగా కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మూడు నెలల్లోనే చంద్రబాబు నాయుడు గుండుమల గ్రామానికి వచ్చినప్పుడు ఎమ్మెల్యే, టీటీడీ పాలక మండలి సభ్యులు ఎమ్మెస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి రెవెన్యూ డివిజన్ కార్యాలయం ఏర్పాటు విషయం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకుని వెళ్లడంతో ఆయన సానుకూలంగా స్పందించి మడకశిర ప్రాంతానికి ఆర్డిఓ కార్యాలయం అవసరమని గుర్తించి ఖచ్చితంగా మంజూరు చేస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు హామీ ఇచ్చారన్నారు. ఈ సందర్భంగా గురువారం మడకశిర ఆర్డీవో కార్యాలయం ఏర్పాటు కోసం ప్రభుత్వం జీవో విడుదల చేసిన సందర్భంగా మడకశిర ప్రాంత ప్రజలు ఎన్నో దశాబ్దాల నుండి ఉన్న నెరవేరని కల సాకారం అయిందన్నారు. సహకరించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు అదేవిధంగా విద్య శాఖ మంత్రి నారా లోకేష్ కు, ఎమ్మెల్యే, టీటీడీ పాలక మండలి సభ్యులు ఎమ్మెస్ రాజుకు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి కి ఈ సందర్భంగా వెంకటేష్ గుప్తా ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# అనారోగ్యంతో విద్యుత్ సబ్‌స్టేషన్ ఆపరేటర్ మృతి

**మృతుని కుటుంబానికి సానుభూతి తెలిపిన విద్యుత్ శాఖ సిబ్బంది**



రామగిరి మేజర్ న్యూస్ రామగిరి మండల కేంద్రంలో విద్యుత్ సబ్స్టేషన్లో ఆపరేటర్ గా పనిచేస్తున్న రామగిరి కి చెందిన రఫీ శుక్రవారం అనారోగ్య కారణంతో మృతి చెందారు. ఈ సంగతి తెలుసుకున్న విద్యుత్ శాఖ సిబ్బంది శనివారం మృతుని కుటుంబాన్ని కలిసి చిత్రపటానికి నివాళులర్పించి కుటుంబానికి తమ సామనుభూతిని తెలియజేశారు. ఈ సందర్భంగా విద్యుత్ శాఖ సిబ్బంది రఫీ సేవలను గుర్తు చేసుకుంటూ కంటతడి పెట్టుకున్నారు. మృతుడికి భార్య, ఒక కూతురు, కుమారుడు ఉన్నారు. వారి కుటుంబానికి విద్యుత్ శాఖ సిబ్బంది అండగా ఉంటామని భరోసా కల్పించారు. విద్యుత్ అధికారి వెంకటేష్ నాయక్ లైన్మెన్లు ముప్పాల రమేష్ సంజీవరెడ్డి పేరూరు గోపాలకృష్ణ సబ్స్టేషన్ ఆపరేటర్స్ సిబ్బంది నివాళులర్పించారు

# ఎమ్మార్పీఎస్ నూతన ఎమ్మార్పీఎస్ కమిటీలను నిర్మాణాన్ని విజయవంతం చేయండి



కళ్యాణదుర్గం టౌన్ మేజర్ న్యూస్:- మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు మన అనంతపురం జిల్లా ఇన్చార్జి ముమ్మిడివరం చిన్న సుబ్బారావు మాదిగ సూచన మేరకు శనివారం నియోజకవర్గఎమ్మార్పీఎస్ మావేశం జరిగింది. ఈ సమావేశానికి సభా అధ్యక్షతగా ఎమ్మార్పీఎస్ కళ్యాణదుర్గం నియోజకవర్గ కన్వీనర్ వెంకటేష్ మాదిగనిర్వహించారు.ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా జిల్లా అధ్యక్షులు హరిగోపాల్ మాదిగహాజరయ్యారు. ఈ కార్యక్రమం లో వారు మాట్లాడుతూ అనంతపురం జిల్లాలో 32 మండలాలు గాను సుడిగాలి పర్యటన చేసి దాదాపుగా 23 మండలాలు కమిటీలు నిర్మాణం పూర్తి చేయడం జరిగింది. ఇక మిగిలిన మండలాలు పూర్తయినటువంటి మండలాల్లో పెండింగ్లో ఉన్న గ్రామ కమిటీలు జండా దిమ్మెలు జనవరి లోపు నిర్మాణం చేసి భవిష్యత్తులో మందకృష్ణ మాదిగ ,నవ సమాజ నిర్మాణానికి పోరాటం చేస్తున్న సందర్భంగా నూతన ఎమ్మార్పీఎస్ నాయకులను చైతన్యం చేస్తూ స్థానికంగా ఉన్న అనేక దళితుల సమస్యలను పరిష్కరించే దిశగా పోరాటాలకు సిద్ధం చేయడానికి సన్నిద్ధం కావాలని పిలుపునివ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు .. ఎంఎస్పి బొచ్చుపల్లి మారప్పమాదిగ .. ఎంఎస్పి నియోజకవర్గ కన్వీనర్ మందలపల్లి రాయుడుఎంఎస్పి మాదిగ.. ఎంఎస్పి అధికార ప్రతినిధి అనుపల్లి రామన్న మాదిగ.. సీనియర్ నాయకులు మైలార్ మాదిగ... ఎమ్మార్పీఎస్ ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకుడు ఒంటిమిట్ట గోవిందప్ప... ఎమ్మార్పీఎస్ తాలూకా ప్రధాన కార్యదర్శి చిన్నంపల్లి శ్రీకాంత్ తాలూక ప్రచార కార్యదర్శి శ్యామ్ శెట్టూరు మండల అధ్యక్షుడు వెంకటేష్ మాదిగ.. లక్ష్మణ్ పల్లి వెంకటేశులు.. అభిషేక్... తదితరులు పాల్గొన్నారు.

# మాజీ సర్పంచ్ కుటుంబానికి పరామర్శ

**-యువ నాయకుడు ధర్మతేజ**



**సెట్టూరు మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని ములకలేడు గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్, మాజీ ఎంపిటిసి మాల బాబు అనారోగ్యంతో ఇటీవల మరణించారు. విషయం ఎమ్మెల్యే సురేంద్రబాబు, ఆదేశాల మేరకు, టిడిపి యువ నాయకుడు ధర్మతేజ మాల బాబు స్వగ్రామం ములకలేడు గ్రామానికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, తెలుగుదేశం పార్టీ, నేను మీ కుటుంబానికి అండగా ఉంటానని భరోసాన్ని కల్పించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అగళి ఎస్సీ కాలనీలో పౌరహక్కులపై సమావేశం



అగళి మేజర్ న్యూస్: మండల కేంద్రమైన అగళి ఎస్సీ కాలనీలో శనివారం తాసిల్దార్ సుబ్బారావు ఆధ్వర్యంలో పౌర హక్కుల పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ సుబ్బారావు మాట్లాడుతూ గ్రామంలో ఎవరైనా హొటళ్ళ లో రెండు గ్లాసుల పద్ధతిని, మంగలి షాప్ లలో క్షవరము కటింగ్ చేయక పోవడం, మాదిగలకు దేవాలయాల్లో ప్రవేశాలు కల్పించకపోవడం మాదిగలను కులం పేరుతో దూషించిన అవమానించిన వేధింపులకు పాల్పడిన, కుల వివక్షత చూపిన అట్టి వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. మనుషులంతా ఒక్కటేనని, ప్రజలందరూ సోదర భావంతో మెలగాలని, చట్టాలపై ప్రజలందరూ అవగాహన పెంచుకోవాలని తహసిల్దార్ సుబ్బారావు వివరించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ సుబ్బారావు ఆర్ఐ చంద్రశేఖర్ జెడ్పిటిసి ఉమేష్ సర్పంచ్ లక్ష్మమ్మ ఏఎస్ఐ శ్రీరాములు పోలీస్ సిబ్బంది వీఆర్వో దొడ్డే గౌడ, పంచాయతీ సెక్రెటరీ రంగనాథ్, ఎస్సీ కాలనీ ప్రజలు పాల్గొన్నారు.

# మెడికల్ కాలేజ్‌ల ప్రైవేటీకరణను ఉపసంహరించుకోవాలి




**కదిరి అర్బన్, మేజర్ న్యూస్ :** రాష్ట్ర కూటమి ప్రభుత్వం మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణ చేపడుతోందని ఈ ప్రక్రియను వెంటనే విరమించుకోవాలని పిఎస్ ఎఫ్ ఐ, ఎన్ ఎస్ యు ఐ నాయకులు డిమాండ్ చేశారు. శనివారం పట్టణంలోని ఆర్ అండ్ బి బంగ్లా నుంచి తహసీల్దార్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించి వరకు ర్యాలీ, నిరసన వ్యక్తం చేయడంతో పాటు ఇంచార్జ్ తాసిల్దార్ రవి కి వినతి పత్రం వినతి పత్రం అందజేశారు.నాయకులు అరుణ్ కుమార్, ఉపేంద్ర మాట్లాడుతూ రాష్ట్రం లోని మెడికల్ విద్యార్థులకు విద్య అందని ద్రాక్ష పండులా తయారు చేస్తుందన్నారు. కూటమి ప్రభుత్వం టాలెంట్ ఉండి డబ్బు లేనటువంటి నిరుపేద విద్యార్థుల పరిస్థితి ఎలా రాష్ట్రంలో ఎంతమంది తెలివైన విద్యార్థులు ఉన్నారు. మెడికల్ కాలేజీ ప్రైవేటీకరణ చేస్తే ఆ విద్యార్థులందరూ కూడా నష్టపోతారు. కనుక కూటమి ప్రభు త్వం తక్షణం మెడికల్ కాలేజ్ ల ప్రైవేటీకరణను ఉపసంహరించుకోవాలి విద్యార్థుల జీవితాలను కాపాడాలి శ్రీ సత్య సాయి జిల్లా లో ఒక కొత్త యూనివర్సిటీ ని ఏర్పాటు చేయాలి జిల్లా వ్యాప్తంగా ఉన్నటువంటి బీసీ, ఎస్సీ హాస్ట ల్లకు సొంత భావనా లు ఏర్పాటు చేయాలని, కదిరి పట్టణంలో మహిళా ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి నాయకులు ప్రశాంత్, ఈశ్వర్, బబ్లు, బాలు, విష్ణు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## దిగువపల్లి లో రైతన్న మీకోసం



**ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని దిగువపల్లి గ్రామంలో శనివారం టిడిపి రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి అంజనప్ప ఆధ్వర్యంలో ప్రభుత్వం చేపట్టిన రైతన్న మీకోసం కార్యక్రమం నిర్వహించారు. మండల వ్యవసాయ అధికారి ఇలియాజ్ అహ్మద్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రైతుల కోసం ప్రత్యేకంగా రైతన్న మీకోసం కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడంతో రైతులు రాబోవు ఐదు సంవత్సరాల్లో ప్రభుత్వం ద్వారా అభివృద్ధి చెందాలని ఆయన లక్ష్యమని చెప్పారు. ఈ కార్యక్రమంలో అధికారులు,తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు రైతులు పాల్గొన్నారు.

# అట్టహాసంగా విభిన్న ప్రతిభావంతుల క్రీడల పోటీలు

**-ప్రారంభించిన రాష్ట్ర విభిన్న ప్రతిభావంతుల కార్పొరేషన్ చైర్మన్ గుడిపూడి నారాయణస్వామి, జిల్లా కలెక్టర్ ఓ. ఆనంద్**



అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ : డిసెంబర్ 3న అంతర్జాతీయ విభిన్న ప్రతిభావంతుల దినోత్సవంను పురస్కరించుకొని రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా విభిన్న ప్రతిభావంతులు , వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో శనివారం నగరంలోని పోలీస్ ట్రైనింగ్ కాలేజ్ విభిన్న ప్రతిభావంతుల ఆటల పోటీలు అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. ఈ పోటీలను ఆంధ్రప్రదేశ్ విభిన్న ప్రతిభా వంతుల కార్పొరేషన్ చైర్మన్ గడుపుటి నారాయణ స్వామి, జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ లు జెండా ఊపి ప్రారంభించారు.ఈ సందర్భంగా విభిన్న ప్రతిభా వంతుల కార్పొరేషన్ చైర్మన్ గడుపుటి నారాయణ స్వామి మాట్లాడుతూ విభిన్న ప్రతిభావంతులు ఎందులోనూ తీసిపోరని, వాళ్ళల్లో ఆత్మస్థైర్యం పెంపొందించడానికి ఆటల పోటీలను నిర్వహిస్తున్నామని, వారికి విభిన్న ప్రతిభా వంతుల కార్పొరేషన్ ద్వారా అన్ని సహాయ పరికరాలు తప్పక అందిస్తామని తెలిపారు. జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ మాట్లాడుతూ విభిన్న ప్రతిభావంతుల ఆటల పోటీలకు రావడం ఎంతో సంతోషకరముగా ఉందని, ప్రభుత్వం ద్వారా వచ్చే అన్ని పథకాలలో వారికి రావాల్సిన రిజర్వేషన్ తప్పక పాటించాలని సూచించారు. అన్ని ప్రభుత్వ కార్యాలయాలలో విభిన్న ప్రతిభావంతులకు అనుకూలంగా రాంప్స్, మరియు లిఫ్ట్ ప్రతిపాదనలు ప్రభుత్వానికి పంపామని తెలిపారు. ప్రతి ఒక్కరు యుడిఐడి కార్డును తప్పక పొందాలని కోరారు. ఏడి జి అర్చన మాట్లాడుతూ విభిన్న ప్రతిభావంతుల్లో దాగి ఉన్న అసాధారణ ప్రతిభను వెలికి తీయడానికి ఇటువంటి క్రీడా పోటీలు ఎంతో ఉపకరిస్తాయని తెలిపారు. ఇందులో రన్నింగ్ 100 మీటర్స్, షాట్ ఫుట్, డిస్కస్ త్రు, లాంగ్ జంప్, సాఫ్ట్ బాల్ ఆటలు నిర్వహించగా, విభిన్న ప్రతిభావంతులు సుమారు 500 మంది క్రీడల్లో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో బిసి సంక్షేమ శాఖ డిడి కుష్బూ కొఠారి, ఐసిడిఎస్ పిడి అరుణకుమారి, డిఎస్డీఓ మంజుల, విభిన్న ప్రతిభా వంతుల సంక్షేమ శాఖ సిబ్బంది మరియు వివిధ సంఘాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రత్యేక పూజలు



**నల్లచెరువు, మేజర్ న్యూస్ :** ప్రసిద్ధ పుణ్యక్షేత్రం శ్రీ పాలపాటి దీన్ని ఆంజనేయస్వామి ఆలయంలో శనివారం సందర్భంగా ఉదయం నుంచి ఆలయ శు ద్ధి, అభిషేకాలు అర్చనలు, ప్రత్యేక పూజలు తో పాటు దూప దీప నైవేద్యం సమర్పించారు. విచ్చేసిన భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. పలు ప్రాంతాల నుండి భక్తాదులు విచ్చేసి స్వామివారి కృపలో పాత్రులయ్యారు. కార్తీక మాస శనివారం సందర్భంగా ఆలయాలు కిటకిటలాడాయి. శ్రీరామ నామ స్మరణతో భక్తాదులు ఆధ్యాత్మికతలో ఆసీనులయ్యారు.

## ప్రజలు తమ హక్కులను తెలుసుకోవాలి.... తహసిల్దార్ సౌజన్య లక్ష్మి




**లేపాక్షి మేజర్ న్యూస్:** మండల పరిధిలోగల సిరివరం ఎస్సీ కాలనీ నందు పౌర హక్కుల సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా తహసిల్దార్ సౌజన్య లక్ష్మి మాట్లాడుతూ ప్రజలు తమ హక్కులను తెలుసుకోవాలని ప్రభుత్వం ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు, 1964 సంవత్సరం ప్రకారం సామాజికంగా ఎస్సీ, ఎస్టీలు వెనకబడిన వర్గాల వారు అభివృద్ధి కోసం ప్రభుత్వం ఈ కార్యక్రమం నిర్వహించి అవగాహన కల్పిస్తుందన్నారు , ప్రజలు తమ తమ హక్కులను తెలుసు కొంటె సామాజికంగా ఎదుగుతారని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో నరసింహమూర్తి, ఆర్ఐ ప్రమీల, పంచాయతీ కార్యదర్శి సాయి ప్రసాద్, వీఆర్వో సురేష్, మహిళా పోలీసులు, గ్రామ సర్పంచి నేత్రావతి తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని ఎన్ఎస్ఎస్ యూనిట్ 1 అధికారి. బాబా ఫక్రుద్దీన్, అధ్యాపకులు డాక్టర్ కె.పీ. వెంకటేశ్వరరావు పర్యవేక్షించారు. గ్రామ అభివృద్ధికి ఎంతో ఉపయోగకరంగా ఉందని తెలిపారు.

### సాగును లాభసాటిగా

## మార్చేందుకు' రైతన్న మీకోసం



తాడిపత్రి, మేజర్ న్యూస్:సాగును లాభసాటిగా మార్చేందుకు' లిరైతన్న మీకోసంలి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు మండల వ్యవసాయ అధికారి ఆంజనేయులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా తాడిపత్రి మండల పరిధిలోని చుక్కలూరు గ్రామంలో రైతు సేవా కేంద్రము నందు శనివారం రైతన్న మీ కోసం కార్యక్రమా%శీ% నిర్వహించారు. మండల వ్యవసాయ అధికారి ఆంజనేయులు మాట్లాడుతూ రాబోయే ఐదు సంవత్సరాలలో వ్యవసాయం ను ఎలా లాభసాటిగా మార్చాలో వాటి పద్ధతులు రైతులతో చర్చించడం జరిగింది. అలాగే రైతుల సమస్యలను అడిగి తెలుసుకోవడం జరిగింది. అలాగే ప్రతి రైతుకు రైతు ఐడి ఉండగలనని అది లేని ఎడల మునుముందు స్కీములు వర్తించవని తెలియజేయడం జరిగింది అలాగే పంటల పెరుగుదల, వ్యాధులు, పురుగుల సమస్యలు మరియు రైతులకు అందుతున్న వ్యవసాయ సేవలు పరిశీలిస్తూ రైతులతో నేరుగా మాట్లాడారు. పంటల స్థితి, ఎరువుల సరఫరా, కనిష్ట మద్దతు ధర, రైతు భీమా వంటి అంశాలపై చర్చించారు. అన్నదాత సుఖీభవ లో ఏమైనా సమస్యలు ఉన్నట్లయితే రైతు భరోసాధికారి మరియు మండల వ్యవసాయ అధికారి సంప్రదించాలని సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల నుంచి రైతులు మరియు చుక్కలూరు ఎం.పి.ఈ. ఓ శైలజ పాల్గొన్నారు

### ఏపీ రైతు సంఘం

# జిల్లా నూతన కమిటీ ఎన్నిక




**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** ఈనెల 27 28 తేదీలలో గార్లదిన్నె మండలంలో జరిగినఏపీ రైతు సంఘం జిల్లా 13వ మహాసభలో జిల్లా నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. రైతు సంఘం జిల్లా నూతన అధ్యక్ష, కార్యదర్శులుగాబిహెచ్ రాయుడు, ఆర్ చంద్రశేఖర్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులుగా తరిమెల నాగరాజు, వి శివారెడ్డి ఎన్ మధుసూదన్,జి విరుపాక్షి, జి రాజారాంరెడ్డి ,జిల్లా సహాయ కార్యదర్శులుగా డి దస్తగిరి ,జి శిరీషా, సి చెన్నారెడ్డి,ఆర్ కుళ్లాయప్పను 34 మందితో ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్ష కార్యదర్శులు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ మహాసభలలో జిల్లాలో రైతాంగం ఎదుర్కొంటున్న సమస్యలపై పోరాటాలు ఉధృతం చేయాలని, జిల్లాలో రైతాంగం ఎదుర్కొంటున్న మద్దతు ధరలు సాగునీరు ఉద్యాన పంటలు సమస్యలపై సమావేశంలో తీర్మానాలు చేయడం జరిగిందనీ తెలిపారు. ప్రభుత్వం అన్ని పంటలకు మద్దతు ధరలు ప్రకటించి కొనుగోలు చేయాలని, జిల్లాలో సాగునీటి ప్రాజెక్టులు హెచ్ ఎల్ సి అధునికరణ పనులు పూర్తి చేయాలని ,హంద్రీనీవా కాలువ ద్వారా పిల్ల కాలువలు ఏర్పాటు చేసి ప్రతి ఎకరాకు సాగునీరు ఇవ్వాలని, ఉంతకల్లు రిజర్వాయర్ పూర్తి చేయుటకు నిధులు కేటాయించాలని, పిఎబిఆర్ డ్యాం సామర్థ్యం పెంచడానికి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని, మిడ్ పెన్నార్ బిటిపి చాగల్లు సుబ్బరాయుడు సాగర్ రిజర్వాయర్లు గేట్లు కాలువల మరమత్తులకు నిధులు కేటాయించి నీరు వృధా కాకుండా చర్యలు తీసుకొని ఆయకట్టుకు సాగునీరు ఇవ్వాలనీ చేశారు

## మానిటరింగ్ కమిటీ సభ్యుల సమావేశం

**కదిరి టౌన్, మేజర్ న్యూస్:** పట్టణంలోని ఆర్డిఓ కార్యాలయం నందు ఎస్సీ, ఎస్టీ అండ్ విజిలెన్స్ ఇన్ మానిటరింగ్ కమిటీ సమీక్ష సమావేశాన్ని ఆర్డీవో ఎన్ వి ఎస్ శర్మ నిర్వహించారు. ఈ సమావేశంలో ఎస్సీ, ఎస్టీ గ్రామాలలో స్మశాన వాటికలు ఇంతకు మునుపే మంజూరు చేయడం జరిగిందన్నారు. వాటిని ఆన్లైన్లో నమోదు చేయమని తెలియజేశారు. ఎస్సీ, ఎస్టీ కాలనీలలో సిసి రోడ్లు, ఎన్ఆర్ఈజీఎస్ కింద మంజూరు చేయాలని తెలిపారు. సమావేశంలో తాసిల్దార్ మురళీకృష్ణ, ఎంపీడీవో పోలప్ప, కదిరి డివిజన్ ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ మెంబర్స్ రవీంద్ర, రాంప్రసాద్ నాయక్ పాల్గొన్నారు.



## పెన్నహోబిళం,సుబ్బరాయ సాగర్ గేట్లను
# వెంటనే మరమ్మత్తులు చేపట్టాలి

**- జిల్లా కలెక్టర్ కు రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి సి. మల్లికార్జున వినతి**



**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** అనంతపురం జిల్లాలో పెన్నహోబిళం కుడికాలువ గేట్లు, సుబ్బరాయ సాగర్ ప్రాజెక్టు గేట్లను వెంటనే మరమ్మత్తు చేసి క్రింది గ్రామాలకు సాగునీరు, తాగునీరు అందించాలని జిల్లా కలెక్టర్ ఓ ఆనంద్ కు రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి సి. మల్లికార్జున శనివారం వినతిపత్రం సమర్పించారు. మల్లికార్జున మాట్లాడుతూ ఈ ఏడాది వర్షాలు తక్కువగా పడటం వల్ల జిల్లాలో అనేక చెరువులు ఎండిపోయాయని, కానీ ఎగువ రాష్ట్రాల్లో కురిసిన వర్షాల కారణంగా హెచ్ఎల్సి, హంద్రీ%-%నీవా ద్వారా నీరు జిల్లాలోకి వస్తున్నప్పటికీ ప్రాజెక్ట్ గేట్ల నిర్వాహణలో నిర్లక్ష్యం కారణంగా నీరు క్రిందికి చేరకపోవడం దురదృష్టకరమన్నారు. ప్రస్తుతం పీఏబీఆర్%-%ఎంపీఆర్, సుబ్బరాయ సాగర్ గేట్లు తుప్పు పట్టడంతో నీటి విడుదలకు అడ్డంకిగా మారాయని, ఈ పరిస్థితి ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనమని పేర్కొన్నారు. గేట్ల మరమ్మత్తు కోసం సరైన నిధులు మంజూరు చేయకపోవడంతో పీఏబీఆర్ కుడికాలువ కింద ఉన్న 49 చెరువులకు, అలాగే సుబ్బరాయ సాగర్ కింద ఉన్న గ్రామాలకు తాగునీరు సరఫరా నిలిచిపోయిందన్నారు.వేసవి ప్రారంభం కాకముందే అనేక గ్రామాలు తాగునీటి సమస్యను ఎదుర్కుంటున్నాయని మల్లికార్జున ఆందోళన వ్యక్తం చేశారు. వెంటనే నిపుణులతో గేట్లను పరిశీలించి మరమ్మత్తు పనులు చేపట్టి కిందకు నీరు విడుదల చేయాలని కలెక్టర్‌ను కోరారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు నారాయణస్వామి, బండి రామకృష్ణ, సీపీఐ నగర సహాయ కార్యదర్శులు రమణయ్య, కృష్ణుడు, రాప్తాడు మండల కార్యదర్శి నరేష్, దుర్గాప్రసాద్, ఎల్లుట్ల నారాయణస్వామి, రాము, వెంకటరాముడు, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## అగళి ఎస్సీ కాలనీలో పౌరహక్కులపై సమావేశం



**అగళి మేజర్ న్యూస్:** మండల కేంద్రమైన అగళి ఎస్సీ కాలనీలో శనివారం తాసిల్దార్ సుబ్బారావు ఆధ్వర్యంలో పౌర హక్కుల పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ సుబ్బారావు మాట్లాడుతూ గ్రామంలో ఎవరైనా హోటళ్ళ లో రెండు గ్లాసుల పద్ధతిని, మంగలి షాప్ లలో క్షవరము కటింగ్ చేయకపోవడం, మాదిగలకు దేవాలయాల్లో ప్రవేశాలు కల్పించకపోవడం మాదిగలను కులం పేరుతో దూషించిన అవమానించిన వేధింపులకు పాల్పడిన, కుల వివక్షత చూపిన అట్టి వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. మనుషులంతా ఒక్కటేనని, ప్రజలందరూ సోదర భావంతో మెలగాలని, చట్టాలపై ప్రజలందరూ అవగాహన పెంచుకోవాలని తహసిల్దార్ సుబ్బారావు వివరించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ సుబ్బారావు ఆర్ఐ చంద్రశేఖర్ జెడ్పిటిసి ఉమేష్ సర్పంచ్ లక్ష్మమ్మ ఏఎస్ఐ శ్రీరాములు పోలీస్ సిబ్బంది వీఆర్వో దొడ్డే గౌడ, పంచాయతీ సెక్రెటరీ రంగనాథ్, ఎస్సీ కాలనీ ప్రజలు పాల్గొన్నారు.

## కార్మికుల హక్కులకోసం ఉద్యమాలు ఉధృతం చేయాలి

### ఏఐటియుసి రాష్ట్ర అధ్యక్షులు

**పుట్టపర్తి రూరల్ మేజర్ న్యూస్:** కార్మికుల హక్కుల పరిరక్షణకు పోరాటాలు ఉధృతం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షులు రావులపల్లి రవీంద్రనాథ్ పేర్కొన్నారు. ఏఐటీయూసీ సత్యసాయి జిల్లా జనరల్ బాడీ సమావేశం పుట్టపర్తిలో శనివారం నిర్వహించారు .ఈ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. కేంద్ర ప్రభుత్వం కార్మిక వ్యతిరేక చట్టాలను తీసుకువచ్చిందని దానిద్వారా కార్మికులు పూర్తిగా నష్టపోయే ప్రమాదం ఉందని. తమ హక్కుల కోసం పోరాటాలు సమ్మెలు చేయాలంటే 60 రోజులు ముందుగానే నోటీసులు అందజేయాలని నిబంధనలను విధించారని తెలిపారు. ప్రపంచమంతా ఎనిమిది గంటల పనిగంటలు ఉంటే మనదేశంలో 12 గంటలు పనిగంటలు చేశారని, యజమానిని ప్రశ్నించే హక్కు కూడా కార్మికులు కోల్పోయారని, లేబర్ డిపార్ట్మెంట్ నిర్వీర్యమవుతుందని, కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పెట్టిన ఈ చట్టాలను రద్దు చేయకుంటే కార్మికులు హక్కులు కోల్పోతారని తెలిపారు. చట్టాలు పునరుద్దరించేంతవరకు పోరాటాలు చేయాలని, దీనివలన అంగన్వాడి, వీఆర్ఏలు ,విద్యుత్, ఇతర ఉద్యోగస్తులు సైతం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని తెలిపారు. అనంతరం జిల్లా కార్యదర్శి వేమయ్యా యాదవ్ మాట్లాడుతూ పనిగంటలు రాష్ట్ర ప్రభుత్వం తగ్గించాలని డిమాండ్ చేశారు. ఏఐటీయూసీ ఏ కార్యక్రమం చేసిన కార్మిక వర్గాల ప్రయోజనం కోసమేనని, సంఘాల పటిష్టత పెంచాలని మనం చేపట్టే ఆందోళనలో మార్పు రావాలని కోరారు. కార్మికుల ఉద్యమాన్ని నిర్వీర్యం చేయడానికి ఈ నాలుగు లేబర్ కోడ్స్ వచ్చాయని కార్పొరేట్ కంపెనీలకు దోచిపెట్టడానికి కేంద్ర ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకున్నారని తెలిపారు. ఎన్డీఏకుటమికి పూర్తి మెజార్టీ ఉంటే రాజ్యాంగాన్ని తిరగ రాసేవారని తెలిపారు. గతంలో హామీలు నెరవేర్చనందుకు ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో నారా లోకేష్ ఇంటి ముట్టడిని చేపట్టిందని, తెలిపారు .ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి రాజారెడ్డి, బాల కాశి, వీఆర్ఏల సంఘం రాష్ట్ర అధ్యక్షులు పెద్దన్న , ఈ.ఎస్ వెంకటేష్ ప్రసంగించారు.



## ఘనంగా భక్త కనకదాసు జయంతి వేడుకలు

**మడకశిర, రూరల్ న్యూస్:** మండల పరిధిలోని గౌడనహళ్లి గ్రామంలో శనివారం కురుబ కులస్తుల ఆరాధ్య దైవమైన కనకదాసు జయంతి వేడుకలను గ్రామ కురుబ కులస్తులు ఘనంగా నిర్వహించారు. ఈ శుభ కార్యక్రమానికి వైఎస్ఆర్సిపి నియోజకవర్గ యువజన విభాగం అధ్యక్షులు శేషాద్రి హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎంపీటీసీ మాలే రంగప్ప, పంచాయతీ అధ్యక్షులు కిషోర్, చిరంజీవి, రవి, తదితరులు పాల్గొన్నారు.

## పదవి విరమణ చేసిన ఉపాధ్యాయుడికి ఘన సన్మానం..



**మడకశిర రూరల్ న్యూస్:** సత్య సాయి జిల్లా మడకశిర మండల పరిధిలో గల సిద్దగిరి ఉన్నత పాఠశాలలో ఆంగ్ల ఉపాధ్యాయుడిగా కృష్ణమూర్తి విధులు నిర్వహించి శనివారం రోజు పదవి విరమణ పొందారు.ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ కుంచిటిగ, వక్కలిగ,కార్పొరేషన్ చైర్మన్, ఎన్.లక్ష్మీనారాయణ,పాల్గొని ఉపాధ్యాయుడు కృష్ణమూర్తికి శాలువా కప్పి సత్కరించి సన్మానించడం జరిగినది.ఈ సందర్భంగా లక్ష్మీనారాయణ మాట్లాడుతు ఉపాధ్యాయుడు కృష్ణమూర్తి విద్యార్థులకు అందించిన విద్యా సేవను కొనియాడారు.ఈ కార్యక్రమంలో చైర్మన్ లక్ష్మీనారాయణ తో పాటు మండల విద్యాధికారి భాస్కర్, నరసింహమూర్తి,మాజీ సర్పంచ్ నారాయణ గౌడ,ప్రధానోపాధ్యాయులు సునీత,బుళ్ళసముద్రం,ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులు,కె. విశ్వనాథ్,మరియు ఉపాధ్యాయులు,విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## గ్రామాల్లో విష జ్వరాలు రాకుండా కాపాడాల్సిన బాధ్యత వైద్యాధికారులదే

**డివిజన్ కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ రాజేష్ కుమార్**



**బ్రహ్మసముద్రం మేజర్ న్యూస్:-** గ్రామాల్లో ప్రజలు డెంగి బారిన పడకుండా చూడవలసిన బాధ్యత వైద్య ఆరోగ్య సిబ్బందిపై ఉందని, ప్రతి శుక్రవారం ఫ్రైడే డ్రైడే పాటించాలని మండల వైద్యాధికారి రాజేష్ కుమార్ తెలిపారు. ఫ్రైడే డ్రైడే కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మండల పరిధిలోని గొంచిరెడ్డిపల్లి గ్రామంలో పర్యటించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి మాట్లాడుతూ వైద్య సిబ్బంది ఆశా కార్యకర్తలతో కలిసి గ్రామంలో ఇంటింటికి వెళ్లి దోమలు పెరగకుండా ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి, ఇంటి పరిసరాల ప్రాంతాలలో పరిశుభ్రంగా ఉంచుకోవాలని, దోమలు వ్యాప్తంగా చెందకుండ నిర్మూలనకు ఎలాంటి చర్యలు చేపట్టాలి ఇంటి చుట్టుపక్కల నీటి నిలువ లేకుండా చూసుకోవాలి అనే అంశాలపై ప్రజలకు పూర్తి అవగాహన కలిగించాలన్నారు. పిల్లలు, పెద్దలు జ్వరాల బారిన పడకుండా దోమతెరలు వినియోగించుకోవాలని, సాయంత్రం వేళలో వేపాకు పొగ వేసుకోవాలని, నిత్యం జ్వరం వస్తుంటే రక్త పరీక్షలు చేయించుకోవాలని డెంగీ నిర్ధారణ అయితే వెంటనే వైద్యులను సంప్రదించాలని పేర్కొన్నారు. ఈ సందర్భంగా గ్రామంలో మీరు నిల్వ ఉన్నచోట అబేట్ ద్రావణం చల్లించారు. ఈ కార్యక్రమంలో మలేరియా సబ్ యూనిట్ అధికారి తిరుపాలయ్య, హెల్త్ అసిస్టెంట్ జాన్సన్, ఎంఎల్ హెచ్ పీ సాయి మౌనిక, ఏఎన్ఎం ఉమా, ఆశా వర్కర్ ఆదిలక్ష్మి పాల్గొన్నారు.

## వృద్ధులు, దివ్యాంగులకు ఇంటి వద్దకే రేషన్



**తాడిపత్రి, మేజర్ న్యూస్:** వృద్ధులు, దివ్యాంగులకు ఇంటి వద్దనే రేషన్ పంపిణీ చేయడం జరుగుతుందని కౌన్సిలర్ రేష్మ పర్వీన్ అన్నారు. ఈ సందర్భంగా పట్టణంలోని 27 వార్డ్ లో శనివారం సి.ఎస్.డి.టి మల్లేష్ తో కలిసి కౌన్సిలర్ రేష్మ వృద్ధులు, దివ్యాంగులు రేషన్‌కార్డుదారులకు ఇంటివద్దనే రేషన్ సరుకులు పంపిణీ చేశారు. కౌన్సిలర్ రేష్మా మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల వృద్ధులకు,దివ్యాంగులు ఇంటి వద్దనే రేషన్ పంపిణీచేయడం జరుగుతుందన్నారు.

## మానవ హక్కుల పై అవగాహన పెంపొందించేందుకు బాధ్యత వహించండి... మండల అధికారులు




**గుమ్మగట్ట మేజర్ న్యూస్:** గ్రామీణ ప్రాంతంలో యువతీ యువకులు మహిళా సంఘ సభ్యులు మానవ హక్కుల చట్టాలపై మానవ హక్కుల పై అవగాహన పెంపొందించుకుని గ్రామీణ ప్రాంతాల్లో నిరక్షరాశులకు మానవ హక్కుల పై అవగాహన పెంపొందించాలని గుమ్మగట్ట మండలం కేంద్రంలో గ్రామంలో ఎస్సై ఈశ్వరయ్య, ఎమ్మార్వో వలి భాష, ఎంపీడీవో జయరాములు, పేర్కొన్నారు. దేవ రెడ్డి పల్లి , గ్రామంలో ప్రభుత్వ పాఠశాల నందు మానవ హక్కుల దినోత్సవాన్ని పురస్కరించుకొని మానవ హక్కుల పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేటి విద్యావంతులు పౌర హక్కులను గ్రామీణ ప్రాంతాల్లో ప్రచారాలు చేపట్టి అవగాహన పెంపొందించాలని సూచించారు శాంతి భద్రతలకు భంగం కలగకుండా బాధ్యత వహించాలని పేర్కొన్నారు. భారతీయ పౌరులకు గల హక్కులను గురించి సులభమైన పద్ధతిలో అవసరమైన హక్కులను పై అవగాహన పెంపొందించి వాటిని వినియోగించుకునేందుకు తోడ్పడాలని ఎమ్మార్వో రజక్ వలి వివరించారు. గ్రామీణ ప్రాంతంలో అసమానతలు మూఢనమ్మకాలు, తొలగిస్తూ పౌర హక్కులను సంపూర్ణంగా అవగాహన పెంపొందించి ప్రభుత్వం అందించే అభివృద్ధి సంక్షేమ పథకాలతో గ్రామీణ అభివృద్ధికి యువత మహిళలు బాధ్యత వహించాలని ఎంపీడీవో జయరాములు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో.. మండల అధికారులు గ్రామ మహిళ సంఘ సభ్యులుప్రజలు తదితరులు పాల్గొన్నారు

## చెత్త నుంచి సంపద కేంద్రాము చెత్త షెడ్లు తనిఖీ




**గుడిబండ మేజర్ న్యూస్:-** గుడిబండ మండలంలోని కరికెర చిగతూర్పి నాగేపల్లి గ్రామపంచాయతీ లో సాలిడ్ వెస్ట్ ప్రాసెసింగ్ సెంటర్లు షెడ్లను ఎంపీడీవో కేశవరెడ్డి ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల గృహాల నుండి చెత్త వేరు చేయబడి వ్యర్థ లను గ్రామపంచాయతీ ని మించిన గ్రీన్ అంబాసిడర్ల ద్వారా సేకరించిన తడి చెత్త పొడి చెత్తను వేరు చేయడం వంటి వాటిపై ప్రత్యేకంగా ఉంచి తనిఖీ నిర్వహించినట్లు తెలిపారు. అలాగే చెత్త నుండి సంపద కేంద్రాలను తనిఖీ చేసి నాగేపల్లి గ్రామ సచివాలయాన్ని గోకులం షెడ్లులను తనిఖీ చేసినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో నాగరాజు నాయక్, పంచాయతీ కార్యదర్శి లు రెడ్డి ప్రకాష్, దాదా ఖాలందర్, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ చైతన్య లో ఘనంగా స్పోర్ట్స్ డే వేడుకలు

**అనంతపురం విద్య మేజర్ న్యూస్:** అనంతపురం కమ్మ భవన్ సమీపంలోని శ్రీ చైతన్య ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో డాక్టర్ బి.ఎస్.రావు స్పోర్ట్స్ మీట్ బ్రాంచ్ లెవెల్ వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథులుగా శ్రీ చైతన్య విద్యాసంస్థల ఏజీఎం సుబ్బారెడ్డి నాలుగవ పట్టణ పోలీస్ స్టేషన్ సిఐ జగదీష్, ఎస్సై విజయ భాస్కర్ హాజరై ప్రిన్సిపల్ విశ్వనాథ్ తో కలిసి క్రీడా పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం ఏజీఎం సుబ్బారెడ్డి మాట్లాడుతూ.. శ్రీ చైతన్య విద్యాసంస్థలు విద్యతో పాటు మానసిక ఉల్లాసానికి అవసరమైన క్రీడలకు కూడా ఎంతో ప్రాధాన్యత ఇస్తున్నారన్నారు. శ్రీ చైతన్య విద్యాసంస్థలలో విద్యను అభ్యసించిన చాలామంది విద్యార్థులు అత్యున్నతమైన స్థాయిలో ఉన్నారని అన్నారు. మానసిక ఉల్లాసానికి అవసరమైనటువంటి క్రీడలను కరికులంలో భాగంగా చేర్చి విద్యతోపాటు సమాంతరంగా క్రీడలకు ప్రాధాన్యత ఇవ్వడం శ్రీ చైతన్య విద్యా సంస్థల యొక్క ముందు చూపుకు నిదర్శనమని అన్నారు. నాలుగవ పట్టణ సీఐ జగదీష్ మాట్లాడుతూ.. ఈరోజుల్లో విద్యార్థులు చదువుతోపాటు క్రీడలకు కూడా సమయాన్ని కేటాయించుకుని దేహదారుఢ్యాన్ని, మానసిక పరిపక్వతను పెంచుకోవడం ద్వారా చదువు మీద మంచి పట్టు సాధించవచ్చు అని అన్నారు. ఈ రోజుల్లో విద్యార్థులు సెల్ ఫోన్లకు బాగా ఆకర్షితులు అవుతున్నారని, సెల్



ఫోన్లలో ఆడే గేములకు బదులుగా గ్రౌండ్ లో ఆడే గేములకు ఎక్కువ ప్రాముఖ్యతను ఇవ్వాలని, తద్వారా మీరు చదువు మీద మంచి పట్టు సాధించవచ్చునని విద్యార్థు లకు సూచించారు. నాలుగవ పట్టణ ఎస్ఐ శ్రీ విజయ్ కుమార్ మాట్లాడుతూ ప్రస్తుత కాలంలో విద్యార్థులు చదువు మీద దృష్టి సారించాలి అంటే క్రీడలు ఆడడం ఎంతో అవసరం అని అన్నారు. అనంతరం క్రీడాజ్యోతిని వెలిగించి, శాంతి పావురములను ఎగురవేశారు. ఆటల పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు సర్టిఫికెట్స్, మెడల్స్ ను అందజేసి సత్కరించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఉర్రూతలూగించాయి. కార్యక్రమంలో ప్రిన్సిపల్ విశ్వనాథ్, ఇన్చార్జులు భవిత, చిన్న కృష్ణ, పి ఈ టి లు రవిరాజ్ మరియు విజయ, ఏవో రామకృష్ణ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## మడకశిర రెవెన్యూ డివిజనల్ మంజూరు పై జనసేన నాయకుల హర్షం

**అమరాపురం మేజర్ న్యూస్ నవంబర్ 29:** మండల కేంద్రంలోని స్థానిక బస్టాండ్ ఆవరణంలో కూటమి నాయకుల ఆధ్వర్యంలో పాల్గొన్న జనసేన మండల నాయకులు శివకుమార్ మరియు సింగల్ విండో డైరెక్టర్ జనసేన డాక్టర్ ధనుంజయ పాల్గొని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్, రెవిన్యూ శాఖ మంత్రి, అనగాని సత్యప్రసాద్, నారా లోకేష్ చిత్రపటాలకు పాలాభిషేకం కార్యక్రమంలో పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ప్రజల పక్షాన నిలబడి ప్రజా ఉపయోగ కార్యక్రమాలను నిర్వహించడం, అలానే మడకశిరకు రెవిన్యూ డివిజనల్ కార్యాలయం మంజూరుకు జీవో విడుదల కావడంపై జనసేన నాయకుల తరఫున వారు వర్షం వ్యక్తం చేస్తున్నట్లు పేర్కొన్నారు. స్థానిక శాసనసభ్యులు ఎమ్మెస్ రాజు మరియు మాజీ శాసనమండలి సభ్యులు గుండుమల తిప్పేస్వామి సారథ్యంలో నియోజకవర్గ అభివృద్ధి మరియు కూటమి నాయకుల పక్షాన రథసారతులుగా వ్యవహరించడం ఎంతో హర్షించదగ్గ విషయమని వారు ప్రత్యేకంగా కొన్ని ఆడారు.



## కార్యకర్త కుటుంబానికి భరోసా కలిగించిన యువ నాయకుడు ధర్మతేజ



**సెట్టూరు మేజర్ న్యూస్:** మండల పరిధిలోని అనంపల్లి గ్రామానికి చెందిన కాంత బెంగళూరులో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నారు. విషయం తెలుసుకున్న యువ నాయకులు ధర్మతేజ కాంత స్వగ్రామానికి వెళ్లి, వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తెలుగుదేశం పార్టీ, ఎమ్మెల్యే సురేంద్రబాబు మీ కుటుంబానికి అండగా ఉంటామని యువ నాయకులు ధర్మతేజ భరోసా కనిపించారు.

## సోమవారం సర్వసభ్య సమావేశం

**రాయదుర్గం రూరల్ మేజర్ న్యూస్:** ఈనెల ఒకటో తేదీన సోమవారం నాడు సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో కొండన్న తెలిపారు రాయదుర్గం మండల కార్యాలయంలో నిర్వహిస్తున్న ఈ సమావేశానికి మండలంలో అన్ని గ్రామ పంచాయతీ సర్పంచులు ఎంపీటీసీలో మండల ఆప్షన్ మెంబర్ మరియు అన్ని శాఖల అధికారులు తప్పకుండా హాజరుకావాలని ఆయన పేర్కొన్నారు

## టీబి పేషెంట్లకు నిత్యవసర సరుకులు పంపిణీ



**తాడిపత్రి, మేజర్ న్యూస్:** పట్టణం లోని టైలర్స్ కాలనీ లో ప్రభుత్వ ఆసుపత్రిలా టీబీ రోగులకు పౌష్టిక ఆహారం పంపిణీ కార్యక్రమం శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా కాలనీలో 20 మందికి టీబీ పేషెంట్లకు టీబీ ముక్తాభారత్ అభిమన్య భాగంగా 21 వ వార్డు కౌన్సిలర్ టి. హుస్సేన్ భాష సహకారం తో, టీబీ సూపర్వైజర్ సునీల్ కుమార్ ఆదర్యం లో నిక్షణ యోజన పథకం ద్వారా 20 మంది పేషంట్ కూ నిత్యావససరుకులు పంపిణీ చేశారు. డాక్టర్ ఎజ్ దాని మాట్లాడుతూ మాత్రలతో పాటు తగినంత పౌష్టికాహారం తీసుకోవాలిఅని అప్పుడు మాత్రమే టీబీ వ్యాధి నయం అవుతుంది సూచించారు. ఈ కార్యక్రమంలో సునీల్ కుమార్ ఎస్. టి.ఎస్, డాక్టర్ యశస్విని, డాక్టర్ పుల్లయ్య, షేక్ష వలి ,ఆశా వర్కర్స్ పాల్గొన్నారు.

## గౌడనహల్లిలో ఘనంగా భక్త కనకదాసు వేడుకలు..



**మడకశిర రూరల్ న్యూస్:** సత్యసాయి జిల్లా మడకశిర మండల పరిధిలోగల గౌడనహల్లి గ్రామంలో కురుబ కులస్తులు భక్త కనకదాసు జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కనకదాసు విగ్రహానికి ప్రత్యేక ఏర్పాట్లు చేసి అలంకరించి పూజలు నిర్వహించారు. అనంతరం కురుబ కులస్తులు కురుబ సంఘం పెద్దలు మహిళలు ఐక్యతతో అందరూ కలిసికట్టుగా వేడుకలు నిర్వహించారు. ఇందులో భాగంగా మహిళలు పలు రకముల పుష్పలతో అలంకరించిన జ్యోతులను తయారుచేసి కనకదాసు విగ్రహం వద్దకు చేరుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామంలోని కురుబ కులస్తులు తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన రైతు ఖాతాలో అన్నదాత సుఖీభవ డబ్బులు జమ

**పుట్టపర్తి రూరల్ మేజర్ న్యూస్:** అర్హులైన ప్రతి రైతుకు అన్నదాత సుఖీభవ పథకం ద్వారా రైతు ఖాతాలో డబ్బులు జమచేస్తామని పుట్టపర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పేర్కొన్నారు. పుట్టపర్తి మండలం వెంగళమ్మ చెరువులో శనివారం వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన రైతు సేవలో మనకూటమి ప్రభుత్వం అనే కార్యక్రమానికి పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే శ్ పల్లె సింధూర రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతోనే రైతు సంక్షేమం సాధ్యమన్నారు. గత వైసిపి పాలనలో రైతులకు ఎలాంటి వ్యవసాయ పరికరాలను మంజూరు చేయలేదని గుర్తు చేశారు. రైతాంగాన్ని గాలికి వదిలేసారని విమర్శించారు. కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో పీఎం కిసాన్ పథకం కింద ప్రతి ఏటా రూ. 20 వేలు అన్నదాత సుఖీభవ పథకం మంజూరులో భాగంగా ఇప్పటికే రెండు విడతలుగా రూ. 14వేలు రైతు ఖాతాలో జమ చేశామని తెలిపారు. రైతు సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయం అన్నారు. వ్యవసాయాన్ని పండుగ చేయాలనే ఆలోచనతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రైతు సంక్షేమం కోసం అహర్నిశలు కృషి చేస్తున్నారని తెలిపారు. కూటమి ప్రభుత్వంలో రైతే రాజు చేయాలని ఉద్దేశంతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సుపరిపాలన సాగిస్తున్నారని తెలిపారు. రైతు సేవలో మన ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమంలో భాగంగా రైతులు డిమాండ్ ఉన్న పంటలను సాగు చేయాలని రైతులకు సూచించారు. అదేవిధంగా భూగర్భ జలాల పెంపుకు ఇంకుడు గుంతలు నిర్మాణం చేపట్టుకోవాలని కోరారు. కాలానికి తగ్గట్టుగా సీజన్ పంటలు సాగుచేసుకోవాలని రైతాంగానికి సూచించారు. ఈ కార్యక్రమంలో పుట్టపర్తి నియోజకవర్గ కూటమి ప్రజా ప్రతినిధులు ,ప్రభుత్వ అధికారులు, కూటమి పార్టీల నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయులకు క్రీడా పోటీలు



**అగళి మేజర్ న్యూస్:** మండల కేంద్రమైన అగళి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మైదానంలో శనివారం మండలంలోని ఉపాధ్యాయిని ఉపాధ్యాయులకు త్రోబాల్ మరియు క్రికెట్ పోటీలను నిర్వహించినట్లు మండల విద్యాధికారులు కృష్ణమూర్తి రాజు చంద్రశేఖర్ నాయుడులు తెలిపారు. ఈ సందర్భంగా మహిళ ఉపాధ్యాయులకు త్రోబాల్ పోటీలను నిర్వహించగా విన్నర్ టీంలో ప్రతిభ,విజయ కుమారి, కావ్య, సాయి రూప, నాగవేణి, నూరున్నీ స, శ్రీదేవి,నిర్మల లు ఉన్నారు. పురుష ఉపాధ్యాయులకు క్రికెట్ పోటీలను నిర్వహించగా గెలుపొందిన టీం లో నారాయణస్వామి రామాంజనేయులు శంకరయ్య ప్రకాష్ మధు నాగార్జున రసూల్ నాగరాజు కుమార్ జిలాన్ భారత్ ప్రశాంత్ సురేష్ మోహన్ లు ఉన్నారు. గెలుపొందిన టీములకు మడకశిర డివిజన్ స్థాయిలో డిసెంబర్ 13 14 తేదీలలో జరిగే టోర్నమెంట్లో పాల్గొంటారని అక్కడ గెలిచిన వారికి పెనుగొండలోనూ, అనంతరం పుట్టపర్తి లోను, అనంతరం అమరావతి లోనూ ఫైనల్ పోటీలు నిర్వహిస్తారన్నారు.

## మెడికల్ కాలేజీ ప్రవేటికరణ వ్యతిరేకంగా ప్రజా ఉద్యమం కోటి సంతకాలు సేకరణ

**కూడేరు మేజర్ న్యూస్:-** కూడేరు మండలం చో లసముద్రం గ్రామపంచాయతీ నందు శనివారం మెడికల్ కాలేజీ ప్రవేటికరణ వ్యతిరేకంగా ప్రజా ఉద్యమం కోటి సంతకాలు సేకరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వైఎస్ఆర్ సీపీ నాయకులు మాట్లాడుతూ.. వైస్సార్సీపీ రాష్ట్ర అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి వర్యులు వైస్ జగన్ మోహన్ రెడ్డిలి ఆదేశాలు మేరకు ఉరవకొండనియోజకవర్గం మాజీ శాసనసభ్యులు రాష్ట్ర పి ఏ సి మెంబెర్ శ్రీ వై విశ్వేశ్వరరెడ్డి సూచనలు మేరకు కూడేరు మండలం చోళసముద్రం గ్రామ పంచాయతీ పరిధిలో మాజీ సర్పంచ్ సుద్దల గంగాధర్ అధ్యక్షతన మెడికల్ కాలేజీ ప్రవేటికరణ వ్యతిరేకంగా ప్రజా ఉద్యమం కోటి సంతకాలు మరియు రచ్చ బండ కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిలుగా మండల ఎంపీపీ యం నారాయణ రెడ్డి పార్టీ అధ్యక్షులు బైరెడ్డి రామచంద్రారెడ్డి జోనల్ ఇంచార్జి కలగల్ల సి భాస్కర్ రెడ్డి ముద్దలాపురం ధనుంజయ యూత్ కన్వీనర్ కేశన్న మరియు మాజీ మండల కన్వీనర్ కురుబ రామచంద్ర ట్రేడ్ యూనియన్ అధ్యక్షులు వడ్డే గంగాధర్ కమ్మూరు సర్పంచ్ రంగారెడ్డి హాజరు అయినారు.

# అక్రమ కేసులకు అదరం..బెదరం

### - పోలీసులు అధికార పార్టీ ఏజెంట్లుగా మారొద్దు
### - వైసీపీ నగర అధ్యక్షుడు చింతా సోమశేఖరరెడ్డి



**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలపై అక్రమ కేసులు పెట్టి జైళ్లకు పంపితే భయపడతారని అనుకుంటే అది మీ మూర?త్వమేనని, వైసీపీని ఎదుర్కొనే ధైర్యం లేక, రానున్న స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో పెట్టుకునే అక్రమంగా అరెస్టులు చేస్తున్నారు. మీ అక్రమ కేసులకు అదరం..బెదరం" అని వైసీపీ అనంతపురం నగర అధ్యక్షుడు చింతా సోమశేఖరరెడ్డి అన్నారు. శనివారం వైసీపీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. కూటమి ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి అక్రమ కేసుల పరంపర కొనసాగుతోందని చెప్పారు. సోషల్ మీడియా యాక్టివిస్టుల నుంచి వైసీపీ నాయకులు, కార్యకర్తల వరకు అందరిపై అక్రమంగా కేసులు పెడుతున్నారని అన్నారు. ఇటీవల కాలంలో అనంతపురం నగరంలో పోలీసులను అడ్డుపెట్టుకుని వైసీపీ నాయకులు, కార్యకర్తలను భయభ్రాంతులకు గురి చేస్తున్నారన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాదిన్నర కాలంలో చేసిన అభివృద్ధి ఏమీ లేక వైసీపీ కార్యకర్తలపై దాడులు, దౌర్జన్యాలు, అక్రమ కేసులు పెడుతున్నారని ధ్వజమెత్తారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో వైసీపీని ఎదుర్కొనే ధైర్యం లేకనే ఇదంతా చేస్తున్నారని అన్నారు. పోలీసులు కూడా విచిత్రంగా ప్రవర్తిస్తున్నారని.. చట్టం చెప్పినట్లు కాకుండా ఎమ్మెల్యే, అధికార పార్టీ నేతలు చెప్పినట్లు నడుచుకుంటున్నారని విమర్శించారు. ఇందులో భాగంగానే శనివారం వైసీపీ నాయకుడు కృష్ణమూర్తిని నోటీసులు ఇస్తామని పోలీస్‌స్టేషన్‌కు పిలిచి అరెస్ట్ చేశారన్నారు. ఇటీవల ప్రభుత్వ మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా సంతకాల సేకరణ చేస్తుంటే టీడీపీ నాయకులు కవ్వింపు చర్యలకు పాల్పడి వైసీపీ నాయకులపై అక్రమ కేసులు పెట్టారన్నారు. ఖాకీ చొక్కాలు వేసుకుని అధికార పార్టీ నేతలకు వత్తాసు పలుకుతున్నారని విమర్శించారు. అనంతపురం ఎమ్మెల్యే తాను ఎలా ఉన్నాడో అన్ని పార్టీల వాళ్లు అలానే ఉండాలని అనుకుంటున్నాడని అన్నారు. కొందరు తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రెస్‌మీట్లు పెట్టి మాపై విమర్శలు చేస్తున్నారని అన్నారు. ఆరోపణలు చేయడ ధైర్యముంటే నిరూపించాలని గతంలోనే చెప్పామన్నారు. ఎమ్మెల్యే మెప్పు పొందడం కోసం కొందరు టీడీపీ నాయకులు ఏడాదిన్నరగా జగన్, అనంత వెంకటరామిరెడ్డి స్మరణ చేస్తున్నారని విమర్శించారు. వైసీపీ ఎస్సీ సెల్ నగర అధ్యక్షుడు పసలూరి ఓబులేసు మాట్లాడుతూ అక్రమ కేసులు పెడితే వైసీపీ కార్యకర్తలు భయపడతారనే భ్రమల్లో టీడీపీ నేతలు ఉన్నారన్నారు. మీ ఉడత ఊపులకు భయపడేది లేదని, ఇక్కడున్నది జగన్ సైన్యమన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా పోలీసులపై అధికార పార్టీ నేతల ఒత్తిళ్లు అధికం అయ్యాయన్నారు. ప్రజాసేవ కోసం వచ్చిన పోలీసులు అధికార పార్టీ నేతలకు సేవ చేస్తున్నారని విమర్శించారు. అధికార పార్టీ నేతలకు తలూపే పోలీసులను చట్టం ముందు నిలబెడతామని తెలిపారు. సమావేశంలో వైసీపీ బూత్ కమిటీ జిల్లా అధ్యక్షుడు ఎద్దుల అమర్నాథ్‌రెడ్డి, యువజన విభాగం జిల్లా ఉపాధ్యక్షుడు దాదాఖలందర్, కార్పొరేటర్ శ్రీనివాసులు, వైసీపీ నేతలు సాకే కుళ్లాయిస్వామి, సాకే అశోక్ పాల్గొన్నారు.

# ముస్లిం సమాజ ఐక్యతకు యునైటెడ్ జేపీసీ ప్రత్యేక చొరవ

### యునైటెడ్ జేపీసీ శాశ్వత వేదిక ఏర్పాటు
### కన్వీనర్ గా జాఫర్ ఏకగ్రీవ ఎన్నిక
### ముస్లింలు సామాజిక రాజకీయ ఆర్థిక అభివృద్ధికి తోడ్పాటు



**అనంతపురం, మేజర్ న్యూస్, నవంబర్ 29:** అనంతపురం నగరంలో ముస్లింల ఐక్యతకు తొలి అడుగు పడింది. యునైటెడ్ జేపీసీ ఆధ్వర్యంలో అనేక పోరాటాలు కార్యక్రమాలను పెద్ద ఎత్తున నిర్వహించిన జేపీసీ సభ్యులు శాశ్వత వేదికను ఏర్పాటు చేసేందుకు శనివారం నగరంలోని డిఆర్ ఫంక్షన్ హాల్ లో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నూతన శాశ్వత కమిటీకి కన్వీనర్ గా జాఫర్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ముస్లింల ఐక్యత కోసం అందరూ కలిసి రావాలని ఎందుకు సంబంధించి పార్టీలకు అతీతంగా ముస్లింల ఐక్యతే ప్రధాన లక్ష్యంగా యునైటెడ్ జేపీసీ తన కార్యకలాపాలను కొనసాగిస్తుందని వారు తీర్మానం చేశారు. అన్ని రాజకీయ పార్టీల మైనార్టీ నాయకులు ధార్మిక పండితులు విద్యావంతులు ఆలోచనపరులు ఉద్యోగులు పెన్షనర్లు సామాజిక కార్యకర్తల కలిసి ఒకే వేదికపై ఏకమై శాశ్వత సంయుక్త చర్యల కమిటీని ఏర్పాటు చేశారు. విద్యారంగంలో ముస్లిం విద్యార్థుల వెనుకబాటుతనానికి ప్రధాన లోటుపాటులను అధిగమించేందుకు ప్రత్యేక కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఉపాధి స్వయం ఉపాధి రుణాలలో మైనారిటీలకు న్యాయమైన వాటా లేకపోవడం వల్ల పూర్తిగా నష్టపోతున్నామని దానిని భర్తీ చేసేందుకు తమ వాటా తమకు దక్కేందుకు చేపట్టాల్సిన అంశాలను ప్రధానంగా చర్చిస్తామని వారు స్పష్టం చేశారు. ప్రభుత్వ ఉద్యోగాలలో ముస్లిం ప్రాతినిధ్యం అతి స్వల్పంగా మారిందని దానిని అధిగమించేందుకు చేపట్టాల్సిన అన్ని విధానాలతో ముందుకెళ్తామన్నారు. వక్ఫ్ బోర్డు పరిరక్షణ ప్రధాన లక్ష్యంగా వాటికి సంబంధించిన ఫలాలను ముస్లింలకు అన్ని విధాలుగా అందించేందుకు చేపట్టాల్సిన అన్ని విషయాల గురించి ప్రధానంగా చర్చించారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తెలుగుదేశం పార్టీ కాంగ్రెస్ సిపిఐ సిపిఎం ఎంఐఎం మైనార్టీ నాయకులు, జమాతే ఇస్లామి, జమాతే ఒలేమాయ హింద్ పబ్లిక్ జమాత్ ఇతర ధార్మిక సంస్థలు పెద్దలు ముస్లిం విద్యావేత్తలు న్యాయవాదులు వ్యాపారవేత్తలు యువ నాయకులు మహిళా సంఘాల ప్రతినిధులు ప్రాతినిధ్యం వహించారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ మొహమ్మద్ వసీం సలీం, జిల్లా వక్ఫ్ బోర్డ్ మాజీ చైర్మన్ కాగజ్ ఘర్ రిజ్వాన్, దాదా గాంధీ, వలి, ఖాదర్ భాషా, రియాజ్, శంషుద్దీన్, ఐ ఎం ఎం భాష, నిజాం, జాకీర్ హుస్సేన్, రసూల్, తదితరులు పాల్గొన్నారు.

# ఉమ్మడి సర్వీస్ రూల్స్ సమస్యను పరిష్కరించి లెక్చరర్స్ గా పదోన్నతులు కల్పించాలి..




**అనంతపురం విద్య మేజర్ న్యూస్:** ఎస్ టి యు జిల్లా కార్యాలయములో ముఖ్య నాయకుల సమావేశం లో జిల్లా అధ్యక్షుడు ఎన్ రమణా రెడ్డి అధ్యక్షన సమావేశమై ఉమ్మడి సర్వీస్ రూల్స్ సమస్యను పరిష్కరించి అర్హత గల స్కూల్ అసిస్టెంట్ లకు లెక్చరర్స్ గా పదోన్నతులు కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో బడుగు,బలహీన వర్గాల పిల్లలు ఎక్కువ శాతం చదువు కొనసాగిస్తున్నారు. అక్కడ అన్ని సబ్జెక్ట్ లకు సంపూర్ణ స్థాయిలో రెగ్యులర్ లెక్చరర్ లు లేరు. తప్పకుండా ప్రభుత్వం చొరవ చూపి సమస్యను పరిష్కరించాలన్నారు. పి ఆర్ సి ప్రకటనకు ఆలస్యం అవుతున్న నేపథ్యం లో తక్షణమే పి ఆర్ సి కమిషన్ ను ఏర్పాటు చేసి ఐ ఆర్ 30 శాతం ప్రకటించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కె .జి .బి. వి లలో పని చేసే స్టాఫ్ కు మినిమం టైమ్ స్కేల్ వర్తింప చేయాలని కోరారు. దీర్ఘ కాలంగా పెండింగ్ లో ఉన్న ఆర్థిక శెలవుల నగదు బకాయిలు తక్షణమే విడుదల చేయాలని, పదవ తరగతి వంద రోజుల కార్యాచరణ ప్రణాళిక లో రెండవ శనివారము, ఆదివారాలు మినహాయించి ప్రణాళికను రూపొందించాలన్నారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు ఎన్ రమణా రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్ రామాంజనేయులు, రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి జి. సూర్యుడు, రాష్ట్ర మున్సిపల్ ఉపాధ్యాయుల కన్వీనర్ బి ఫణి భూషణ్, జిల్లా కార్యదర్శి జి. మల్లికార్జున, గండికోట నారాయణ స్వామి, ముఖ్య నాయకులు బాబ్జీ నాయక్, నిట్టూరు చంద్రశేఖర రావు తదితరులు పాల్గొన్నారు.

# 12.6 టన్నుల యూరియా అందుబాటులో ఉంది

### సింగల్ విండో అధ్యక్షుడు గణేష్



**అమరాపురం మేజర్ న్యూస్ నవంబర్ 29:** మండల రైతులకు శుభవార్త అంటూ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షుడు ఎన్. గణేష్ మరియు డైరెక్టర్లు దాదు, ధనుంజయ ఆధ్వర్యంలో అమరాపురం మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయం నందు 12.6 టన్నుల యూరియా దిగుమతి చేయడం జరిగిందని ఇందులో భాగంగా 280బ్యాగులు రైతులకు సజావుగా పంపిణీ చెయ్యొచ్చని తెలిపారు. అలాగే మండలంలోని అన్ని పంచాయతీలకు అవసరం మేర యూరియా నిరంతరంగా పంపిణీ చేస్తామని ఎవరు రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని తెలియజేశారు. అలాగే రైతులకు కావలసిన భూమిశక్తి మైక్రో న్యూట్రియన్స్, కాంప్లెక్స్, వాటర్ సాలిబుల్ ఎరువులు పశువుల దాణ టార్పలిన్ అందుబాటులో ఉంచడం జరుగుతుందని ఆయన తెలియజేశారు. అవకాశాన్ని మండలంలోని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో విరుప సముద్రం వాల్మీకి టిఎన్టియుసి నియోజకవర్గ కార్యవర్గ సభ్యులు మంజున్న, డీలర్ సంఘం మండల అధ్యక్షుడు తిప్పేస్వామి, టిఎన్టియుసి ఉపాధ్యక్షుడు మహాలింగప్ప, మాజీ ఎంపీటీసీ చంద్రప్ప, ఫీల్డ్ అసిస్టెంట్ ప్రభాకర్, కంకెర భరత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నేడు కూడా ఇళ్ల కోసం ధరఖాస్తులు చేసుకోవచ్చు

**రాయదుర్గం, మేజర్ న్యూస్:** ఇళ్ల పట్టాల కోసం మంజూరు కోసం మరియు స్వంత స్థలం ఉన్నవారు గృహాల మంజూరు కోసం సెలవు దినం అయినప్పటికీ నేడు (ఆదివారం) కూడా ధరఖాస్తులు చేసుకోవచ్చని ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు కార్యాలయం శనివారం ఓ ప్రకటన విడుదల చేసింది. పట్టణంలోని కొలిమిబజార్ లో ఉండే ఈ – సేవా కేంద్రంలో అన్ని వార్డుల ప్రజలు ధరఖాస్తు చేసుకునే అవకాశం కల్పించినట్లు తెలిపింది. ఇందుకోసం ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 3 గంటల వరకు సమయం కెటాయించినట్లు ఎమ్మెల్యే కార్యాలయం విడుదల చేసిన ప్రకటనలో తెలిపింది.

# ఎంఎస్ఎంఈ చైర్మన్ కు సన్మానం



**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** రాష్ట్ర సూక్ష్మ, చిన్న, మధ్యతరహ పరిశ్రమల ప్రోత్సాహక మండలి (ఎం ఎస్ ఎంఈ) రాష్ట్ర చైర్మన్ గా ఇటీవల నియమితులైన చౌడికి కృష్ణను శనివారం రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ కార్యాలయంలో సిర్పిఐడిఎఫ్ డైరెక్టర్ పి ప్రసాద్ ఆజాది కా అమృత్ మహోత్సవ్ మెమెంటో తో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ఎస్సీ కార్పొరేషన్ జనరల్ మేనేజర్ కృష్ణ వేణి , రాష్ట్ర ప్రోగ్రాం ఆఫీసర్ శ్యాంసుందర్ రావు, పంచాయతీ రాజ్ శాఖ పిటిఓ ఆఫీసర్ ఎల్వీ ప్రసాద్ పాల్గొన్నారు.

# నేడు ఏఐబిఎస్ఎస్ జిల్లా నూతన కమిటి ప్రమాణస్వీకారోత్సవం

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** ఆల్ ఇండియా బంజారా సేవా సంఘ్ (ఏఐబిఎస్ఎస్) ఆధ్వర్యంలో నేడు జిల్లా నూతన కమిటీ ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమానికి బంజారాలు పాల్గొని జయప్రదం చేయాలని ఏఐబిఎస్ఎస్ రాష్ట్ర అధ్యక్షులు చక్రే నాయక్, జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బాలాజీ నాయక్, రవీంద్ర నాయక్ పిలుపునిచ్చారు. శనివారం వారు మాట్లాడుతూ ఆల్ ఇండియా బంజారా సేవా సంఘ్ జిల్లా నూతన కమిటీ ఎన్నికైన సందర్భంగా నేడు అంబేద్కర్ భవన్‌లో ప్రమాణస్వీకారోత్సవ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. బైక్ ర్యాలీ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పిటిసి నుంచి బంజారాలు బైక్ ర్యాలీగా టవర్‌క్లాక్ మీదుగా సప్తగిరి సర్కిల్, సాయి నగర్ అంబేద్కర్ భవన్ వరకు బైక్ ర్యాలీ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రాజకీయాలకు అతీతంగా బంజారాల ఐక్యత కోసం నిర్వహిస్తున్న ఈ కార్యక్రమానికి జిల్లా నలుమూలల నుంచి బంజారాలు పెద్ద ఎత్తున హాజరై జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు.

# ముఖ్యమంత్రి చంద్రబాబును కలిసిన ఎంఎస్ఎంఈ చైర్మన్ చౌడికి కృష్ణ



**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** ఎం ఎస్ ఎం ఈ ప్రమోషన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా రాష్ట్ర చైర్మన్ గా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన చౌడికి కృష్ణ శనివారం తొలిసారిగా మంగళగిరిలోని టిడిపి పార్టీ కార్యాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నారా చంద్రబాబును మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా చంద్రబాబు చౌడికి కృష్ణను అభినందిస్తూ... ఇచ్చిన కర్తవ్యాన్ని బాధ్యతగా భావించి క్రమశిక్షణ తో ముందుకు సాగాలని సూచించారు.

# అయ్యప్ప స్వాములకు మహా అన్నసత్కారం

**బుక్కరాయసముద్రం మేజర్ న్యూస్ :** అయ్యప్ప స్వాములకు మహా అన్నసత్కారాన్ని వైఎస్ఆర్సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆలూరు సాంబశివారెడ్డి శనివారం భక్తిశ్రద్ధలతో ర్వహించారు. బుక్కరాయసముద్రం మండల పరిధిలోని చెరువుకట్టపై ఉన్న అయ్యప్ప స్వామిని ఆలూరు సాంబశివారెడ్డి దర్శించుకున్నారు. అన్నదాన కార్యక్రమాన్ని మాజీ ఎమ్మెల్యే పద్మావతి దంపతుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. అనంతరం అయ్యప్ప మాలధారులైన దాదాపు వెయ్యి మంది భక్తుల కోసం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ అన్నసత్కారం కార్యక్రమాన్ని ఆలూరు సాంబశివారెడ్డి, ఆయన తనయుడు ఆలూరు విరాట్ కలిసి నిర్వహించారు. అనంతరం అయ్యప్ప స్వాములు ఆయనకు శారవార్త సత్కరించారు. మొత్తం 1000 మంది భక్తులకు అన్నదానం అందించామని గురుస్వామి రామాంజనేయ స్వామి తెలిపారు. అయ్యప్ప స్వామి కృప ఎల్లప్పుడూ ఆలూరు సాంబశివారెడ్డికి మరియు ఆయన కుటుంబంపై ఉండాలని, అన్ని విధాల అభివృద్ధి కలగాలని ప్రత్యేకంగా ప్రార్థించినట్లు ఆయన పేర్కొన్నారు.



# వైఎస్ఆర్సిపి చోలసముద్రం గ్రామ కమిటీ ఏకగ్రీవంగా ఎన్నిక

**కూడేరు మేజర్ న్యూస్ :-** కూ డేరు మండలం చోళ సముద్రం వైఎస్ఆర్సిపి గ్రామ కమిటీని శనివారం కూడేరు ఎంపీపీ నారాయణరెడ్డి , మండల అధ్యక్షులు రెడ్డి రామచంద్ర రెడ్డి ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు

గ్రామ పంచాయతీ కమిటీ

అధ్యక్షులు గా: సుద్దల మహేష్

ప్రధాన కార్యదర్శిలు గా

జె శ్రీరాములు

ఎస్ వంశీ

సాకే వెంకటేష్

శివ రుద్ర

కార్యదర్శులుజి

జె ఎర్రిస్వామి

గొల్ల ఎర్రిస్వామి

పోబ్బుల శేఖర్

శ్రీనివాసులుజి

కమిటీ సభ్యులు:

యం ధనుంజయ

బండి అజయ్

మధుజి

వి సాయికిరణ్

వెంకటేష్



అనుబంధ విభాగం అధ్యక్షులు :

రైతు విభాగం అధ్యక్షులు: సుధాకర్

ఎస్సీ సెల్ అధ్యక్షులు: జె వన్నూరప్ప

బీసీ సెల్ అధ్యక్షులు: గురుస్వామిజి

సోషల్ మీడియా: అధ్యక్షులు విష్ణు

విద్యార్థి విభాగం అధ్యక్షులు: రాకేష్జి

వీరిని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా వీరికి ఎంపీపీ నారాయణ రెడ్డి బైరెడ్డి రామచంద్రారెడ్డి వైస్సార్సీపీ నాయకులు సుద్దల గంగాధర్ శాంపురం దేవేంద్ర వాలెంటీర్స్ విభాగం అధ్యక్షులు ధనుంజయ అభినందనలు తెలుపుతూ పార్టీ కోసం కృషి చేయాలి అని వివరించారు కొత్తగా ఎన్నుకోబడిన నూతన సభ్యులు అందరు లిఉరవకొండ మాజీ ఎమ్మెల్యే వై విశ్వేశ్వరరెడ్డి కి మరియు యువనేత వై ప్రణయ్ కుమార్ రెడ్డి కిలి కృతజ్ఞతలు తెలిపినారు ఈకార్యక్రమంలో చోళసముద్రం వైస్సార్సీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.